మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :183 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 5-10-2026 పేజీలు 15 వేల 5/-

సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై

ఉన్నతస్థాయి సమీక్ష

పెండింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు

- భూసేకరణ, పునరావాస అంశాలపై విస్తృత చర్చ
- రైతులకు సకాలంలో సాగునీరు అందించడమే లక్ష్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నల్గొండ, అక్టోబర్ 4 : మీడియా టుడే

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ పనుల స్థితిగతులు, పూర్తి చేయాల్సిన లక్ష్యాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. రైతులకు సకాలంలో సాగునీరు అందేలా అన్ని ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ప్రధానంగా భూసేకరణ ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూముల సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూసేకరణ ఆలస్యం వల్ల ప్రాజెక్టుల నిర్మాణ పనులు ప్రభావితం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. పునరావాసం, పునర్నిర్మాణ పరిహారానికి సంబంధించిన అంశాలు కూడా సమావేశంలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని నిబంధనల ప్రకారం వేగంగా అందించాలని, వారి సమస్యలను మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల అభివృద్ధితో పాటు ప్రజల ప్రయోజనాలు కూడా సమానంగా పరిరక్షించబడాలని పేర్కొన్నారు. అటవీ శాఖ అనుమతులకు సంబంధించిన పెండింగ్ అంశాలను కూడా



సమీక్షించారు. వివిధ ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు త్వరగా పొందేందుకు శాఖల మధ్య సమన్వయం పెంచాలని అధికారులకు సూచించారు. పరిపాలనా, సాంకేతిక అనుమతుల ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రాజెక్టులు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు ఫలితాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి, శాసన మండలి సభ్యుడు శంకర్ నాయక్, ప్రభుత్వ విప్‌లు, ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి

కావాలని పాదయాత్ర

- మంథని నుంచి ఎర్రవల్లికి అభిమానుల ప్రయాణం
- ఐదు రోజుల పాటు కొనసాగిన పాదయాత్ర
- అభిమానులతో ముచ్చటించిన కేసీఆర్



ఎర్రవల్లి, అక్టోబర్ 4: మీడియా టుడే

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ముగ్గురు అభిమానులు చేపట్టిన పాదయాత్ర ఆదివారం ఎర్రవల్లిలో ముగిసింది. పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతానికి చెందిన బెన్నిపాల్, బూర్ల వెంకటేశ్, కొండ వెంకటేశ్ ఐదు రోజుల పాటు పాదయాత్ర నిర్వహించి కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. పాదయాత్ర అనంతరం ఎర్రవల్లిలోని నివాసంలో కేసీఆర్‌ను కలిసిన అభిమానులు తమ ఆకాంక్షలను వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రస్తావించిన అభిమానులు, రాష్ట్ర అభివృద్ధి మళ్లీ గాడిలో పడాలంటే కేసీఆర్ నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల అభివృద్ధికి ఆయన నాయకత్వం దోహదపడుతుందని అభిప్రాయ పడ్డారు. ఎర్రవల్లికి చేరుకున్న ముగ్గురు అభిమానులను కేసీఆర్ ఆప్యాయంగా పలకరించారు. వారి పాదయాత్ర గురించి అడిగి తెలుసుకుని కొంతసేపు ముచ్చటించారు. పాదయాత్రలో ఎదురైన అనుభవాలను అభిమానులు కేసీఆర్‌కు వివరించారు.అభిమానుల అభిమా నం, ఆదరణ పట్ల కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపినట్లు సమాచారం. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరచూ ఎర్రవల్లికి వచ్చి ఆయనను కలుస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా అభిమానులను అభినందించారు. కేసీఆర్‌ను కలిసిన అనంతరం ముగ్గురు అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

యువత ఉద్యోగార్థులు కాదు..
ఉద్యోగ కల్పనదారులు కావాలి

- క్రమశిక్షణ, నైతికత విజయానికి పునాది - విద్యకు సామాజిక బాధ్యత జత కావాలి
- కర్నూలు కళాశాల వార్షికోత్సవంలో వెంకయ్య నాయుడు



హైదరాబాద్, అక్టోబర్ 4 మీడియా టుడే

యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూసే ఉద్యోగార్థులుగా కాకుండా, పదిమందికి ఉపాధి కల్పించే ఉద్యోగ కల్పనదారులుగా ఎదగాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించిన కర్నూలు సిల్వర్ జూబిలీ డిగ్రీ కళాశాల 2026 వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రమశిక్షణ, నైతిక విలువలకు నిలయంగా పేరుగాంచిన ఈ విద్యాసంస్థ ఎందరో మేధావులను దేశానికి అందించిందని పేర్కొన్నారు. ఈ కళాశాలలో చదువుకున్న అనేక మంది విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించడం గర్వకారణమని వెంకయ్య నాయుడు అన్నారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, విలువలు, క్రమశిక్షణను అందించిన ఈ విద్యాసంస్థ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యారంగానికి అందించిన గొప్ప కానుకగా నిలిచిందని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో విద్యాసంస్థల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఏ రంగంలోనైనా శాశ్వత విజయాన్ని సాధించాలంటే ఓర్పు, దీక్ష, నిరంతర కృషి అవసరమని ఆయన సూచించారు. కష్టపడకుండా విజయాలు సాధించాలనే ఆలోచన సరైనది కాదని, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాల్సిందేనని విద్యార్థులకు సూచించారు. యువత తమ సామర్థ్యాలను గుర్తించి కొత్త అవకాశాలను సృష్టించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో పరిశ్రమల అవసరాలకు, విద్యాసంస్థల్లో బోధించే పాఠ్యాంశాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. విద్యార్థులు విద్య పూర్తి చేసిన తర్వాత ఉపాధి అవకాశాలు సులభంగా పొందేలా పాఠ్యాంశాలను కాలానుగుణంగా రూపొందించాలని సూచించారు. విద్య కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా జీవిత నైపుణ్యాలను పెంపొందించేలా ఉండాలని అభిప్రాయ పడ్డారు.ఉపాధ్యాయుల పాత్రపై కూడా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించే వారిగానే కాకుండా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. మంచి గురువులే మంచి పౌరులను తయారు చేస్తారని పేర్కొన్నారు. సమాజంలో చదువుకున్న ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతను గుర్తించాలని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. కేవలం సంపాదన ఒక్కటే జీవిత లక్ష్యం కాకూడదని, తాము నివసించే సమాజానికి, దేశానికి ఏమి తిరిగి ఇస్తున్నామనే ఆలోచన ప్రతి యువకుడిలో ఉండాలని అన్నారు. విద్య, విలువలు, సామాజిక బాధ్యత కలిసినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన
భారత అథ్లెట్లకు మోదీ అభినందనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 : మీడియా టుడే



ఆసియా క్రీడలు 2026లో అద్భుత ప్రదర్శన చేసిన భారత అథ్లెట్లకు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఆదివారం ఆసియా క్రీడల ముగింపు వేడుకలు ఘనంగా ముగిసిన సంగతి తెలిసిందే. భారత్ 85 పతకాలతో పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. ఇందులో 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలు ఉన్నాయి. 'జపాన్‌లోని అయిచి-నగోయా వేదికగా జరిగిన ఆసియాడ్ 2026 ముగిసిన సందర్భంగా భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించిన ప్రతి అథ్లెట్‌కు అభినందనలు. పట్టుదల, ఉత్సాహంతో పోటీపడి దేశానికి గర్వకారణంగా నిలిచారు. భారత అథ్లెట్ల ప్రదర్శనలు రానున్న రోజుల్లో మరిన్ని విజయాలకు స్ఫూర్తినివ్వాలి. క్రీడలను క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ఈ ఆసియాడ్ ఉపయోగపడుతుంది. ఇందులో సాధించిన అనుభవం.. రాబోయే అంతర్జాతీయ టోర్నీలతో పాటు ఒలింపిక్స్ కోసం భారత క్రీడాకారుల సన్నద్ధతకు ఉపయోగపడుతుంది' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

కృత్రిమ మేధపై..
సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్

ఏఐ అభివృద్ధికి సహకారం, సమన్వయం కోసం ఏర్పాటు

ఏఐ అభివృద్ధి పారిశ్రామిక విప్లవం కంటే గొప్పది

అత్యాధునిక సాంకేతికతల్లో అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగిస్తాం: ట్రంప్

వాషింగ్టన్, అక్టోబరు 4: మీడియా టుడే



అత్యాధునిక కృత్రిమ మేధ(అడ్వాన్స్‌డ్ ఏఐ) అభివృద్ధికి సహకారం అందించడం, దీనిపై ప్రభుత్వ స్థాయి ప్రయత్నాలను సమన్వయం చేసేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 'సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్ 9ఎస్ఐఎఫ్)'ను ఏర్పాటు చేశారు. అత్యాధునిక సాంకేతికతల రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించడం, అమెరికన్ల ప్రయోజనాలను కాపాడటం లక్ష్యంగా ఈ ఫోర్స్ పనిచేస్తుందని తెలిపారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. కృత్రిమ మేధ అభివృద్ధి పారిశ్రామిక విప్లవం కంటే గొప్పదని అభివర్ణించారు. కృత్రిమ మేధ మోడల్స్‌ను అభివృద్ధి చేస్తున్న సంస్థలు, వాటికి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించే సంస్థలు, సామాజిక సేవా సంస్థలు, వినియోగదారులు, ఆధ్యాత్మిక సంస్థలతో అమెరికా ప్రభుత్వం తరఫున ఎస్ఐఎఫ్ సమన్వయం చేస్తుందని వెల్లడించారు. అన్నివర్గాలను సంప్రదించి, చర్చించి.. ఏఐతో ప్రయోజనాలు, ప్రమాదాలపై 120 రోజుల్లో అధ్యక్ష కార్యాలయానికి నివేదికను సమర్పిస్తుందని తెలిపారు. అమెరికా జాతీయ నిఘా సంస్థ డైరెక్టర్ జే క్లేటన్ ఈ ఫోర్స్‌కు నేతృత్వం వహిస్తారు.

2029 నాటికి 9 లక్షల ఇళ్ల నిర్మాణం
పూర్తి చేస్తాం: సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో సొంతిల్లు లేని పేద కుటుంబం ఉండదు

అత్యాధునిక త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ వినియోగం

పైలట్ ప్రాజెక్టులో 5 వేల ఇళ్ల నిర్మాణం.. దేశానికి దిక్సూచి


గొడ్డలి పార్టీ ప్రభుత్వంలో పేదల ఇళ్ల నిర్మాణం భ్రష్టు

ఇళ్ల స్థలాల పేరుతో అంతులేని అవినీతి: చంద్రబాబు

బుర్రిపాలెంలో పీఎంపవై-గ్రామీణ్ 2.0 ప్రారంభోత్సవం

శివరాజ్‌తో కలసి పైలట్ ప్రాజెక్టు ఇళ్లకు శంకుస్థాపన

- ముఖ్యమంత్రి చంద్రబాబు



గుంటూరు, అక్టోబరు 4 మీడియా టుడే

రాష్ట్రంలో పేదలందరికీ సొంత ఇంటి కలను 2029 నాటికి సాకారం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇది ఎన్నికలకు ముందు ఎన్‌డీఏ కూటమి పేదలకు ఇచ్చిన హామీ అని, దానిని తప్పక నిలబెట్టుకొంటామని చెప్పారు. ఆదివారం గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెం గ్రామం నుంచి పీఎంఏవై-జీ 2.0 కార్యక్రమానికి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలసి సీఎం శ్రీకారం చుట్టారు. ఈ పైలట్ ప్రాజెక్టుకు సంబంధించి సీఎ?సఐఆర్(క్రౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్)-సీబీఆర్ఐ(సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) రూర్‌కీతో ఒప్పందం చేసుకొని పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం ప్రథమ లబ్ధిదారు తుపాకుల లక్ష్మీదుర్గకు ఇంటి మంజూరు పత్రం అందజేశారు. ఆమె కుటుంబానికి నూతన వస్త్రాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ 2.0 కింద కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు రాష్ట్రానికి 75 వేల ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయి. అవి ఏమాత్రం సరిపోవు. తొలి విడతగా 3 లక్షల ఇళ్లు కావాలని అడగగానే కేంద్ర ప్రభుత్వం వెంటనే మం జూరు చేసింది. మరో 6లక్షల ఇళ్లు కావాలని కోరాం. అందుకు కూడా సమ్మతించింది. దాంతో రెండు, మూడు విడతల్లో 3 లక్షల చొప్పున ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పేదలందరికీ ఇస్తాం. దేశంలోనే మొదటిసారి త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో తక్కువ వ్యవధిలోనే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నాం. పైలట్ ప్రాజెక్టుగా బుర్రిపాలెం, ఓబులునాయుడుపాలెంలో 177 ఇళ్ల నిర్మాణం చేస్తాం. ఆ తర్వాత రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాల్లో మరో ఐదు వేల ఇళ్లను 3డీసీపీ టెక్నాలజీతో పూర్తి చేస్తాం. దాంతో ఇదొక జాతీయ విధానంగా మారుతుంది. ఇది పేద కుటుంబాల సొంత ఇంటి కల సాకారానికి వేస్తున్న కీలక అడుగు. 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు విధ్వంసకరమైన రాష్ట్రాన్ని బా గు చేస్తామని చెప్పి ఓటేయాలని కోరాం. ప్రజలు 57 శాతం మంది ఓట్లు వేసి 94 శాతం సీట్లు గెలిపించారు. ప్రజలందరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తూ సుపరిపాలన చేస్తున్నాం' అని సీఎం చెప్పారు.

మీడియా టుడే
సోమవారం,అక్టోబర్ 5, 2026

స్వచ్ఛ ఆటో, టిప్పర్ కార్మికుల స్వతంత్రతను కాపాడాలి

ఎస్. జీవన్ కుమార్ - మానవ హక్కుల వేదిక



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 04:
మన నగరాలలో నగరం యొక్క విస్తృతిని బట్టి కొన్ని లక్షల సంఖ్యలో కార్మికులు మన గృహాలలోంచి వచ్చే చెత్త,రోడ్లపై ఉండే చెత్త, ఆఫీసుల్లో , కార్మాగారాలలో, హోటల్లలో , రకరకాల దినసరి కార్యక్రమాల్లోంచి వచ్చే చెత్తను శుభ్ర పరుస్తుంటారు. రోడ్లపై పేరుకుపోయే దుమ్ము, దూళినే కాకుండా అక్కడక్కడ పడి ఉన్న పిల్లి, ఎలుక, కుక్కలలాంటి జంతువుల కళేబరాలను తీసి వేస్తుంటారు. ఎప్పుడైనా మన ఇంట్లో నుండి చెత్త తీసుకోక పోయినా, రోడ్లపై చెత్త చెదారం కనిపించినా, క్షేత్రస్థాయిలో చెత్తను తీసుకెళ్ళే కార్మికులపై ఆగ్రాహం ప్రదర్శిస్తుంటాం. అప్పుడప్పుడు దాడులకు కూడా పాల్పడడం జరుగుతుంది.ఈ కార్మికులు చేసే ఈ మన పనిని అసహ్యించు కుంటాం. చెత్త అబ్బాయి, చెత్త ఆయన, చెత్త ఆమె అని చాలా అగౌరవంగా సంభోదిస్తుంటాం. కాని ఆ చెత్త శుభ్ర పరిచే వ్యవస్థ పనిచేసే తీరు ఏంటి, అందులో ప్రభుత్వం, మున్సిపాలిటీల పాత్ర ఎంత, కార్మికుల పాత్ర ఎంత అన్న విషయాలు మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది.జంటనగరాలతో పాటు ఈ నగరాలచుట్టూ కొత్తగా విస్తరించిన ప్రాశీతాలు, ఆధునిక కాలనీలలో చెత్త శుభ్రం చేసే వ్యవస్థ అమలులో ఉంది. ఇండ్లలోని చెత్తను, బస్తీలు, కాలనీలు, రోడ్లపై ఉండే చెత్తను ప్రతిరోజు పొగుచేసి దాన్ని మున్సిపాలిటి నిర్దేశించిన స్థలాలో వేస్తారు. అక్కడ నుండి జి.హెచ్.ఎమ్.సి లేక ప్రయివేటు కాంట్రాక్టర్ వాహనాల ద్వారాఆ చెత్తను ప్రధాన డంపింగ్ ప్రదేశమైన జవహర్ నగర్ కు తరలిస్తారు.నగరంలో రోజూ రోడ్లు,శుభ్రం చేసే పనిలో దాదాపు 20 వేలమంది కార్మికులు పని చేస్తూ ఉంటారు. ఇందులో కేవలం,రెండు వేల మంది మాత్రమే మున్సిపాలిటీ చే నియమింపబడి ,ప్రభుత్వ నియమాల ప్రకారం జీత భత్యాలు పొందుతారు. తక్కిన వారంతా ఔట్ సో ర్సింగ్ , కాంట్రాక్ట్ కార్మికులు. వీళ్ళంతా ఒక దజను మంది కాంట్రాక్టర్ల అజమాయిషీలో పని చేస్తుంటారు. వీళ్ళే కాక,గృహాలలో నుండి ప్రతి రోజు,ఇంటి ఇంటికీ తిరిగి చెత్త తీసుకెళ్ళి డంపింగ్ ప్రదేశాలకు తరలించే కార్మికులవ్యవస్థ కూడా ఒకటి ఉంది.వీళ్ళు ఎవరి అజమాయిషీలో పని చేయరు. 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం మూడు చక్రాల డబ్బా రిక్షాలు సరఫరా చేస్తే వాటి లో ఈ కార్మికులు గృహాలలోంచి చెత్తను తీసుకెళ్ళే వారు. ఇందులో కూడా కొందరు మున్సిపల్ ఉద్యోగులు, కొందరు ప్రయివేటు, ఔట్ సోర్ సింగ్ కార్మికులు పని చేసేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మూడు చక్రాల బండిలో చెత్త తరలించే కార్మికులకు సబ్సిడీ ఇచ్చి స్వచ్ఛ ఆటోలు, టిప్పర్లు ప్రభుత్వం అందచేసింది. దాదాపు 5000 డీజిల్ తో నడిచే వాహనాలను దళిత, వెనుక బడ్డ కులాలకు ప్రభుత్వం సబ్సిడీ కింద,బ్యాంకుల నుండి రుణ సౌకర్యం కల్పించింది.సబ్సిడీ పోను మిగతా డబ్బు ఈ కార్మికులు,వాళ్ళు సేవలు అందిస్తున్న గృహయజమానుల దగ్గరి నుండి తీసుకొనే డబ్బులోశీచి, చెల్లించి ఆ వాహనాలకు స్వంత దార్లు అయ్యారు. సరిగ్గా ఇదే సమయంలో.....రాంకీ ఎన్విరాన్ ఇంజనీరింగ్ లిమిటెడ్‌లిఅనే ప్రయివేటు సంస్థ వివిధ డంపింగ్ యార్డుల్లో ప దేస్తున్న చెత్తను, డంపింగ్ కేంద్రం అయిన జవహార్ నగర్ కు తరలించేది. ఆ డంపింగ్ యార్డు నిర్వహణ విషయంలో 2009 వ సంవత్సరంలో ప్రభుత్వం రాంఖీ సంస్థ తో ఒక ఒప్పందం కుదుర్చుకుంది.తరవాత 2018లో, 2022 లో రెండు పర్యాయాలు,ప్రభుత్వం రాంఖీ సంస్థతో ఒప్పందం పునరుద్దరణ (రెన్యూవల్) చేసుకున్న సంధర్భాలలో ఈ సంస్థ ప్రభుత్వం నుండి చాలా రాయితీ లు రాబట్టుకుంది.రాంఖీ సంస్థ చెత్తనుండి తయారు చేసే విద్యుత్ చక్తిని, కంపోస్టు ఎరువును ఆ సంస్థ నే అమ్ముకోవడానికి ప్రభుత్వం ఒప్పుకుశీది. డంపింగ్ యార్డు స్థలం ప్రభుత్వమే తన అధీనంలో ఉన్న భూమిని సంస్థకు కేటాయిస్థానని ఒప్పుకుంది.ప్రస్తుతం జవహర్ నగర్ ప్రధాన డంపింగ్ యార్డ్ కాకుండా, మేడ్చల్–మల్కాజ్ గిరి జిల్లాలో ఫతుల్ల గూడ, కూకట్ పల్లి మండలంలో, శంషగూడ మరియు రంగారెడ్డి, గండిపేట మండలంలోని గంధం గూడలో ప్రభుత్వం కెటాయించిన భూముల్లో,రాంఖీ సంస్థ చెత్త నిర్వహణ కార్యక్రమం లో ఉంది .రెండు దశాబ్దాల లక్రితం ప్రారంభించిన జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల దాని చుట్టూ మూడుకిలో మీటర్ల పరిధిలో భూగర్భ జలాలు కలుషిత మయ్యామని,వాయు కాలుష్యశీ తో భయంకర మైన దుర్గంధం వ్యాప్తి చెందడంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారని గత సంవత్సర కాలంగా ఆ డశీపింగ్ యార్డును మూసివేయాలని పెద్ద ఆందోళన జరుగుతుంది. దాని నిర్వహణ బాధ్యత ప్రయివేట ఏజెన్సీ రాంఖీ ఇంజనీర్స్ తీసుకున్న తర్వాత నే పరిస్థితులు ఇట్లా దిగజారాయని ప్రజలు అంటున్నారు.ప్రతి రోజు దాదా దాపు 6,000 టన్నుల చెత్త,నగరం, దాని చుట్టు పక్కల నివాసాల నుండి వెలువడుతుందని నివేదికలు తెలుపుతున్నాయి.4,000 వేల టన్నుల ఆహారం, తినుబండారాలకు సంబంధించిన మిగులు చెత్త, హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్లపై స్నాక్స్ మ్మే టిఫిన్ సెంటర్లు, టిఫన్ బండ్ల నుండి వెలువడుతుంది. గతంలో ఈ ఆహారానికి సంబంధించిన చెత్తను స్వచ్ఛ ఆటో, టిప్పర్ కార్మికు లే సేకరించేవారు.కానీ సంవత్సర కాలంగా రాంఖీ లారీలు ఈ ఆహారపు మిగులును తరలిస్తున్నాయి.ఈ ఆహరపు మిగులు పందులకు ఆహారంగాను, కంపోస్ట్ ఎరువుల తయారీలో నూ వాడుతారు.దీన్ని అమ్మడం ద్వారా వచ్చే ఆదాయం రాశీఖీ సంస్థ ఖాతాలో కే పోతుంది. గతం లో ఈ డబ్బులు కార్మికులు తీసుకునేవారు.ఇళ్ళలోంచి సేకరించే చెత్తలో లభించే ప్లాస్టిక్, ఇనుము, రాగి, ఇతర లోహాలు,పనికి రాని వస్తు సామాగ్రిని, స్వచ్ఛ ఆటో కార్మికులు స్క్రాప్ వ్యాపారస్తులకు అమ్ము కొని కొంత ఆదాయం సంపాదించుకుంటారు. ఒక స్వచ్ఛ ఆటో, టిప్పర్ పై డ్రైవర్ తో సహా ఇద్దరు కార్మికులు పని చేస్తారు.ఈ సంవత్సరం జనవరి మాసంలో కేంద్ర ప్రభుత్వం సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ నిబంధనలు, మార్గ దర్శకాలు తయారు చేసి చాలా వివరాలతో కూడిన డ్యాకు మెంట్ ను అన్ని రాష్ట్రాలకు పంపి , 36 నెలల్లో ఆ డ్యాకుమెంట్ లోని అంశాలను అమలుపర్చాలని ఆదేశాలు జారీ చేసింది.ఆ 80 పేజీల పత్రంలో రకరకాలవ్యర్థ పదార్థాలను శాస్త్రీయం గా ఎట్లా వేరు చేయాలి, రసాయన పదార్థాలు, హాస్పిటల్ ల లో నుండి వచ్చే మానవ శరీర భాగాలను , ఫ్యాక్టరీలనుండి వచ్చే రసాయన పధార్థాలు వగైరా ఎట్లా సేకరించాలి, ఏ పద్దతి లో యార్డులో విసర్జించాలి అన్న విషయాలు వివరంగా ఉన్నాయి.కానీ,వివిధ వ్యవస్థ ల్లో సేకరించిన చెత్తను ఎట్ల రవాణా చేయాలి అన్న అంశానికి సంబంధించిన నియమాలు కానీ వివరణ లు కానీ లేవు.తెలంగాణ పభుత్వం కేంద్రం నిర్దేశించిన మార్గ దర్శకాల నెపంతో చెత్త తరలింపు వ్యవస్థను తా రాంఖీ ఎన్విరో ఇంజనీర్ ప్రయివేటు సంస్థకు అప్ప చెప్పాలనే ఆలోదన చేస్తుంది.అంటే స్వయం కృషితో, స్వయం ఉపాధి కార్మికులుగా సేవలందిస్తున్న దాదాపు 15000 మంది కార్మికులను వాళ్ళ స్వచ్ఛ ఆటో, టిప్పర్ వాహనాలలో సహా రాంఖీ ప్ర యివేటు సంస్థ కు అప్పచెప్పాలని, ఆసంస్థతో చేసుకునే ఒప్పదంలో ఈ కార్మికులకు నెల వారి జీతాలు,ఇంకా కొన్ని అంశాల ప్రస్తావన ఉండే లా చూస్తామ ని ప్రభుత్వం అంటుంది.అంటే ఎంతో కాలంగా కార్మికులు కష్టపడి నిర్మించుకున్నఒక స్వయం జీవనోపాధి వ్యవస్థను ప్రయివేటు సంస్థకు దారాదత్తం చేయడం అన్న మాట. ఆహారం వశీడుకొని, కూరలతో వడ్డించుకున్న ఒక విస్తరిని తమ నుండి లాక్కొని,ఒక సంస్థకు అందించ డమే ఈ ప్రభుత్వ ఆలోచన అని కార్మికులు అంటున్నారు.ఈ మధ్య జరిగిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో, టి.జి.ఎస్ నేత, ఎం.ఎల్.సి,ప్రొ. కోదండరాం, స్వచ్ఛ కార్మికుల సామాజిక భద్రత, రక్షణ గురించి ప్రభుత్వం ఆలోచన తెలియ చేయాలని కోరాడు.దానికి జవాబుగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్వచ్ఛ, ఆటో , టిప్పర్ కార్మికుల కు ప్రభుత్వంతో ఏమి సంబంధం లేదని, వాళ్ళ బాగోగులు చూసుకునే అంశం రాశీఖీ సంస్థ కే ప్రభుత్వం అప్ప చెప్పిందని సమా ధానమిచ్చారు.గతమూడు నెలలుగా,ప్రజలకు తమ సేవలు అందించుకుంటూనే, తమ స్వచ్ఛ ఆటో, టిప్పర్ వ్యవస్థమ ప్రయివేట కంపెనీ రాంఖీ ఇంజనీరింగ్ సంస్థకు ఇవ్వకూడదని. తమకు సామజిక భద్రత, ప్రమాద భీమా, ఆరోగ్యరక్షణ వ్యవస్థ,మానవీయ మైన పని పరిస్థితులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తమకు కొత్త ఎలక్ట్రిక్ వాహనాలు అందించాలని, పాత వాహనాల మరమ్మతులకు, డిజిల్,కోసం నెలకు కొంత డబ్బు ఇవ్వాలని కోరుతున్నారు. తామే,ఎంతో కష్టపడి , తమనిధుల తో నే వాహనాలు ఖరీదు చేసి, ప్రజలకు సేవ అందిస్తున్న తమ స్వయం ఉపాధి ప్రక్రియ సంస్థను ఎట్టి పరిస్థితుల్లో ను ప్రయివేటు కంపెనీకి అప్పచెప్ప వద్దని కార్మికులు గొంతెత్తి నినదిస్తున్నారు. మరి, వారి సేవలను రోజు పొందుతున్న వారిగా, పౌరులుగా మనం వారికి సంఘు? భావం తెలుపుదామా!లిఎస్. జీవన్ కుమార్ మానవ హక్కుల వేదిక.

చెరుకుతోట కాలనీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 04 న్యూస్
చెరుకుతోట కాలనీ కమ్యూనిటీ హాల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్, జనరల్ సెక్రటరీ ఇమ్రాన్ అలీ, సరూర్‌నగర్ మండల్ ప్రెసిడెంట్ యూనిస్, ఆసిఫ్, భార్గవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని వారు తెలిపారు.కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చెత్త వ్యర్థాలతో సేంద్రీయ ఎరువుల తయారీని ప్రోత్సహించాలి

ఇంటి వద్ద తయారయ్యే ఎరువును ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు 'ఈపీడీసీ' వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య విజ్ఞప్తి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 4



హైదరాబాద్, పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణాల్లో చెత్త వ్యర్థాలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయని, నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో వ్యర్థాల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఈపీడీసీ) వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య సూచించారు. వ్యర్థాలను సకాలంలో తొలగించకపోవడం వల్ల దుర్గంధంతో పాటు ప్రజలు అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఇంట్లో వెలువడే తడి వ్యర్థాలతో సేంద్రీయ ఎరువును తయారుచేసుకునేలా ప్రజలకు, ముఖ్యంగా గృహిణులకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఇంటి వద్దే ఎరువు తయారీని ప్రోత్సహించడంతో పాటు, ప్రజలు తయారుచేసిన ఆ ఎరువును ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసే విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల స్థానిక సంస్థలకు చెత్త సేకరణ, తరలింపు ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అభిప్రాయపడ్డారు.స్థానిక సంస్థల ఆధ్వర్యంలో ప్రాసెసింగ్ కేంద్రాలు:ఇంటి వద్ద ఎరువు తయారుచేసుకునే అవకాశం, స్థలం లేదా సమయం లేని వారి నుంచి తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాలని రంగయ్య పేర్కొన్నారు. స్థానికంగా కాలనీలు, వార్డులు, గ్రామాల స్థాయిలో శాస్త్రీయ పద్ధతుల్లో వ్యర్థాల నిర్వహణకు తగిన స్థలాలను కేటాయించి, సేంద్రీయ ఎరువుల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పునర్వినియోగానికి (రీసైక్లింగ్) అనువైన వ్యర్థాలను తగిన విధంగా తరలించాలని తెలిపారు.ఇలా తయారైన నాణ్యమైన సేంద్రీయ ఎరువును రైతులకు తక్కువ ధరకు అందించడం ద్వారా సేంద్రీయ వ్యవసాయానికి ఊతం లభిస్తుందన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో వ్యర్థాల వేర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక బుట్టలను అందించినప్పటికీ, ప్రజలు వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం లేదని గుర్తుచేశారు. ప్రజల్లో అవగాహన పెంచి, వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక సంస్థలపై నిర్వహణ భారం తగ్గుతుందని స్పష్టం చేశారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందంటూ ప్రకటనను ముగించారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి

72వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

చేవెళ్ల, కౌకుంట్లలో ఘనంగా జయంతి వేడుకలు -- భారీగా తరలివచ్చిన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు

బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 04 న్యూస్
ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ప్రజా నాయకుడు, స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి గారి 72వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గారు కుటుంబ సభ్యులతో కలిసి చేవెళ్ల, కౌకుంట్లలోని స్వర్గీయ ఇంద్రారెడ్డి గారి సమాధి వద్ద, విగ్రహాల వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సేవనే పరమావధిగా భావించి, ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి గారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల కోసం ఆయన వేసిన అడుగులు, చూపిన సేవా మార్గం నేటి తరానికి సైతం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు."కాలం మారినా ఆయన జ్ఞాపకాలు చెరిగిపోవు. ప్రజల కోసం ఆయన వేసిన అడుగులు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే" అని సబితా ఇంద్రారెడ్డి అన్నారు.అనంతరం పలుచోట్ల కేక్ కట్ చేసి స్వర్గీయ ఇంద్రారెడ్డి గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ఇంద్రారెడ్డి గారి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు "ఇంద్రన్న అమర్ రహే" అంటూ నినాదాలు చేయడంతో వేడుకల ప్రాంగణాలు మారుమోగాయి. ఇంద్రారెడ్డి గారితో తమకున్న అనుబంధాన్ని, ఆయన ప్రజాసేవను నాయకులు, అభిమానులు స్మరించుకున్నారు.తన భర్త స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి గారి ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన ప్రజాసేవా మార్గంలో ముందుకు సాగుతున్న సబితా ఇంద్రారెడ్డి గారు ప్రతి ఏడాది ఆయన జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ ఆయన జ్ఞాపకాలను సజీవంగా ఉంచుతున్నారని పలువురు నాయకులు



పేర్కొన్నారు.స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి గారి సేవలు చిరస్మరణీయం -- ఆయన ఆశయాలు సదా స్ఫూర్తిదాయకం అని నాయకులు కొనియాడారు.

రాయికల్ గ్రామంలో ఘనంగా జాతీయ వన్య ప్రాణి సంరక్షణ వారోత్సవాలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 4



అటవీ శాఖ జాతీయ వన్యప్రాణి వారోత్స వాలలో భాగంగా ఈరోజు ఉదయం 10:00 గం, గ్రామ సర్పంచ్ చాడ అఖిల బిప్రకాష్ రెడ్డి అడవి శాఖ హుజురాబాద్ రేంజ్ ఆఫీసర్ లత సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ మరియు ఫారెస్ట్ సిబ్బంది సంయుక్తంగా రాయికల్ జలపాతం వద్ద ప్లాస్టిక్ నియంత్రణ విధానంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనైనది ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లత మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థలు ఉపయోగం చేయడం వల్ల పర్యావరణం లో జరిగే మార్పులు వన్య ప్రాణుల కి జరిగే అనర్థాలు ప్లాస్టిక్ వ్యర్థాలతో క్యారీ బ్యాగ్స్ వన్యప్రాణులు తెలవక తినడంతో అనారోగ్యం పాలై అవి మరణించడం జరుగుతుంది పర్యావరణ సమతుల్యత లో వ్యత్యాసం జరగడం వల్ల అతివృష్టి అనావృష్టి మరియు వివిధ ఆహార గొలుసులు తేడాలు సంక్రమించి ప్రకృతి సమతుల్యతను కోల్పోతామని ప్రస్తుతం ఉన్న పారిశ్రామికీకరణ లో భావితరాలకు ప్రకృతి సంపదను పర్యావరణ సంపదలను అందించలేకపోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాయికల్ సర్పంచ్ చాడ అఖిల మాట్లాడుతూ వాతావరణంలో జరుగుతున్న మార్పులను గమనించి ఆహారం గొలుసును సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని అది యువత చేతిలో ఉందని భావితరాలకు మన యొక్క జ్ఞాపకాలను తెలపాలని తెలియజేశారు అదేవిధంగా ఇట్టి ప్లాస్టిక్ నిర్మూలన కోసం మన రాయికల్ గ్రామపంచాయతీ నుండి మా సిబ్బంది ప్రతి వారంలో ఒక్క రోజు తప్పకుండ గురువారం ప్లాస్టిక్ వ్యర్థాలను తీసివేస్తారని అదేవిధంగా వాటర్ ఫాల్స్ దగ్గర ప్లాస్టిక్ వ్యర్థాలను విచ్చలవిడిగా పడేయకుండా వ్యర్థాల ని ఒక ప్రాంతాల్లో పడేయడం కోసం రింగులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది మరియు గ్రామ పంచాయతీ తరపున ఒక సెక్యూరిటీ గార్డ్ ని ఏర్పాటు చేసి అడవి ప్రాంతంలోకి ప్లాస్టిక్ వ్యర్థాలు తీసుకొని వెళ్లకుండా జాగ్రత్తలు మెలకువలు తీసుకోవడం కోసం ఒక సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.రాయికల్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత ఆహారపు గొలుసు వన్యప్రాణుల సంరక్షణ వాటి యొక్క ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది మరియు రాయికల్ వాటర్ ఫాల్స్ ని సహజ సిద్ధంగా ఏర్పడిన వాటర్ ఫాల్స్ మునుముందు అటవీశాఖ, పర్యాటకశాఖ మరియు గ్రామపంచాయతీ సంయుక్తంగా ముందుకు వెళ్లి రాయికల్ జలపాతాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలియజేయడం జరిగింది ప్రస్తుతం ఒక పదిహేను రోజులలో అడవి శాఖ లోపలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబర్స్ కుక్కల సంబరాలు గడిపే సందీప్ మరియు యువకులు గుంపుల మధుకర్ వేము నూరి అభిలాష్ బై రోజు రాజమౌళి అప్పని స్వామి కుక్కల సత్యనారాయణ జెట్టి రాము నేరల తిరుపతి అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు యువకులు ఉత్సాభరితంగా పాల్గొన్నారు వాటర్ ఫాల్స్ పర్యాటకులు కూడా మేము సైతం పర్యావరణ ప్రేమికులమే అంటూ నినాదాలు చేస్తూ ప్లాస్టిక్ వ్యర్థాలను తీసివేస్తున్న క్రమం అందర్నీ కలిసివేసింది గ్రామపంచాయతీ సిబ్బంది అటవీ శాఖ సిబ్బంది అందరూ చురుకుగా పాల్గొన్నారు. న ఈ కార్యక్రమంలో రాయికల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓబీసీ కులగణన సాధనకై శంషాబాద్ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు

డాక్టర్స్ కాలనీ డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తరలింపు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 04 న్యూస్
జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణనను చేపట్టాలనే ప్రధాన డిమాండ్‌తో టీపీసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శంషాబాద్--గొల్లపల్లి రోడ్డులో నిర్వహించిన భారీ బహిరంగ సభకు డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.టీపీసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.ఈ సందర్భంగా నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి కులగణన ఎంతో అవసరమని అన్నారు. ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం, హక్కులు, సంక్షేమ పథకాలు మరియు అవకాశాలు అందాలంటే జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు.ఓబీసీ కులగణన సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఉద్యమానికి ప్రజలు, బీసీ వర్గాలు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు. శంషాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభను విజయవంతం చేసేందుకు డాక్టర్స్ కాలనీ డివిజన్ నుంచి భారీగా తరలివెళ్లడం పట్ల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ చిక్కుల శివప్రసాద్, డివిజన్ జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్ అలీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ యూనిస్, జనార్ధన్ గౌడ్, షఫీ బాయ్, నయీం భాయ్, కరీం, జావేద్, అరుణ, మంజుల, సంగీత శోభ, భార్గవ్ గౌడ్, శ్యామ్, దుర్గేష్, లుక్మాన్, ఫిరోజ్, పవన్, ముక్రం, కిషోర్, రిజ్వాన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆయనే.. కాంట్రాక్టు ఆయనదే

కోర్టు తీర్పును వక్రీకరిస్తూ రోడ్డు, డ్రైనేజీ పనుల నిలిపివేత

ఇబ్బందులు పడుతున్న మాదన్నపేటరోడ్డు వాసులు- పరిశీలించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

వరంగల్ /నర్సంపేట, అక్టోబర్ 4, మీడియా టుడే :
వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేట రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ పనులు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీని వెనుక అధికార పార్టీ ఎమ్మెల్యే తీరే కారణమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు.ఆదివారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు మాదన్నపేట రోడ్డు నిర్మాణ పనులను పరిశీలి ంచారు. అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు, తవ్వి వదిలేసిన డ్రైనేజీల వల్ల వర్షం వస్తే బురదమ యంగా మారుతోందని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు వారి దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. నర్సంపేట నియోజకవర్గంలో ఏ పని చూసినా ఎమ్మెల్యే ఆయనే, కాంట్రాక్టు చేసేది ఆయన అనుచరులేనని, మాదన్నపేట రోడ్డుకు సంబంధించి కోర్టు ఇచ్చిన తీర్పును వక్రీకరించి, కావాలనే పనులను నిలిపివేశారని ఆరోపించారు. నెలల తరబడి రోడ్డు పనులు ఆగిపోయి ప్రజలు నరకయాతన పడుతున్నారని అన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకుని కోర్టు తీర్పులోని వాస్తవాలను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న రోడ్డు, డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. తక్షణమే రోడ్డు పనులను పూర్తి చేసి దసరా పండుగకు మహిళలకు, వ్యాపారస్తులకు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు నల్లా మనోహర్ రెడ్డి, డివిజన్ కో ఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ రావు, డివిజన్ నాయకులు లెక్కల విద్యా సాగర్ రెడ్డి, గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి



వేనుముద్దుల శ్రీధర్ రెడ్డి కౌన్సిలర్లు బానోతు నవీన్ నాయక్, బుస శిరీష రాజు, మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్ల పెల్లి రాంప్రసాద్ , వార్డు అధ్యక్షులు కదారి కుమారస్వామి, బీరం నాగిరెడ్డి, మంద ప్రసాద్, పైసా ప్రవీణ్, పెండెం వెంకటేశ్వర్లు, సంపంగి సాలయ్య, కందికొండ శ్రీను, గాలి శ్రీను, పూర్ణచందర్, హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దెల సాంబయ్య, వెల్దండి స్వరూప వడ్లకొండ స్వరూప, వాసం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో అగ్నిప్రమాదం... భారీ నష్టం

వరంగల్, అక్టోబర్ 4, మీడియా టుడే



గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బాలాజీనగర్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఏనుమాముల మార్కెట్ ఎదుట చంద్రకిరణ్ కోల్డ్ స్టోరేజ్ సమీపంలోని సాయి ప్లాస్టిక్ స్క్రాప్ గోదాములో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే మంటలు భారీగా ఎగసిపడటంతో పాటు దట్టమైన పొగ పరిసర ప్రాంతాలను కమ్మేసింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది నాలుగు ఫైర్ ఇంజన్లతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. స్థానిక పోలీసులు సైతం అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. మంటల తీవ్రతతో ఎన్టీఆర్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.50 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక సమాచారం. పూర్తి వివరాలు అగ్నిమాపక, పోలీసుల విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

వలిగొండ దాసిరెడ్డి గూడెం రోడ్డు కు ఇరువైపులా ఉన్న చెట్లను జీజదీతో తొలగిస్తున్న సర్పంచ్ : రాపోల గోపి

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 04



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్ళె రోడ్డు కు ఇరువైపులా చెట్లు పొదులుగా ఉండటంవల్ల పాదాచారులకు వానదారులకు రోడ్డు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఇరువైపులా ఉన్న చెట్ల పొదల వల్ల కోతులు పందులు కుక్కలు అక్కడ వేసే వ్యర్థ పదార్థాల వల్ల కోతులు అక్కడికి చేరి నా నా బీభత్సం చేస్తున్నాయి. విషయం తెలుసుకుని దాసిరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ రాపోలు గోపి పాలక మండలి సభ్యులు రోడ్డుకు ఇరువైపులు ఉన్న చెట్లను తొలగించాలని నిర్ణయం తీసుకుని ఆదివారం రోజు జెసిబి సహాయంతో తో చెట్లను తొలగిస్తున్నారు. కోతుల నుండి ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దాసిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ రాపోలు గోపి తీసుకున్న నిర్ణయాన్ని గ్రామ ప్రజలు వాహనదారులు పాదాచారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ గ్రామ పంచాయతి 1వ వార్డు మెంబర్ దంతూరి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 4 :



సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ జన్మదినం సందర్భంగా నాయకులు కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కోసారం మాజీ సర్పంచ్ జగన్, సదబోయిన రవి ముదిరాజ్, బోయిన్ శీను ముదిరాజ్, వెంకట్ ముదిరాజ్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ మినిమం వేజెస్ బోర్డ్ మెంబర్ ఇఎన్ రాజు ముదిరాజ్ తదితరులు కలవడం జరిగింది ఈ సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యేగా పని చేసిన సత్యనారాయణ పటాన్ చెరును అభివృద్ధి పథంలో నడిపినట్టు గుర్తు చేసుకున్నారు.

వైద్య చిత్ర విశ్లేషణపై పరిశోధనకు పీహెచ్.డీ.

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 4 :



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి కందుల రేవతి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వైద్య చిత్రాల పునరుద్ధరణ, వర్గీకరణ కోసం నూతన అల్గారిథమ్ ల అభివృద్ధి, పనితీరు మూల్యాంకనం' చేసి, ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. విజయ్ కుమార్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. కంప్యూటర్-ఎయిడెడ్ డయాగ్నోసిస్ వ్యవస్థలను బలోపేతం చేయడానికి, డీప్ లెర్నింగ్, ఫీచర్ ఆప్టిమైజేషన్, న్యూరల్ నెట్ వర్కులు, ఇమేజ్ సెగ్మెంటేషన్ ను ఏకీకృతం చేస్తూ, వైద్య చిత్రాల పునరుద్ధరణ, వర్గీకరణ కోసం అధునాతన అల్గారిథమ్ లను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్టు వివరించారు. ప్రతిపాదిత పద్ధతులు 97.29 శాతం వరకు వర్గీకరణ కచ్చితత్వాన్ని సాధించాయన్నారు. ఇది మూల్యాంకనం చేసిన బేస్ లైన్ విధానాల కంటే గణనీయమైన మెరుగుదలను ప్రదర్శించినట్టు తెలియజేశారు. డాక్టర్ రేవతి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించి, ఆమె తన విద్య, పరిశోధన వృత్తిలో నిరంతర విజయం సాధించాలని వారు ఆకాంక్షించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రామచంద్రాపురంలో సేవా సంకల్ప్ అభియాన్

రామచంద్రాపురం 268వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎన్. నర్సింగ్ గౌడ్

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 4 :



సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రామచంద్రాపురం 268వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎన్. నర్సింగ్ గౌడ్ నేతృత్వంలో రామచంద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (Primary Health Centre) పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించే ఆరోగ్య కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో భాగంగా చెత్తాచెదారం తొలగించడం, పిచ్చి మొక్కలను తొలగించడం, రోడ్లు మరియు పరిసరాలను శుభ్రపరచడం, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమన్నారు. మన చుట్టూ ఉన్న ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత కూడా, ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత వహిస్తూ, స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన రామచంద్రాపురం నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరుతున్నామన్నారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ, ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు సంక్షేమం కోసం ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన సమయాన్ని కేటాయించి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

మనోవేదనలో ఉన్న మెకానిక్‌కు ఆటో యూనియన్ రూ.10 వేల ఆర్థిక సాయం

ఆపదలో ఉన్న సహచరుడికి 50 కిలోల బియ్యం అందజేత

మానవత్వంతో అండగా నిలిచిన మల్లంపల్లి శ్రీ చైతన్య ఆటో యూనియన్



జేడి మల్లంపల్లి,అక్టోబర్ 04, (మీడియా టుడే)

మానవత్వమే మన బలం -- సేవే మన లక్ష్యం అనే భావనతో జేడీ మల్లంపల్లిలోని శ్రీ చైతన్య ఆటో యూనియన్ సభ్యులు తమ ఉదారతను చాటుకున్నారు. తీవ్రమైన కష్టకాలంలో ఉన్న స్థానిక మెకానిక్ బుచ్చన్నకు సంఘం ఆధ్వర్యంలో ?10,000 నగదు ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించి నిలబడ్డారు.సహచరుడు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడమే సంఘం యొక్క నిజమైన ఐక్యతకు నిదర్శనమని యూనియన్ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు.ఈ సేవా కార్యక్రమంలో శ్రీ చైతన్య ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు మంద కుమార్, కొంగరి నరేందర్, మంద కొమ్మాలు, కోయిల శ్రీనివాస్, ఎంపెల్లి ఎల్లయ్యలతో పాటు ప్రస్తుత అధ్యక్షుడు భాషబోయిన సురేష్, ఉపాధ్యక్షుడు కొంగరి రమేష్ పాల్గొన్నారు. అలాగే సలహాదారులు మహ్మద్ ఆఫిద్, ఎండి అజ్జి, ఎండి రాజు, ఎండి షఫీ, కతోజు మురళి, రాపర్తి అనిల్, వరికిల శివాజీ, ఎండి యాకూబ్ పాషా, జోగు శీను, అందే రాజు తదితర సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

ఆత్మరక్షణే లక్ష్యంగా తైక్వాండోలో దూసుకెళ్తున్న గజ్వేల్ చిన్నారులు

సిద్దిపేట జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ టెస్ట్ 50 మంది విద్యార్థుల ప్రతిభకు పట్టం

క్రీడలకు మున్సిపాలిటీ అండ చైర్మన్ చందన రవీందర్ - తైక్వాండో ఒక క్రీడ కాదు క్రమ-శిక్షణ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి

ఘనంగా తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ ఆకట్టుకున్న విద్యార్థుల ప్రతిభ-గజ్వేల్ లో దుమ్ములేపిన చిన్నారుల కరాటే విన్యాసాలు

ఆత్మరక్షణకు తైక్వాండో ఎంతో అవసరం.



గజ్వేల్ అక్టోబర్ 4 మీడియా టుడే

సిద్దిపేట జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి, బ్లాక్ బెల్ట్ మాస్టర్ స్వామి సమక్షంలో గజ్వేల్ లో తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ కార్యక్రమని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్ సిద్దిపేట జిల్లా కబడి అసోసియేషన్ సంతోష్ కుమార్ గుప్తా,జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ దేశ బోయిని నర్సింలు హాజరై విద్యార్థి విద్యార్థులను అభినందించారు..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో టైక్వాండో ఎంతో ఉపయోగకరమని ఇలాంటి క్రీడా కార్యక్ర మాలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తితో పాటు వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. నేటి సమాజంలో బాలబాలికలకు ఆత్మరక్షణ ఎంతో అవసరమని,తైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం పెరుగుతుందని అన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.తైక్వాండో అనేది కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు, ఇది ఒక క్రమశిక్షణ. పిల్లల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంచడంలో తైక్వాండో కీలక పాత్ర పోషిస్తుంది. సిద్దిపేట జిల్లా నుండి జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయడమే మా లక్ష్యం. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇలాంటి మార్షల్ఆర్ట్స్ వైపు ప్రోత్సహించాలి అని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులు చేసిన సెల్ఫ్ డిఫెన్స్ విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బెల్ట్ టెస్ట్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లను అతిథుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో 13 కౌన్సిలర్ మరికంటి భాగ్యలక్ష్మి కనకసేన, ఉపాధ్యక్షులు అడ్వకేట్ బింగి భాస్కర్,జాయింట్ సెక్రెటరీ,కుంట సత్యం,రిప్పల స్వామి,పోయిల ఆంజనేయులు,చింతకాయల శ్రీనివాస్, కోశాధికారి,శ్రీకాంత్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ సింహగర్జన సభకు మహేశ్వరం నుంచి భారీగా కాంగ్రెస్ శ్రేణుల తరలింపు

శంషాబాద్ గొల్లపల్లిలో నిర్వహించిన ఓబీసీ సింహగర్జనకు భారీ స్పందన

మీర్పేట్ GHMC పరిధి నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు



కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహం వ్యక్తం చేశారు.

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 04 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గం నుంచి ఓబీసీ సింహగర్జన సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు. టీపీసీసీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శంషాబాద్ గొల్లపల్లి రోడ్డులో నిర్వహించిన భారీ బహిరంగ సభకు మద్దతుగా ఖఖీ×ణజ మాజీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి (జచీ=) పిలుపు మేరకు మీర్పేట్ +నవీజ పరిధిలోని వివిధ డివిజన్ల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. 60వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా బాల్ రెడ్డి, 59వ డివిజన్ అధ్యక్షుడు సిద్దల శ్రీశైలం, 58వ డివిజన్ అధ్యక్షుడు ఏడు దొడ్ల సురేందర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా శంషాబాద్‌కు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో ఖాజాజ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, సిద్దల దశరథ్, పందు గౌడ్, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎరుకల వెంకటేష్ గౌడ్, గంగమ్మ, చల్లా ప్రభాకర్ రెడ్డి, దీక్షిత్, సంతోష్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ సిద్ధేశ్వరచారి, పరశురాం, సైదులు యాదవ్, శ్యామ్, సుధాకర్, తిరుపతయ్య, మల్లేష్, లలిత, బలరాం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.ఓబీసీ కులాల జనగణన సాధనకు మద్దతుగా నిర్వహించిన ఈ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లడం పట్ల

పటాన్ చెరులో అక్టోబర్ 18న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 20న దసరా పండుగ

పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయం



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 4 :

పటాన్ చెరు డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను అక్టోబర్ 18- ఆదివారం రోజున, దసరా పండుగను అక్టోబర్ 20- మంగళవారం రోజున నిర్వహించుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. ఆదివారం ఉదయం పటాన్ చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో పండుగ తేదీలపై మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన.సమావేశం నిర్వహించగా..స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్టోబర్ 18వ తేదీ, ఆదివారం సాయంత్రం పట్టణంలోని సాకి చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దసరా పండుగను అక్టోబర్ 20 తేదీ సాయంత్రం 05:00 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ధ్వజారోహన నిర్వహించి, కొత్త మార్కెట్ ప్రాంగణంలో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో మహిషాసుర దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీ మాణిక్యం, పురోహితులు నరసింహ చారి, పట్టణ పుర ప్రముఖులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

అంబర్‌పేటలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నిరాహార దీక్ష



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 4

అంబర్‌పేట నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఆదివారం అంబర్‌పేటలోని శ్రీకాంతాచారి విగ్రహం వద్ద ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ.. ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన విధంగా 250 గజాల ఇంటి స్థలం, 25 వేల రూపాయల గౌరవ వేతనం, ఒక కోటి రూపాయలలో 50 శాతం రాయితీతో కూడిన రుణం మరియు గుర్తింపు కార్డులు తదితర డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే నిరాహార దీక్షకు రెండు రోజుల ముందే డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ), అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) ల వద్ద అనుమతి దరఖాస్తు చేసుకున్నప్పటికీ, విధుల్లో ఉన్న ఇన్‌స్పెక్టర్ స్వయంగా వచ్చి దీక్షా శిబిరాన్ని కూల్చివేయడాన్ని జేఏసీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఈ దీక్షా శిబిరంలో అమరుడు శ్రీకాంతాచారి తండ్రి వెంకటాచారి, బి.వి. రమణ, రాష్ట్ర నాయకులు అన్వర్ హబీబ్, గాజుల యాదగిరి, విముక్తాకర్ మల్లేష్, జె. యాదగిరి, రాష్ట్ర నాయకురాలు కొడిపాక సత్య, బి. అమణి, లావణ్య, విజయలక్ష్మి, అనసూరి శ్రీలత, అనుముల రవీందర్, సామ్యూల్, రాజయ్య, పి. యాదగిరి, దేవానంద్, పి. నర్సింహ తదితరులు హాజరై మాట్లాడారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి కె. మనోహర్

.. నర్సంపేటలో 15 మంది వ్యాపారులపై కేసులు నమోదు



వరంగల్/ నర్సంపేట, అక్టోబర్ 4, మీడియా టుడే

తూనికలు, కొలతల విషయంలో నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి కె. మనోహర్ హెచ్చరించారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని చేపలు, చికెన్, మాంసం, పండ్ల దుకాణాల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తూనికలు, కొలతల పరికరాలకు సకాలంలో ధ్రువీకరణ చేయించుకోకుండా, శాఖ ముద్రలు వేయించుకోకుండా వినియోగిస్తున్న 15 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.వ్యాపారులందరూ తమ తూకపు యంత్రాలు, ఇతర కొలతల పరికరాలను నిర్దీత గడువులోగా తనిఖీ చేయించి అధికారిక ముద్రలు వేయించుకోవాలని సూచించారు. వినియోగదారులకు సరైన తూకంతో సరుకులు అందించాలని, తూకాల్లో మోసాలకు పాల్పడితే తూనికలు, కొలతల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వినియోగదారులు వస్తువులు కొనుగోలు సందర్భంగా తూకాలను పరిశీలించాలని సూచించారు.

రేపు (సోమవారం) మంత్రుల పర్యటన



నిర్మల్ కలెక్టరేట్:(మీడియా టుడే) అక్టోబర్ 04, 2026

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.. కలెక్టరేట్‌లో సమీక్షప్రజావాణి యథావిధిగా కొనసాగుతుందిజిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రానిర్మల్ జిల్లాలో సోమవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇతర రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన అధికారులు హాజరుకానున్నట్లు వివరించారు.మంత్రుల పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు.మంత్రుల పర్యటన ఉన్నప్పటికీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని ప్రత్యేక విభాగంలో ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

దేగాం గ్రామస్తులకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం



భైంసా అక్టోబర్ 04 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

దేగాం గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అందజేశారు. దేగాం గ్రామానికి చెందిన గంగాధరోళ్ల సునీత, పల్సి లక్ష్మి, ద్యావరే చిన్నమ్మి, అయిండ్ల లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్ సిరం సుష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందుతున్నట్లు తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు.విద్య, వైద్యం, సాగునీటి రంగాలకు ప్రాధాన్యమిస్తూ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు.సీఎంఆర్ఎఫ్ సహాయం లబ్ధిదారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో భైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రి గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సదస్సు



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 4):
అక్టోబర్ 6న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ ప్రతినిధుల జాతీయ సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆదివారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుక్కాపురం మహేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుక్కాపురం మహేష్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎం ఆర్ పి ఎస్ ఉద్యమానికి అనుబంధంగా ఎంఎస్ఎఫ్ అనేక పోరాటాలు నిర్వహిస్తూ మాదిగ విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. దేశంలో సుదీర్ఘకాలంగా సామాజిక, విద్యార్థి ఉద్యమంగా కొనసాగుతున్న చరిత్ర ఎంఎస్ఎఫ్ ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా గత విద్యా సంవత్సరం, ప్రస్తుత విద్యా సంవత్సరంలో మాదిగ విద్యార్థులకు గణనీయమైన విద్యా అవకాశాలు లభించాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలను పొందిన ప్రతి మాదిగ విద్యార్థి జాతి భవిష్యత్తు కోసం ఎంఎస్ఎఫ్ చేరి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విద్యారంగ సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల మాదిగ విద్యార్థులతో పాటు అన్ని వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఎంఎస్ఎఫ్ పోరాటాలు నిర్వహిస్తూ అన్ని వర్గాల విద్యార్థులకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో ఎం ఎస్ ఎఫ్ ప్రతినిధుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని తెలిపారు. కావున అచ్చంపేటని యోజకవర్గంలోని 8 మండలాల నుంచి పెద్ద సంఖ్యలో మాదిగ విద్యార్థినీ, విద్యార్థులు తరలివచ్చి జాతీయ సదస్సును విజయవంతం చేయాలని బుక్కాపురం మహేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చౌట కాశీం, ఎలిమినేటి శంకర్, బొల్లె నాగరాజ్, రోడ్డ గణేష్ మాదిగ, కృష్ణ మాదిగ, అజయ్ మాదిగ, కరుణాకర్ మాదిగ, లక్ష్మేశ్వర్ మాదిగ, రాజు, ప్రశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కండి

వ్యాయామం మన జీవన విధానం కావాలి -ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 4 :
ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు .ఆదివారం హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్ర క్రీడా శాఖ, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీజీ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో తెలంగాణ బంధన్ ఛాలెంజ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి పాల్గొని ప్రసంగించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ వ్యాయామానికి ప్రాధాన్యమివ్వాలని అన్నారు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు నడక, పరుగు, వ్యాయామం, యోగా, ధ్యానం లేదా తమకు ఇష్టమైన ఏదైనా క్రీడకు కేటాయించాలని సూచించారు. క్రీడలు, వ్యాయామం ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందు తాయని పేర్కొన్నారు. అన్ని వయసుల వారు ఖేలో తెలంగాణ బంధన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.



తొమ్మిది మందికి ఛాలెంజ్ విసరాలి
ఖేలో తెలంగాణ బంధన్‌లో భాగంగా 27 సెకన్ల వ్యాయామ రీల్‌ను సోషల్ మీడియాలో పోస్టు చేసి, మరో తొమ్మిది మందిని ఈ ఛాలెంజ్‌కు ఆహ్వానించాలని కవ్వంపల్లి సూచించారు. ప్రజలంతా ఈ ఛాలెంజ్‌ను స్వీకరించి క్రీడలు, వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ క్రీడా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, డీసీపీ, ఏసీపీలు, జిల్లా లైబ్రరీ చైర్మన్, కరీంనగర్ మేయర్ తదితరులు ఖేలో తెలంగాణ బంధన్ ఛాలెంజ్‌ను స్వీకరించి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూడా ఈ క్రీడా ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మానకొండూర్‌లో విస్తృతంగా కార్యక్రమాలుమానకొండూర్ నియోజకవర్గంలో విద్యార్థులు, యువతను క్రీడల వైపు మరింతగా ఆకర్షించేలా ఖేలో తెలంగాణ బంధన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఇందుకోసం స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, పీఈటీలు, క్రీడా సంఘాలు, స్థానిక యువజన సంఘాలను భాగస్వామ్యం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

ప్రజాసేవే పరమావధిగా అచ్చంపేట ఆశాజ్యోతి

ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 4):



ఒక వైద్యుడిగా ఎన్నో ఆపరేషన్లు ఉచితంగా చేసి, వేలాది ప్రాణాలను కాపాడిన ఆయన నేడు ఒక నాయకుడిగా అచ్చంపేట నియోజకవర్గ ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారు. గెలిచిన మొదటి రోజు నుండి నేటి వరకు-ప్రతి క్షణం ప్రతి నిమిషం ప్రజల కోసమే తపిస్తున్న నిలువెత్తు ప్రజాసేవకుడు ఆయన ప్రతిరోజు ఉదయాన్నే అచ్చంపేటలోని కాలనీల్లో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ స్వయంగా ప్రజల ఇళ్ల వద్దకు వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటిని వెంటనే పరిష్కరించడం ఆయన ఆయన నిద్దతకు నిదర్శనం. ప్రతి నెలఉన్నతాధికారులతోసమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ నా ప్రజలు ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదని అధికారులను పరుగెత్తిస్తున్న నాయకత్వం ఆయనది. నియోజకవర్గంలో ఎవరు చనిపోయినా ఆ కుటుంబానికి అండగా నిలబడి, భౌతికదేహాలకు నివాళులర్పించి ఆత్మీయ ఓదార్పునందించే పెద్ద దిక్కు ఆయనే పదవి అనేది అధికారం కాధని ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యత అని ప్రతిరోజూ నిరూపిస్తున్నారు. వైద్యుడి మనసుతో రోగాన్ని నయం చేసినట్టే, నాయకుడి స్థానంలో ఉంటూ అచ్చంపేట సమస్యలన్నింటినీ మూలాల నుంచి నయం చేస్తున్నారు. ఇలాంటి నిజాయితీ, తపన ఉన్న నాయకుడు మనకు దొరకడం అచ్చంపేట ప్రజల అదృష్టం. ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడికి శతకోటి వందనాలు తెలియజేస్తున్నారు నియోజకవర్గ ప్రజలు.

కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్



కూకట్‌పల్లి, అక్టోబర్ (మీడియా టుడే ప్రతినిధి)
కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి. సలీం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి టీపీసీసీ వైస్-ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ భవ్య, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ మున్నీర్ అహ్మద్ ు నాగార్జున, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ బొమ్మక్క అజయ్, స్టేట్ సెక్రటరీ రమ్య తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి యువతే ప్రధాన బలమని, కూకట్‌పల్లి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని అన్నారు. యువత ప్రజా సమస్యలపై ముందుండి పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి డివిజన్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ యువతను పెద్ద సంఖ్యలో పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బండి రమేష్ గారు సూచించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ కార్యకలాపాల బలోపేతం, యువతను కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, రాబోయే కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో 6న మెగా రక్తదాన శిబిరం

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నిర్వహణ

కోదాడ, అక్టోబర్ 4 (మీడియా టుడే)–:



భారత ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్‌లో ఈనెల 6వ తేదీ మంగళ వారం మెగా రక్తదాన శిబిరాన్నినిర్వహించనున్నట్లు నిర్వాహకులుతెలిపారు. ఈ సందర్భంగా రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసినట్లవుతుందని, యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోలిశెట్టి కృష్ణయ్య, కట్టుకోజు నాగేంద్రచారి, కొడుమూరి ప్రవీణ్, జల్లా జనార్ధన్‌రావు, రవికుమార్, వనం నాగేశ్వరరావు, ఏపూరి సత్యరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అచ్చంపేటలో పాములపై అవగాహన కార్యక్రమం

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 4):



వన్యప్రాణివారోత్సవాలు 2026లో భాగంగా ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్ క్లబ్ సభ్యులకులి పాముల సంరక్షణ, రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల్లో వన్యప్రాణుల పట్ల అవగాహన పెంపొందించడం, పాముల పట్ల ఉన్న అపోహలను తొలగించడం, పాములు-- మనుషుల మధ్య సురక్షిత సహజీవనాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేక్ క్యాచర్ సుమన్, జూనియర్ అసిస్టెంట్ మరియు హన్మంతు నాయక్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అచ్చంపేట పాములు వివిధ జాతులు, వాటి గుర్తింపు, విషపూరిత మరియు విషరహిత పాముల మధ్య తేడాలు, పాముల ప్రవర్తన, వాటి నివాస ప్రాంతాలు తదితర అంశాలను వివరించారు. పాములు పర్యావరణ సమతుల్యతలో పోషించే కీలక పాత్రను వివరించడంతో పాటు, ఎలుకలు మరియు ఇతర హానికర జీవుల నియంత్రణలో పాముల ప్రాధాన్యతను తెలియజేశారు. అలాగే, ఇళ్లలోకి లేదా నివాస ప్రాంతాల్లోకి పాములు ప్రవేశించినప్పుడు ప్రజలు భయాందోళనలకు గురికాకుండా పాములను చంపకుండా, వాటికి దూరంగా ఉండి, శిక్షణ పొందిన స్నేక్ రెస్క్యూ సిబ్బందికి సమాచారం అందించాలనిసూచించారు. పాములను పట్టుకునే సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, పాముకాటుకుగురైనప్పుడు తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు,మూఢనమ్మకాలకు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని కూడా వివరించారు. పాములు ప్రకృతిలో ముఖ్యమైన జీవులని, వాటి ఉనికి అటవీ పర్యావరణ వ్యవస్థ సమతుల్యతకు ఎంతో అవసరమని కార్యక్రమంలో వివరించారు. ప్రతి పాము ప్రమాదకరమైనది కాదని, పాముల పట్ల భయంతో వాటిని అనవసరంగా చంపకుండా వన్యప్రాణి సంరక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అవగాహన కల్పించారు. వాకర్స్ క్లబ్ సభ్యులు కార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొని పాములకు సంబంధించిన పలు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. పాముల సంరక్షణ, వన్యప్రాణుల రక్షణ, ప్రకృతితో సహజీవనం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు. "పాములను భయంతో చంపడం కాదని,వాటి ప్రాముఖ్యతను తెలుసుకుని, సురక్షితంగా సహజీవనం చేయడమే నిజమైన వన్యప్రాణి సంరక్షణ"అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందించారు. వన్యప్రాణివారోత్సవాలు2026 సందర్భంగా ప్రజల్లో ప్రకృతి, వన్యప్రాణులు, జీవవైవిధ్య పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు అటవీ శాఖ ఆధ్వర్యంలో వివిధ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని రేవంత్ చంద్ర,జిల్లా అటవీ అధికారి నాగర్ కర్నూల్ తెలిపారు.

పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 04,(మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ 5వ ఫేజ్‌లోని ఇతిహాస్ బ్యాంక్వెట్ హాల్‌లో నిర్వహించిన దండమూడి రామకృష్ణ ప్రసాద్ గారి పెద్దకర్మ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా దండమూడి రామకృష్ణ ప్రసాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం, గౌరవపూర్వక సానుభూతిని వ్యక్తం చేశారు.

ధరణి నగర్ నాలా విస్తరణ పనులను పరిశీలించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఆల్విన్ కాలనీ, అక్టోబర్ 04,
(మీడియా టుడే ప్రతినిధి)



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ నాలా విస్తరణ పనులను ౹ాజ చైర్మన్, శేరిలిం గంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఉమ్మడి ఆల్విన్ కాలనీ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ౹ాచీణా ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరికిచెరువు అలుగు నుంచి ప్రేమ్ సరోవర్ అపార్ట్‌మెంట్స్ వరకు జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ౹ాచీణా ఫేజ్-2లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ. 79.58 కోట్ల అంచనా వ్యయంతో నాలాల విస్తరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పరికిచెరువు అలుగు నుంచి ప్రేమ్ సరోవర్ అపార్ట్‌మెంట్స్ వరకు రూ. 8.76 కోట్లతో RCC బాక్స్ డ్రైన్ నిర్మాణం, RCC బెడ్, సైడ్‌వాల్స్ మరియు నాలా విస్తరణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఏళ్ల తరబడి కొనసాగుతున్న వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా పనులు చేపడుతున్నామని గాంధీ తెలిపారు. అసంపూర్తిగా ఉన్న నాలా విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పనుల్లో వేగం పెంచాలని, నిర్మాణ సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నాలా నిర్మాణంలో నీటి ప్రవాహం సజావుగా సాగేందుకు సరైన లెవల్స్‌ను నిర్ధారించి పనులు చేపట్టాలని తెలిపారు. అలాగే నాలా విస్తరణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో వరద ముంపు సమస్య పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాలా విస్తరణ పనులకు సంబంధించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ౹ాచీణా ఇంజనీరింగ్ విభాగం ౹ాజు నిఖిల్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ పశువైద్యశాలలో అరుదైన శస్త్రచికిత్స

సంభోగం అనంతరం బయటే ఇరుక్కుపోయిన కుక్క అంగం

కోదాడ, అక్టోబర్ 4 (మీడియా టుడే)–:



కోదాడ పట్టణ ప్రాంతీయ పశువైద్యశాలలో అరుదైన సమస్యతో ఆసుపత్రికి వచ్చిన ఓ పెంపుడు మగ కుక్కకు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. బ్రీడింగ్ సమయంలో ఆడకుక్కతో సంభోగం అనంతరం బయటకు వచ్చిన అంగం తిరిగి రక్షణ చర్మంలోకి వెళ్లకపోవడంతో తీవ్ర వాపు, నొప్పితో కుక్క ఇబ్బందిపడింది. యజమాని వెంటనే కుక్కను కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలకు తరలించగా, పరిస్థితిని గమనించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య అత్యవసర చికిత్స చేపట్టారు. ప్రత్యేక శస్త్రచికిత్స ద్వారా మూత్రనాళానికి ఎలాంటి నష్టం కలగకుండా రక్షణ చర్మ కవచాన్ని వెడల్పు చేసి, బయట చిక్కుకుపోయిన అంగాన్ని తిరిగి లోపలికి అమర్చి, మళ్లీ బయటకు రాకుండా కుట్లు వేసి చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా డా. పెంటయ్య మాట్లాడుతూ.. కుక్కల్లో సంభోగ సమయంలో అంగంలోని ప్రత్యేక భాగం కొంతసేపు ఉబ్బడం సహజమని తెలిపారు. సాధారణంగా కొంత సమయం తర్వాత రక్తప్రసరణ సాధారణ స్థితికి చేరడంతో అంగం తిరిగి రక్షణ చర్మంలోకి వెళ్లిపోతుందని వివరించారు. అయితే ఈ కుక్క విషయంలో అధిక వాపు లేదా వెంట్రుకలు చుట్టుకోవడం వంటి కారణాలతో అంగం లోపలికి వెళ్లకుండా బయటే ఇరుక్కుపోయిందని తెలిపారు. బయట ఎక్కువసేపు ఉండటంతో వాపు, ఎర్రబారడం, నొప్పి వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని, ఆలస్యం చేస్తే కణజాలానికి నష్టం కలిగే ప్రమాదం ఉంటుందని చెప్పారు. బ్రీడింగ్ సమయంలో పెంపుడు జంతువుల యజమానులు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సమస్య కనిపిస్తే వెంటనే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ శస్త్రచికిత్సలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు డా. సిరిపురపు సురేంద్ర, డా. పి. త్రివేణి, సిబ్బంది కాంపాటి చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 4):



అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం చెంచు గూడెంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ఒ అచ్చంపేట ఏమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు..

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

సూర్యాపేట / నేరేడుచర్ల, అక్టోబర్ 04.
మీడియా టుడే :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి నెలకు 6 కేజీల సన్నబియ్యం అందిస్తున్నదని, స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి అన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నరసయ్యగూడెంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నన్నెపంగ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు అలక శ్రవణ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, రేషన్ డీలర్ గెల్లి లక్ష్మీనారాయణ, రేషన్ లబ్ధిదారులు అల్లంపల్లి బిక్షం, మొగరాల సత్యనారాయణ, నన్నెపంగ సందీప్, నన్నెపంగ శిరీష, నన్నెపంగ తిరుపమ్మ, మన్నెం ముత్యాలమ్మ, మొగరాల ప్రమీల, కనకమ్మ మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై బీజేపీ అవగాహన కార్యక్రమం

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి వాహనదారులకు సూచన

కోదాడ, అక్టోబర్ 4
(మీడియా టుడే)–:



బీజేపీ నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్లో భాగంగా కోదాడ పట్టణం లోని రంగా థియేటర్ సెంటర్‌లో ఆదివారం రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూర్యాపేట జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కట్టుకోజు నాగేంద్ర చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొలిశెట్టి కృష్ణయ్య, రాష్ట్ర నాయకులు యశ్వంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ పాటించడం, వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలను వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ కోదాడ టౌన్ అధ్యక్షులు గోదేశి లక్ష్మణ్, టౌన్ ప్రధాన కార్యదర్శి వనం నాగేశ్వరరావు, ఓబీసీ జిల్లా ట్రెజరర్ గోధుమల హనుమాచారి, జనార్దన్, కనుమరలపూడి శ్రీహరి, వంగాల పిచ్చయ్య, పిడతల శంకర్, యాద కిరణ్, కోదుమూరు ప్రవీణ్, ఏపూరి సత్యరాజ్ మాదిగ, కొండ్లి రవికుమార్, బదవత్ రమేష్ నాయక్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన మెహ్రున్నిసా బేగంకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందనలు

కూకట్‌పల్లి, అక్టోబర్ 04
(మీడియా టుడే ప్రతినిధి):



అంతర్జాతీయ స్థాయిలో Logistics & Freight Forwarding విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన బాలానగర్‌కు చెందిన మెహ్రున్నిసా బేగంను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి, ప్రోత్సా హంగా రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. యువత తమ ప్రతిభను మరింతగా అభివృద్ధి చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

చెంచుగూడెంలో మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 4):



అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం చెంచుగూడెంలో ఆదివారం నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ఒ అచ్చంపేట ఏమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ, వారి అవసరాలను తెలుసుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

సేవా దృక్పథం, మానవత్వానికి ప్రతిరూపం

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్



గజ్వేల్ అక్టోబర్ 04 మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో సేవా దృక్పథం కలిగిన పద్మశాలి ముద్దుబిడ్డలకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్ మాట్లాడుతూ సేవా దృక్పథం కలిగిన ఏడెల్లి బాలకిషన్, దార ప్రభాకర్, అరిగే బాలరాజు, శ్రీ వడ్డేపల్లి లింగం మన గజ్వేల్ పద్మశాలి కులానికి ఆణిముత్యాలుఅని కొనియాడారు.ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న గురువులు ఒక తరానికి మార్గదర్శకులు. భావి భారత పౌరులను తయారు చేసే బాధ్యత గురువులపై ఉంది. అలాంటి గురువులు మన కులంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకోవడం మన జాతికి గజ్వేల్ సమాజానికి గర్వకారణం. అరిగే బాలరాజు కులంలో ఎవరైనా చనిపోతే ఆ పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి సొంత ఖర్చులతో భోజనం ఏర్పాటు చేయడం గొప్ప మనసున్న మహనీయుని లక్షణం. జర్నలిస్టు వడ్డేపల్లి లింగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికై కలం ద్వారా సమాజ సేవ చేస్తూ గజ్వేల్ పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టడం స్ఫూర్తిదాయకం. వీరిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు నడవాలి అని పిలుపునిచ్చారు.చేనేత సహకార సంఘం అధ్యక్షులు స్వర్గం రాజేశం మాట్లాడుతూ వీరిని సన్మానించే బాధ్యత తీసుకున్న పద్మశాలి సంఘం యువజన సంఘం పాలకవర్గాన్ని అభినందించారు.మాజీ అధ్యక్షులు దేవులపల్లి రాజారాం మాట్లాడుతూ సేవ అంటే మాట కాదు చేతల్లో చూపే నైజం ఒక్కరు మంచి పని చేస్తే ఆ కీర్తి జాతి అందరికీ వస్తుంది. ఒక్కడు చెడ్డ పని చేస్తే జాతికే అవమానం. కాబట్టి సమాజ సేవ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ముఖ్య సలహాదారు స్వర్గం చంద్రం, ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లంరాజు సంయుక్త కార్యదర్శి పాసికంటి శ్రీనివాస్, జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూప్,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్ సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు వల్లందాసు సత్యనారాయణ, యువజన సంఘం ముఖ్య సలహాదారు చంద్రమౌళి, కోశాధికారి దొంతుల ప్రసాద్, కుల పెద్దలు సూరం నాగులు, వీర బాలయ్య,కృష్ణ, సదానందం,మధుసూదన్,దార సంతోష్,నాగరాజు,మల్లేశం, సత్యనారాయణ, యువజన సంఘం ఉపాధ్యక్షులు నర్సింలు, సహాయ కార్యదర్శి రాచకొండ మహేష్,తలకొక్కుల వెంకటేశం, నల్ల శివకుమార్,ఎడెల్లి మహేందర్, ఏడెల్లి విష్ణు, దేవసాని సుధాకర్,మధు, తదితర పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ పదవికి దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి/ మీడియా టుడే అక్టోబర్ 4

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ పదవికి అర్హత కలిగిన ఓబీసీ నాయకుల నుంచి దరఖాస్తులను ఈ నెల 12వ తేదీన స్వీకరించడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు కట్టుబడి పనిచేస్తూ, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయగల సామర్థ్యం ఉన్న ఓబీసీ నాయకులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు నిరంతరం పనిచేసే నాయకులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ఓబీసీ సెల్ ద్వారా బీసీ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, కాంగ్రెస్ పార్టీతో ఓబీసీ వర్గాల అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు ఓబీసీ సెల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి పరిశీలకులు కుమారస్వామి బట్టు కర్ణాకర్ మాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధతతో పాటు సంస్థాగత నిర్మాణంలో చురుకుగా పనిచేసే నాయకులు తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ, ఓబీసీ వర్గాలను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేసే విధంగా పనిచేసే నాయకత్వం అవసరమని తెలిపారు.కావున అర్హత ఆసక్తి కలిగిన ఓబీసీ కాంగ్రెస్ నాయకులు ఈ నెల 12వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (ఐ ఎన్ టి యు



సి) ఆఫీస్ లో తమ దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కోరింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శీను లక్ష్మి వెంకీ యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు రామినేని రవీందర్ శీను విజయ్ పృద్వి చల్ల రేణుక సురేష్ అఖిల్ కిషోర్ చల్ల రేణుక తదితరులు పాల్గొనడం జరిగింది

రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

షాపు యజమానులకు నష్టపరిహారం చెల్లించాలి

కోర్టు తీర్పును అమలు చేయకుండా పనులు నిలిపివేయడం సరికాదు

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట నారాయణ ఆధ్వర్యంలో రోడ్డు పనుల పరిశీలన

నర్సంపేట అక్టోబర్ 04,మీడియా టుడే.

వరంగల్ జిల్లా నర్సంపేట మాదన్నపేట రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేసి వ్యాపారులు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట నారాయణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శనివారం రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి వ్యాపారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంట్రాక్టర్‌గా మాదన్నపేట రోడ్డు విస్తరణ పనులను తన ఏజెన్సీ ద్వారా చేపట్టి తొమ్మిది నెలలుగా నత్తనడకన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దీంతో వ్యాపారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రోడ్డు విస్తరణలో తమ దుకాణాలు నష్టపోతున్నా యంటూ కొందరు షాపు యజమానులు కోర్టును ఆశ్రయించారని, వారికి నష్టపరిహారం చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. అయితే తీర్పును వక్రీకరిస్తూ, కోర్టుకు వెళ్లినందుకే పనులు నిలిపివేస్తున్నట్లు కొందరు షాపు యజమానులపై ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. కక్షపూరిత ధోరణితో రోడ్డు పనులను నిలిపివేయకుండా కోర్టు తీర్పు ప్రకారం నష్టపరిహారం చెల్లించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.దసరా పండుగ నేపథ్యంలో ఆడపడుచులు, వ్యాపారులు, ప్రయాణ కులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు విస్తరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించి సమస్యను పరిష్కరించాలని, పనులను సాగదీయకుండా వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.పాల్గొన్నవారు: బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నల్లా మనోహర్‌రెడ్డి, డివిజన్ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్‌రావు, డివిజన్ నాయకుడు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు



గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వేనుముద్దుల శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు బానోతు నవీన్‌నాయక్, బుస శిరీష రాజు, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి రాంప్రసాద్, వార్డు అధ్యక్షులు కడారి కుమారస్వామి, బీరం నాగిరెడ్డి, మంద ప్రసాద్, పైసా ప్రవీణ్, పెండెం వెంకటేశ్వర్లు, సంపంగి సాలయ్య, కందికొండ శ్రీను, గాలి శ్రీను, పూర్ణచందర్, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దెల సాంబయ్య, వెల్దండి స్వరూప, వడ్లకొండ స్వరూప, వాసం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేళ

ఉచిత విద్యాబోధనతో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన మూసా మహమ్మద్‌కు శిష్యుడి ఆత్మీయ సత్కారం



నర్సంపేట మీడియా టుడే అక్టోబర్ 4

పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ప్రముఖ ఉపాధ్యాయుడు మూసా మహమ్మద్‌కు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన శిష్యులు ఘనంగా సన్మానం చేశారు.గత పదిహేనేళ్లుగా గణితం, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ వంటి సబ్జెక్టులను పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఉచితంగా బోధిస్తూ మూసా మహమ్మద్ తన సేవా దృక్పథాన్ని చాటుకుంటున్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకుని ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా విద్యను అందించడం ఆయన సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. 2007--2010 సంవత్సరాల్లో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ గణితాన్ని ఉచితంగా బోధించిన మూసా మహమ్మద్ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేశారు. కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారి ప్రతిభను గుర్తించి ఉన్నత లక్ష్యాల వైపు నడిపించారు.ఆయన వద్ద విద్యను అభ్యసించిన ఓ శిష్యుడు ప్రస్తుతం న్యాయవాదిగా కొనసాగుతూ, తన జీవితానికి మార్గదర్శకుడైన గురువును ఆత్మీయంగా సత్కరించారు. గురువు అందించిన విద్య, ప్రోత్సాహం, మార్గనిర్దేశాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.“నాకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ముందుకు సాగేందుకు మార్గం చూపిన గురువును నేడు సన్మానించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. గురువు రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది” అని శిష్యుడు పేర్కొన్నారు.పేద విద్యార్థుల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకుని సేవా దృక్పథంతో ఉచిత విద్యాబోధన చేస్తున్న మూసా మహమ్మద్ సేవలు నేటి సమాజానికి ఆదర్శప్రాయమని పలువురు కొనియాడారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురు--శిష్యుల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి ఈ సన్మానం ప్రతీకగా నిలిచింది.

తెలంగాణ జాగృతి ముఖ్య నాయకుల సమావేశం


హుజూర్ నగర్, అక్టోబర్ 04. మీడియా టుడే :



పట్టణంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి యస్ కె మస్తాన్ అధ్వర్యంలో నియోజకవర్గ జాగృతి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జాగృతి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు మహిళా సాధికారత యువతకు ఉపాధి కల్పన కు జాగృతి సంస్థ కృషి చేస్తుందన్నారు. సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడానికి సంస్థాగతంగా జాగృతిని బలోపేతం చేయాల్సి ఉందన్నారు. ఈ నెల 10 వ తేదీ నుండి జరిగే బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి సీనియర్ నాయకులు కె ఎల్ యన్ రావు, గుండు శ్రీను, వల్లపుదాసు కొండలు, ఉదారి సుధాకర్, సి యుచు నర్సింహారావు, వేణు, జక్కుల లక్ష్మణ్, కిరణ్ రెడ్డి బత్తిని శ్రీను, బి వెంకటేష్, బి మహేష్, , జేమ్స్, సతీష్, తదితరులు పాల్గొన్నారు

గురుస్వాముల సమ్మేళనంలో ముత్యంరాజుకు ఘనంగా సన్మానం

సూర్యాపేట, అక్టోబర్ 04 మీడియా టుడే :



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టరేట్ రంగు ముత్యంరాజు గురుస్వామి ని విజయవాడ నగరం లో జరిగిన గురుస్వాముల సమ్మేళనం లో ఘనంగా సన్మానించారు. నగరం లొ ఏ వి ప్యాలెస్ లో ఆదివారం అయ్యప్ప మహా సంకల్పం శంఖారావం కార్యక్రమం సందర్భంగా గురుస్వాముల సమ్మేళనం ను మహా సంకల్ప కార్యనిర్వాహక కమిటీ వారు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి డాక్టర్ రంగు ముత్యం రాజు గురుస్వామి ఇట్టి సమావేశం నకు అయ్యప్ప ధర్మ ప్రచార సభ ద్వారా హాజరైనారు. ఈ సందర్భంగా వారిని కమిటీ చైర్మన్ సి ఏ సుంకరి అక్కయ్య నాయుడు, ఏ బి ఏ పి జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్, రాష్ట్ర అధ్యక్షులు పుల్లం రాజు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 22 నా విజయవాడ నగరం లో జరగనున్న అయ్యప్ప మహా సంకల్పం పూజ కార్యక్రమం విజవంతం అయ్యో విదంగా గురు స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు కృషి చేయాలని కోరారు. తనను సన్మానించిన కమిటీ సభ్యులకు గురుస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

రైతులు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి సంగారెడ్డి జిల్లా పరిధిలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు.రైతులకు వ్యవసాయ పనులకు అవసరమైన విధంగా రోజుకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ కోతలు లేకుండా చూడాలని ఆయన కోరారు.అదేవిధంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పీఆర్సీతో పాటు ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. విద్యార్థి, విద్యార్థినీలు ఎదుర్కొంటున్న విద్యా సంబంధిత సమస్యలను పరిష్కరించి, వారికి మెరుగైన విద్యా వసతులు కల్పించాలని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసి, సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని చిరంజీవి కోరారు.రైతులు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు.చిరంజీవిఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్

మృతుడి కుటుంబానికి పరామర్శ ఎమ్మెల్యే జిఎస్ఆర్

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే అక్టోబర్ 4



గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎక్కటి సంజీవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఓద్దుల విజయ అశోక్ రెడ్డి, శాయంపేట సీఐ ఎక్కటి సుధాకర్ రెడ్డి, మామిడాల శరత్, పున్నం, రఘుపతి రెడ్డి, కొత్త రామ్ రెడ్డి, చంద్రారెడ్డి, సుదర్శన్ రెడ్డి, మాధవరెడ్డి, జన్నె శరత్ పాల్గొన్నారు.

నందమూరి నగర్‌లో డ్రైనేజీ, రోడ్ల సమస్యపై నిరసన

కూకట్‌పల్లి, అక్టోబర్ 04,(మీడియా టుడే ప్రతినిధి)



నందమూరి నగర్ కాలనీలోని భాస్కర్ మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న గల్లీలో గత పదేళ్లుగా రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కారం కాలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ప్రకారులతో నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి సీతారామరాజు పాల్గొని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, రోడ్లను నిర్మించాలని అధికారులను డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు.కార్యక్రమంలో కాలనీవాసులు రామలింగారెడ్డి, శ్రీధర్, ఇంద్ర, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

చెలికాని వెంకట్ యాదవ్, పల్లె నాగేశ్వరరావులకు ఘన సన్మానం

కోదాడ,అక్టోబర్ 4 (మీడియా టుడే):



తెలంగాణ యువ న్యాయ పట్టభద్రుల సంఘం, తెలంగాణ కేజీ టు పీజీ ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల యాజమాన్య సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని కొత్తపేట స్పెక్ట్రం బిజినెస్ మేనేజ్‌మెంట్ అండ్ కంప్యూటర్ సైన్స్ కళాశాలలో అభినందన సభ నిర్వహించారు.ఇటీవల తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన చెలికాని వెంకట్ యాదవ్, తెలంగాణ హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సీనియర్ న్యాయవాది పల్లె నాగేశ్వరరావులను ఈ సందర్భంగా ఘనంగా అభినందించారు. అనంతరం శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు.కోదాడ ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈఓ ఎస్ఎస్ రావు, అధ్యాపకులు జీఎల్ఎన్ రెడ్డి, న్యాయవాది వంగవీటి గణేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేజీ టు పీజీ ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల జేఏసీ నాయకులు గింజల రమణారెడ్డి అధ్యక్షత వహించారు.

విశ్వవిద్యాలయ బీ ఫార్మసీ లో తక్షణ ప్రవేశాలు

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, అక్టోబర్ 04 :



శాతవాహన విశ్వవిద్యాలయం యల్ యం డి క్యాంపస్ లో గల ఫార్మసీ కళాశాలలో బీ ఫార్మసీ మొదటి సంవత్సరం లో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 6 వ తేదీన తక్షణ ప్రవేశాలు (స్పాట్ అడ్మిషన్లు) నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా కే శ్రీశైలం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఉదయం 11 గంటల లోపు ఉజ్వల పార్కు సమీపం లోని ఫార్మసీ కళాశాలలో హాజరు కావాలన్నారు. ఇప్పటి వరకు ఎక్కడా అడ్మిషన్ తీసుకోని వారికి అవకాశం ఉంటుందని, అభ్యర్థులు ఇంటర్మీడియట్ వరకు టీసీ తో సహా అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు ఎప్ సెట్ ర్యాంకు కార్డు తీసుకుని హాజరు కావాలని సూచించారు. ఎప్ సెట్ అర్హులు లేని పక్షం లో ఇతరులకు అవకాశం ఉంటుందని అన్నారు. తక్షణ ప్రవేశాల ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్సుమెంటు మరియు స్కాలర్షిప్ లకు అర్హత ఉండదని అన్నారు. అట్టి విద్యార్థులు పూర్తీ ఫీజు సంవత్సరానికి రూ. 31000 చెల్లించాలని తెలిపారు. ఇట్టి ప్రవేశాల్లో సీటు పొందిన అభ్యర్థులు కౌన్సిలింగ్ ఫీజు గా ఎప్ సెట్ ఉత్తీర్ణులైతే రూ. 1200, ఇతరులు రూ. 2300 చెల్లించాలని సూచించారు. కళాశాలకు అనుబంధంగా బాలురకు మరియు బాలికలకు హాస్టళ్ల సౌకర్యం కలదని తెలిపారు.

యువతకు క్రీడలు ఆరోగ్యానికి ప్రతిభకు పునాది

20వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

భూపాలపల్లి/ మీడియా టుడే అక్టోబర్ 4



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా యువ క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, పట్టుదలతో ముందుకు సాగి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు



బీర్ల ఐలయ్యను కలిసిన రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు 4/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ – నల్లగొండ – ఖమ్మం– కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి.

దొడ్డి కొమురయ్య త్యాగాన్ని గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు4/మీడియా టుడే:



తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్మృతిని చిరస్థాయిగా నిలిపేలా పలు ముఖ్యమైన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వరంగల్‌లోని మామునూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణలో కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, కురుమ సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమానికి మరింత ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు.తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగాలను భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిపేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రిని కోరారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.



యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరాంనగర్లో గణపయ్య,ఉ దుర్గామాతకు సంబంధించిన షెడ్డు నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యని కోరగా, నిర్మాణానికి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత 1లక్ష రూపాయలను అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ వారి కమిటీ సభ్యులకు అందజేశారు.

చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన సర్వోత్తమ్ రెడ్డి

ఆలేరు ఆర్సీ అక్టోబరు4/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ సభ్యులు, పిసిసి పబ్లిసిటీ, మీడియా కమిటీ చైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.

చాడ కృష్ణదేవి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన యెల్లాంల సంజీవరెడ్డి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు4/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన చాడ సుగునందన్ రెడ్డి తల్లీ చాడ కృష్ణదేవి ఇటీవల మరణించడంతో ఆదివారం రోజు వారి నివాసంలో కృష్ణదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లశీల సంజీవరెడ్డి. వీరివెంటా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

7న యాదగిరిగుట్టలో ట్రస్మా ఆధ్వర్యంలో 'ఆచార్యదేవోభవ' కార్యక్రమం

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ట్రస్మా జిల్లా అధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్



ఆలేరు ఆర్సీ,అక్టోబరు 4/మీడియా టుడే:

నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, అలాంటి గురువులను సముచిత రీతిలో గౌరవించుకోవడం సమాజ కర్తవ్యమని ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు అక్టోబరు 7వ తేదీన యాదగిరిగుట్టలో ట్రస్మా ఆధ్వర్యంలో 'ఆచార్యదేవోభవ' సన్మాన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.కేంద్రంలోని హారిక హైస్కూల్‌లో నిర్వహించిన ట్రస్మా బీబీనగర్ మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. మాజీ అధ్యక్షులు ఈ.అచ్చయ్య గౌడ్ విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రైవేట్ పాఠశాల నుంచి ఉపాధ్యాయులు, యాజమాన్యాలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం బీబీనగర్ మండల ట్రస్మా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దేవులపల్లి బ్రహ్మం, ప్రధాన కార్యదర్శిగా చింతపట్ల నాగరాజు, కోశాధికారిగా నెల్లూరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యుడిగా జోమన్ కె. జాన్స్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా నాయకులు శాలువాలు కప్పి,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ట్రస్మా నాయకురాలు వైష్ణవి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జూనియర్ బాలుల,బాలికల జట్లు విజయము

ఆలేరు ఆర్సీ, అక్టోబరు4/మీడియా టుడే:



వేములవాడలో జరుగుతున్న రాష్ట్ర కబడ్డీ పోటీలలో రెండవ రోజు రెండో రౌండ్లో జనగామ జిల్లాపై యాదాద్రి భువనగిరి జూనియర్ బాలుల జట్టు 6 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. అదిలాబాదు జిల్లా జట్టుపై బాలికల జట్టు 10 పాయింట్ల తేడాతో విజయం సాధించారు.విజేతలను మరియు కోచ్, మేనేజర్లను, క్రీడకారులకు కిడా దుస్తులు అందజేసిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బిర్లా అనిత మరియు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బిర్లా ఐలయ్య అభినందనలు తెలిపారు. ఈ విజయానికి తోడ్పడిన ప్రధాన కార్యదర్శి పూల నాగయ్యని కోశాధికారి గంధ మల్ల కుమార్ ని టెక్నికల్ చైర్మన్ విజయ్ ని, కోచ్ మంగళగిరి నరేష్ ని, చంద్రకుమార్ ని, ప్రత్యేక కోచ్ యాట సందీప్ మరియు టోర్నమెంట్ ఇంచార్జ్ రాహుల్ తేజని ఎమ్మెల్యే ఐలయ్య అభినందించారు

కోదాడలో వేడెక్కుతున్న రాజకీయ వాతావరణం

అభివృద్ధి పనులపై కాంగ్రెస్--బీఆర్ఎస్ మధ్య విమర్శల పర్వం



కోదాడ, అక్టోబర్ 4 (మీడియా టుడే)-:

కోదాడ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య అభివృద్ధి పనులు, ప్రభుత్వ హామీలు, ప్రజా సమస్యలపై మాటల యుద్ధం కొనసాగుతోంది.స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకత్వం ప్రస్తావిస్తుండగా.. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నేతృత్వంలోని బీఆర్ఎస్ వర్గం ప్రభుత్వ పనితీరుపై విమర్శలు చేస్తోంది.ఇటీవల కోదాడ పంద పడకల ఆసుపత్రి అంశం రెండు పార్టీల మధ్య రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఆసుపత్రి మంజూరు విషయంలో తమ ప్రభుత్వానిదే ప్రధాన పాత్ర అంటూ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వ్యాఖ్యానించగా, అభివృద్ధి పనులను ఎవరి ఖాతాలో వేసుకోవాలనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఇటీవల పలు విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కోదాడ పట్టణంలో పోలీసుల ప్రవర్తన,ప్రజా సమస్యలు, మున్సిపల్ వ్యవహారాలు, రోడ్లు--డ్రైనేజీ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు కూడా స్థానిక రాజకీయ చర్చల్లో ప్రధాన అంశాలుగా మారుతున్నాయి.రాబోయే రోజుల్లో అభివృద్ధి పనుల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, ప్రతిపక్షాల పోరాటం కోదాడ రాజకీయాల్లో కీలక అంశాలుగా మారే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం రాజకీయంగా ఎవరి ఆధిపత్యం ఎక్కువగా ఉందనే విషయంపై నిర్దిష్టంగా తేల్చడం కంటే, ఆయా పార్టీల కార్యక్రమాలు--ప్రజా స్పందనను పరిశీలించడం అవసరం.

ఆట్యా-పాట్యా జిల్లా అధ్యక్షుడిగా దరిపల్లి ప్రవీణ్ కుమార్

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 4/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆట్యా-పాట్యా క్రీడా అసోసియేషన్ అడ్హాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.భువనగిరి పట్టణంలోని వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు జిల్లా ఆట్యా-పాట్యా క్రీడా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆట్యా-పాట్యా అసోసియేషన్ సెక్రటరీ ముకేశ్ సూచనల మేరకు జరిగిన ఈ సమావేశంలో జిల్లా అడ్హాక్ కమిటీని ప్రతినిధుల ఏకగ్రీవ ఆమోదంతో ఎన్నుకున్నారు.నూతన జిల్లా అడ్హాక్ కమిటీ వివరాలు అధ్యక్షులు: దరిపల్లి ప్రవీణ్ కుమార్,ఉపాధ్యక్షులు: సూరారం వెంకన్న,సెక్రటరీ: దుబ్బుల మల్లారెడ్డి,జాయింట్ సెక్రటరీ: ఇంజమూరి అశోక్,ట్రెజరర్: జిట్టా మధు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్:కల్లూరి ప్రవీణ్ కుమార్, దారావత్ నవీన్, దారావత్ ప్రవీణ్. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆట్యా-పాట్యా క్రీడను విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించడం, పాఠశాలలు, కళాశాలల్లో ఆట్యా-పాట్యా క్రీడపై అవగాహన పెంచడం, జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.జిల్లాలో ఆట్యా-పాట్యా క్రీడకు బలమైన పునాది ఏర్పాటు చేసి, ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ



స్థాయిలో రాణించేలా అవసరమైన సహకారం అందిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ)

జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే పదవి నుండి తొలగించాలి

సర్ ప్రక్రియ రద్దు చేయాలి- తొలగించిన న్యాయమైన ఓట్లు పునరుద్ధరించాలి

అక్టోబర్ 6న కలెక్టరేట్ ముందు ధర్నా జయప్రదం చేయండి ఇండియా కూటమి పిలుపు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు4/మీడియా టుడే:


భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ)జ్ఞానేశ్ కుమార్ ని వెంటనే పదవి నుండి తొలగించాలని అక్టోబర్ 6న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,సిపిఐ జిల్లాకార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు మామిడాల బిక్షపతి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ఆదివారం రోజున భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవన్లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారత ప్రధాన ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష ఆ ప్రజాస్వామిక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ సీఈసీ వెంటనే రాజీనామా చేయాలని, అన్యాయంగా తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని ఆదివారం సీపీఎం ఆఫీస్లో వామపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ ఏటా ఓటర్ల జాబితా పరిశీలన జరుగుతున్నప్పుడు ప్రత్యేకంగా సర్ ప్రక్రియను ఎందుకు చేపట్టాల్సి వచ్చిందని ప్రశ్నించారు .సజీవంగా ఉన్న వ్యక్తులు కూడా తమ ఓటు హక్కును మళ్ళీ నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీశారు, ప్రజలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ఉపాధి కోసం వెళ్ళినంత మాత్రాన వారి ఓట్లను తొలగించడం సరికాదు అన్నారు. అక్రమ చొరబాటుదారులు ఉన్నారని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి స్పష్టమైన ఆధారాలు బహిర్గతం చేయలేదన్నారు. ఈ విషయంలో కేంద్ర హోంశాఖ ఏం చేస్తుందో స్పష్టం చేయాలన్నారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఓటర్లకు మారిస్తే మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గకూడదని, కానీ 13 కోట్ల ఓట్లు ఎలా తగ్గాయని ప్రశ్నించారు. పేదలు, యువకులు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీలు, వలస జీవులు, మహిళా ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారు అని విమర్శించారు.ఓటు హక్కును కొందరికి పరిమితం చేసే కుట్రకు పాల్పడి రాజ్యాంగ వ్యవస్థను అపహాస్యం చేసిన ప్రధానమంత్రి మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షాలకు పాలనా చేసే హక్కు లేదని అన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం ముగ్గురు కమిషన్ ఉంటే వారిని కాదని జ్ఞానేశ్వర్ కుమార్ ఓట్ల తొలగింపు ఫారం 6 లో మార్పులు ఏకపక్షంగా ఎలా చేస్తారని ప్రశ్నించారు,సర్ తో ఇప్పటికే 13 కోట్ల ఓట్లనే తొలగించారని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియ తనకు అనుకూలంగా మార్చుకోవాలని బిజెపి కుట్రలు పన్నుతుందని విమర్శించారు. తొలగించిన ఓటర్లు అర్హులైన వారికి తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. సర్ ను అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో కూడా అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని అన్నారు. తెలంగాణలో తొలగించిన ఓట్లను వెంటనే చేర్చాలని వాళ్ళు డిమాండ్ చేశారు. అత్యంత దుర్మార్గమైన సర్ పై ప్రజాస్వామ్యవాదులంతా ఆలోచించి ప్రధానమంత్రి మోడీ ఏది చెప్తే అదే చేయాలని ఈసీ ఉందని ఎద్దేవ చేశారు.ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. మోడీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన సామాజిక మాధ్యమంలో వ్యాఖ్యలు చేసిన, అలాంటి వారిని గుర్తించి ఓటర్ లిస్ట్ నుంచి వారి పేర్లు తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు.భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుంచి తొలగించాలని అక్టోబర్ 6న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాకు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం,దాసరి పాండు, సామాజిక వేత్త చిన్నయ్య, అడ్వకేట్ శంకర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు అడివయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, మాయ కృష్ణ,పీఎంసీ చైర్మన్ సురుపంగ శివలింగం, ప్రజా ఫ్రంట్ నాయకులు మహేష్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుయ రాజు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వనం రాజు, సీనియర్ నాయకులు మాతయ్య,దాసరి లక్ష్మయ్య, సిపిఎం జిల్లా ఆఫీస్ కార్యదర్శి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళ మాధవిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

రాష్ట్ర వ్యాప్తంగా దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ



ఆలేరు ఆర్సీ, అక్టోబరు4/మీడియా టుడే:

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పి.కే. మల్లెపల్లి గ్రామంలో గ్రామసభ సందర్భంగా దళిత మహిళ వీఓఏ గనిపల్లి మాధవిపై జరిగిన దాడిని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామసభలో బహిరంగంగా దాడి చేయడంతో పాటు కులం పేరుతో దూషించిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత దళిత మహిళకు తక్షణ రక్షణ కల్పించి, ఆమెకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.రోజురోజుకూ దేశంలో, రాష్ట్రంలో దళితులు, దళిత మహిళలు, గిరిజనులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతుండటం ఆందోళనకరమని నర్సింహ అన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా దళితులపై 2020 నుండి 2024 వరకు 2,72,260 దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగాయని గిరిజనులపై 2020 నుండి 2024 వరకు50064 దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగాయని తెలిపారు. ప్రతి సంవత్సరం దళితులు, గిరిజనులపై వేల సంఖ్యలో నేరాలు నమోదవుతున్న పరిస్థితి కొనసాగిందని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యంగా దళితులపై నమోదైన నేరాల్లో హత్యలు, అత్యాచారాలు, గాయపరచడం, మహిళలపై దాడులు, బెదిరింపులు, కులపరమైన అవమానాలు వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని నర్సింహ అన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ప్రకారం తెలంగాణలో దళితులపై 5555 దాడులు జరిగాయని తెలిపారు. ఇది రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందన్నారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వ హక్కును, ఆర్టికల్ 17 అంటరానితనం నిర్మూలనను హామీ ఇస్తున్నప్పటికీ, నేటికీ దళితులు అనేక రంగాల్లో వివక్షకు గురవుతున్నారని నర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం, పౌర హక్కుల పరిరక్షణ చట్టం వంటి చట్టాలు ఉన్నప్పటికీ వాటిని సమర్థవంతంగా అమలు చేయకపోవడం వల్ల బాధితులకు సకాలంలో న్యాయం అందడం లేదన్నారు. గ్రామసభలు ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సి ఉండగా, ఒక మహిళా ఉద్యోగిని కులపరంగా అవమానించడం, అసభ్య పదజాలంతో దూషించడం, బహిరంగంగా దాడికి పాల్పడటం అత్యంత దురదృష్టకరమన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో కూడా వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నర్సింహ డిమాండ్ చేశారు. బాధితురాలికి రక్షణ కల్పించడంతో పాటు, నష్టపరిహారం మరియు న్యాయ సహాయం అందించాలని కోరారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, గిరిజనులు, మహిళలపై జరుగుతున్న అనేక దాడుల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దళితులు, గిరిజనులపై జరిగే దాడులను అరికట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. పౌర హక్కుల దినోత్సవాన్ని గ్రామగ్రామాన విస్తృతంగా నిర్వహించి, దళితులు, గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని నర్సింహ సూచించారు.

ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆర్టీఏ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ప్రత్యేక పూజలు

పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



ఆలేరు ఆర్సీ అక్టోబరు4/మీడియా టుడే:

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గతంలో మొక్కుకున్న మొక్కు తీర్చుకునే కార్యక్రమంలో భాగంగా ఆర్టీఏ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ప్రసిద్ధ ఎల్లమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు మరియు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా తెలంగాణ ప్రజలపై ఉండాలని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ మహోత్సవంలో మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి,మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి,భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి వాణి రవీందర్,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్,నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, మహమ్మద్ అత్తార్, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఓబీసీల సింహ గర్జనకు హాజరైన
ఆలేరు నియోజకవర్గ నాయకులు

ఆలేరు ఆర్సీ అక్టోబరు4/మీడియా టుడే:



ఓబీసీల సింహ గర్జన జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణన సాధనకై ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకుఆదివారం రోజు గొల్లపల్లి రోడ్ శంషాబాద్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. సామాజిక న్యాయం బీసీల రాజ్యాంగ హక్కు అంటూ నినదించారు. ఈ బహిరంగ సభకు హాజరైన ఆలేరు నియోజకవర్గ నాయకులు జూలూరు ధనలక్ష్మి టిపిసిసి ఓబీసీ కన్వీనర్తో ఓబీసీ రాష్ట్ర నాయకులు వంగపల్లి పిఎసిఎస్ చైర్మన్ నెమ్మణి సుబ్రమణ్యం,ఆత్మకూరు(ఎం) పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,ఆత్మకూరు(ఎం)మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్, మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనకే పరిమితమైన ప్రాథమిక పాఠశాల తరగతి గదులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు4 /మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో రాజీవ్ విద్యా మిషన్ నిధులతో నిర్మించే ప్రాథమిక పాఠశాల తరగతి గదుల శంకుస్థాపన అప్పుడున్న ఆలేరు ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తేదీ:13/12/2011రోజున శంకుస్థాపన చేయడం జరిగింది. శంకుస్థాపన చేసి15 సంవత్సరాలు గడిచినను ఆ పాఠశాల భవనం ఇప్పటివరకు అసంపూర్తిగానే ఉండడం జరిగింది.ఇప్పటి వరకు ప్రజాప్రతినిధులకు కానీ అధికారులకు కానీ సమాచారం లేదా!ఉన్నను ప్రభుత్వాలు మారి ప్రజాప్రతినిధులు మారితే అప్పుడు చేసిన శంకుస్థాపనలు పనులు చేయకుడదా! చేసినట్లైతే తర్వాత వచ్చిన ప్రజాప్రతినిధులకు గౌరవ భంగం కలుగుతుందా!అంటున్న గ్రామ ప్రజలు. ఇప్పుడున్నటువంటి ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐల్లయ్య దీనిని ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలని కోరుతున్నామంటున్న పల్లెపహాడు గ్రామ బిజెపి ఎస్సీ సెల్ మండల నాయకులు గజ్జెల్లి మధు మరియు గ్రామ ప్రజలు.

లక్ష్మిరెడ్డిపల్లిలో నాగుపాము హల్చల్

భూపాలపల్లి / గణపురం మీడియా టుడే అక్టోబర్ 4



గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలోని మామిడాల శరత్ ఇంటి ఆవరణలో నాగుపాము హల్చల్ చేసింది. నాగుపాము ఇంటి పరిసరాలలో రావడంతో పామును చూసి భయభ్రాంతులకు గురయ్యారు. స్నేక్ క్యాచర్ రహీం సమాచారం ఇవ్వగా వచ్చి ఆ పామును పట్టి అడవి ప్రాంతంలో వదిలేశాడు

వికారాబాద్ బస్సు మృతుల కుటుంబాలను పరామర్శించిన కాటా శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు ప్రతినిధి,
మీడియా టుడే, అక్టోబర్ 4 :



వికారాబాద్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన పటాన్‌చెరు మండలం క్యాసారం గ్రామానికి చెందిన అత్తెలి పద్మమ్మ, అత్తెలి యాదమ్మ, బీరంగూడం పద్మమ్మ పార్థివ దేహాలకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మృతుల కుటుంబానికి ఒక్కొక్కరికి రూ. ఐదు లక్షలు చొప్పున, గాయపడిన బాధలకు రూ.లక్ష రూపాయలు చొప్పున పరిహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రమాదాలు కారణమైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు నకేరకంటి పెద్ద బిక్షం దశ దిన కర్మ

సూర్యాపేట / పెన్ పహాడ్ అక్టోబర్ 04. మీడియా టుడే :



పెన్ పహాడ్ మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నకేరికంటి పెద్ద బిక్షం దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి. ఈ కార్యక్రమంలో నాగులపాటి అన్నారం గ్రామ సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ నాతల జానకి రామిరెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ ధనియాకుల సత్యనారాయణ, నాగులపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు దేవయ్య, బ్రిడ్జ్ అన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల సైదులు, మీసాల మధుసూదన్, మండాది సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ రహీం, కోడి కిరణ్, పిల్లల నాగరాజు, అనంతుల నవీన్, షేక్ గౌస్ పాషా, అనంతుల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఅక్షరంతెలంగాణప్రజల పక్షంనవతెలంగాణ
సిపిఐ(ఎం) పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్



నేలకొండపల్లి అక్టోబర్ 4 మీడియా టుడే ప్రతినిధి

ప్రతి అక్షరం తెలంగాణ ప్రజల పక్షంగా నిజాలను నిర్భయంగా తెలియజేస్తూ ప్రజలను నిత్యం చైతన్యవంతం చేస్తున్న నవతెలంగాణ తెలుగు దినపత్రికలో ప్రతి ఒక్కరు చందాదారులుగా చేరాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి మండలంలో నవతెలంగాణ దినపత్రిక క్యాంపెన్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిత్యం ఎండగడుతూ, అవినీతి అక్రమాలను వెలికితీస్తూ ప్రజా సంపదను కాపాడుతుందన్నారు. గ్రామాలు పట్టణాలతో పాటు మారుమూల ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ పేదోడి సమస్యల పరిష్కార వేదికగా నిలబడుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను అధికారులు, ప్రభుత్వానికి తెలియజేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అవినీతి, అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టించేలా వారి ప్రతి కదలికను ప్రజలు ముందు ఉంచుతూ సమాజ హితానికి పాటుపడుతుందన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రజాస్వామ్య విలువలను, వ్యవస్థలను కాపాడడంతో పాటు పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తుల దోపిడీని ఎండగడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎటుకూరి రామారావు, పీర్లెస్ చారి నేలకొండపల్లి పట్టణ కార్యదర్శి మందడపు మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటా

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి - ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులకు ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణీ

- ఎమ్మెల్యే చేతుల మీదుగా జర్నలిస్టులకు బాండ్ల అందజేత

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 4:

జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లవేళలా తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకు ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై పలువురు జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ బాండ్లను అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుడి మధుసూదన్ రెడ్డి అందించిన ఆర్థిక సహకారంతో ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రతకు ఇన్సూరెన్స్ వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ జర్నలిస్టుల సంక్షేమానికి తన సహకారం కొనసాగిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడి మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, నేర్థం భాస్కర్ గౌడ్, నాయకులు ఈరెల్లి రవీందర్ రెడ్డి, తిరుమలేష్, కొంపల్లి రవీందర్, పల్లె రాజకుమార్ గౌడ్, గడ్డం పాపిరెడ్డి, పిట్టల నరేష్,



ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి సీసా నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ ఇడపాక సురేష్, బోడ ప్రవీణ్, , కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో ఇండస్ట్రియల్ పార్క్.. రైతుల్లో గుబులు!

భూములపై పరిశ్రమల ప్రతిపాదనలతో రైతులలో ఆందోళన -1,256 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం చర్యలు

అసైన్డ్, పట్టా భూములు ప్రాజెక్టులో భాగం-పరిహారం, పునరావాసంపై రైతుల్లో ఆందోళన

న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్-రైతుల భూములు రైతుల హక్కులు కాపాడాలి

భూములు కోల్పోయే కుటుంబాల భవిష్యత్తుపై ప్రశ్నలు

యాచారం, అక్టోబర్ 4 (మీడియా టుడే):

మండలంలో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసింది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ం+××జ) ఆధ్వర్యంలో నందివనపర్తి, చింతపట్ల, కొత్తపల్లి గ్రామాల్లో కలిపి సుమారు 1,256 ఎకరాల భూమిని గుర్తించారు. ఈ భూముల సేకరణకు భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణ చట్టం-2013లోని సెక్షన్ 10(ూ) కింద అధ్యాయం-××, అధ్యాయం-××× నిబంధనల నుంచి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది.

మూడు గ్రామాల్లో భూముల వివరాలు

నందివనపర్తి గ్రామంలోని సర్వే నంబర్ 462లో 195 ఎకరాల 32 గుంటల అసైన్డ్ భూమికి జీఓ ఆర్టీ నెం.46 ద్వారా మినహాయింపు ఇచ్చారు. చింతపట్ల గ్రామంలోని సర్వే నంబర్ 124లో 131 ఎకరాల 28 గుంటల అసైన్డ్ భూమికి జీఓ ఆర్టీ నెం.48 జారీ చేశారు. కొత్తపల్లి గ్రామంలో మొత్తం 929 ఎకరాల 03 గుంటల భూమి ఉండగా, ఇందులో 900 ఎకరాల 03 గుంటల అసైన్డ్ భూమితో పాటు 29 ఎకరాల పట్టా భూమి ఉంది. దీనికి జీఓ ఆర్టీ నెం.49 ద్వారా మినహాయింపు కల్పించారు.

భూసేకరణపై రైతుల్లో ఆందోళన

భూసేకరణ ప్రక్రియ వేగం పుంజుకోవడంతో భూములు



కోల్పోయే రైతులు, అసైన్డ్ భూముల లబ్ధిదారుల ప్రయోజనాలపై చర్చ మొదలైంది. తమ భూములకు ఎంత పరిహారం లభిస్తుంది? ఎప్పుడు చెల్లిస్తారు? భూములు కోల్పోయే కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి, పునరావాసం ఎలా కల్పిస్తారు? అనే ప్రశ్నలు రైతుల్లో నెలకొన్నాయి. అభివృద్ధి ప్రాజెక్టులకు తాము వ్యతిరేకం కాదని, అయితే భూములు కోల్పోయే కుటుంబాలకు న్యాయమైన పరిహారం, హక్కులకు భరోసా కల్పించాలని స్థానికంగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సెక్షన్ 10(ూ) కింద మినహాయింపు

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సెక్షన్ 10(ూ) కింద సామాజిక ప్రభావ మదింపు, ఆహార భద్రతకు సంబంధించిన నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా భూసేకరణ ప్రక్రియ చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నజ్దీక్ సింగారంలో మరో 1,036 ఎకరాలు

ఇదిలా ఉండగా, యాచారం మండలం నజ్దీక్ సింగారం గ్రామంలో గ్రీన్ హైదరాబాద్ ఫార్మా సిటీ ఏర్పాటుకు మరో 1,036 ఎకరాల 11 గుంటల భూమికి భూసేకరణ నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చారు. పరిశ్రమలు, వాణిజ్య శాఖ జారీ చేసిన జీఓ ఆర్టీ నెం.12, తేదీ 19 జనవరి 2026 ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో 1,022 ఎకరాల 32 గుంటల దేవాదాయ భూములు, 13 ఎకరాల 19 గుంటల పట్టా భూమి ఉన్నాయి.

అభివృద్ధి.. రైతుల ప్రయోజనాల మధ్య సమతుల్యత

యాచారం మండలంలో ఇండస్ట్రియల్ పార్క్, ఫార్మా సిటీ ప్రాజెక్టులు అమలైతే పారిశ్రామిక కార్యకలాపాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో భూములు కోల్పోయే రైతుల జీవనోపాధి, పరిహారం, పునరావాసం వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. జిల్లా కలెక్టర్, ం+××జ ఎండీ తదుపరి భూసేకరణ చర్యలను వేగవంతం చేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో అభివృద్ధితో పాటు రైతుల హక్కులు, ప్రయోజనాలకు సముచిత రక్షణ కల్పించడంపైనే ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది.

బీజేపీ నేతల వ్యాఖ్యలు హాస్యాస్పదం

వాస్తవాలు గద్వాల ప్రజలకు తెలుసు - శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్

డీసీసీ జనరల్ సెక్రటరీ -జోగులాంబ గద్వాల జిల్లాలి

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 04)
బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకటరాములు చేసిన వ్యాఖ్యలపై జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు.ప్రజాసేవ,బీసీల సంక్షేమం గురించి మాట్లాడే ముందు తమ పార్టీ నాయకులు గత చరిత్రను,ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు బీసీల పేరుతో రాజకీయాలు చేయడం సులభమే కానీ,బీసీల అభ్యున్నతికి వాస్తవంగా ఏం చేశారో ప్రజలకు వివరించడం అంత సులభం కాదని లక్ష్మణ్ అన్నారు.“బీసీ అంటే ఒక్కరే కాదు.. బీసీలందరి హక్కులు,ఆత్మగౌరవం,రాజకీయ ప్రాతినిధ్యం గురించి మాట్లాడాలి.కులాలను అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధి పొందే రోజులు పోయాయి” అని పేర్కొన్నారు .మున్సిపల్ చైర్మన్ పదవి జనరల్ అయిన సమయంలో బీసీలకు అవకాశం ఇచ్చామని చెప్పుకోవడం మాత్రమే బీసీలకు చేసిన సేవ కాదని,బీసీల విద్య,ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం,ఆర్థిక అభివృద్ధి కోసం ఏ స్థాయిలో కృషి చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.ఇతర పార్టీల నాయకులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం,పాత కేసులను ప్రస్తావిస్తూ రాజకీయ విమర్శలు చేయడం ద్వారా ప్రజా సమస్యలు పక్కదారి పట్టవని అన్నారు “బ్లాక్‌మెయిల్ రాజకీయాలు, ఊసరవెల్లి రాజకీయాలు అంటూ ఇతరులపై ఆరోపణలు చేసే ముందు తమ రాజకీయ ప్రయాణాన్ని కూడా ప్రజల ముందు ఉంచాలి” అని లక్ష్మణ్ వ్యాఖ్యానించారు బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలంటే బీసీ యువతకు రాజకీయ అవకాశాలు కల్పించాలని స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ, పార్లమెంట్ వరకు బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించే విధానాలపై మాట్లాడాలని సూచించారు.“ప్రజా సమస్యలపై పోరాటం చేయడం,ప్రజల మధ్య ఉండడం,ఇచ్చిన హామీల కోసం నిరంతరం ఉద్యమించడం ద్వారానే నాయకుడిగా గుర్తింపు వస్తుంది...ఒకరిని విమర్శించడం ద్వారా ఎవరూ ప్రజా నాయకులు కాలేరు” అని



లక్ష్మణ్ అన్నారు.బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు,సామాజిక న్యాయం కోసం తీసుకుంటున్న నిర్ణయాలపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.బీసీల అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యంపై ఎవరైనా చర్చకు వస్తే వాస్తవాలతో సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు.డీకే అరుణమ్మను విమర్శించే క్రమంలో బీసీ సామాజిక వర్గాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవడం సరికాదని,గద్వాల ప్రజలు ఎవరు ఎప్పుడు ఏ పార్టీతో ఉన్నారో, ఎవరు ఏ విధంగా రాజకీయాలు చేశారో అన్నీ గమనిస్తున్నారని అన్నారు.“బీసీల పేరుతో రాజకీయాలు చేయడం కాదు.. బీసీల కోసం నిలబడాలి. ప్రజలను విడదీసే రాజకీయాలు కాకుండా అభివృద్ధి సామాజిక న్యాయం,సమాన అవకాశాల కోసం పోరాడే రాజకీయాలు అవసరం” అని శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ పేర్కొన్నారు

గతంలో మున్సిపల్ చైర్మన్ స్థానం జనరల్ అయినా
బీసీలకే ప్రాధాన్యత ఇచ్చిన ఘనత ఎంపి.డీకే అరుణమ్మది

పార్టీ లు మారే విషయం మీరు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుంది..

ఊసరవెల్లి రాజకీయాలు మానుకోవాలి..బ్లాక్మెయిల్ రాజకీయాలు చేస్తే ప్రజా నాయకులు కాలేరు..

బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు.

గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 04)

గద్వాల పట్టణంలోని డికె.బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయు లు మాట్లాడుతూ. ఊసరవెల్లి రాజకీయాలకు, ఎ ఎండకు ఆగొడుగు పట్టే సంస్కృతి కి మీరే నిదర్శనంఅని ఆరోపించారు కుల రాజకీయం మానుకొని సేవాభావం పనిచేస్తే గుర్తింపు వస్తుందన్నారుబీసీ అంటే మిరొక్కటే కాదు.. ఇప్పుడు మీరు బీసీ బిడ్డను నిలబెట్టి వారికి సహకరించి గెలిపిస్తే కొంతైనా పాపం పోతుందని అన్నారు.బ్లాక్మెయిల్ రాజకీయాలతో ప్రజలను మోసం చేసి బీసీ నాయకులు లక్ష్యంగా చేసుకొని మోసం చేస్తున్నారని అందుకు ఉదాహరణ నిజామాబాద్ జిల్లా బోధన్ లో గౌడ కులస్తులను భయపెట్టి డబ్బులు వసూలు చేశారని చాలాసార్లు ఆరోపణలు వచ్చాయి..క్యూ న్యూస్ పేరుతో తప్పు కథనాలను వేస్తామని చెప్పి బెదిరించి బోధన్ పోలీసులు వారి టీం సభ్యులపై కేసు వేసిన విషయం మర్చిపోయారా.బీసీ నాయకులను లక్ష్యంగా చేసుకొని రాజకీయంగా దెబ్బతీయడానికి విజయ్ కుమార్ యాదవ్ వంటి వారు బహిరంగనే నీ పై ఆరోపించడం విషయం మర్చిపోయారా అని అన్నారు.రియల్ ఎస్టేట్ బిల్డర్లపై బ్లాక్ మెయిల్ చేస్తూ 30 లక్షలు డిమాండ్ చేయడంతో చిలకలగూడ పొలిటిషన్ లో కేసు నమోదై చంచల్ గూడ జైలుకు వెళ్లిన విషయం మరిచారా, బీసీ నాయకుడు తీన్మార్ మల్లన్న..మీలాంటి బ్లాక్మెయిలర్లు ఎంతమంది వచ్చిన డీకే.అరుణమ్మని విమర్శించిన వారు ఎలాంటివారని గద్వాల ప్రజలకు తెలుసునారుసేవాభావం, ప్రజల కోసం నిరంతరం శ్రమించే మనస్తత్వం, అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళు గా భావించి నిరంతరం ఇచ్చిన మాట కోసం పదవులను త్యాగం చేసి, పోరాటాలు, పాదయాత్ర లు చేసి, ధర్నాలు, నిరాహార దీక్ష లు, ఆమరణ నిరాహార దీక్షలు చేసి నిరంతరం ప్రజలే దేవుళ్ళ గా భావించే అరుణమ్మ కు కులాన్ని అంటగట్టితే అది మీ అవివేకంను,అసభ్య తను చాటుతోందనారు అరుణమ్మ బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధి లో చేసిన సేవలు నాభూతో నభవిష్యత్.నేడు గద్వాల రాజకీయాల్లో ఉన్న అందరూ వారి అభిమానులే అని గుర్తు చేశారు కుల ,మతాలకు అతీతంగా పని చేసిందని అన్నారు.తీర్మాన్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ బ్లాక్మెయిల్ రాజకీయాలు బంద్ చెయ్.ఎంపీ డీకే అరుణమ్మ ను విమర్శించే స్థాయి నీకు లేదు.పాదయాత్రతో నెట్టెంపాడు సాధించి గద్వాల జిల్లా రైతుల కన్నీళ్లను తుడిచిందని, మండలానికి సబ్స్టేషన్ ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్యలను తీర్చిందని మండలానికి జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశారని అన్నారు.గతంలో గద్వాల మున్సిపల్ చైర్మన్ స్థానం జనరల్ అయిన బీసీలకు ప్రాధాన్యత ఇచ్చినా ఘనత డీకే అరుణమ్మది..ప్రస్తుత బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఒక బీసీనే అని



గుర్తించుకోవాలి.ఇంకా గ్రామాల్లో ఎంపీటీసీలకు జడ్పిటిసి లకు సర్పంచులకు ఇలా అనేక మంది బీసీలకు అవకాశం కల్పించిన ఘనత అరుణమ్మది.తీన్మార్ మల్లన్న నువ్వు బీసీలకు చేసింది ఏమీ లేదు బీసీలకు చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమ అని రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ బండల వెంకటరాములు అని అన్నారు ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవి కుమార్ ఎక్కోటే, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న, కౌన్సిలర్ చంద్రశేఖర్,బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, సీనియర్ నాయకుడు రజక నరసింహా తదితరులు పాల్గొన్నారు

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 4

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అనూహ్యంగా స్పందించిన రక్తదాతలు. 278యూనిట్ల రక్తసేకరణ రక్తదాతలను ప్రశంసా పత్రంతో అభినందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పలుచోట్ల యువకులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు నిర్వహించి సామాజిక సేవలో పాల్గొన్నారు. నిరంజన్ రెడ్డి స్వగృహంలో బి.ఆర్.ఎస్ పట్టణ,మండల యువ నాయకులు,సూర్యవంశం.గిరి,హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, సహకారంతో 132యూనిట్ల రక్తసేకరణ నాగవరం యువత 60యూనిట్ల రక్తసేకరణ.శ్రీరంగాపూర్ మండలం కంభాలపురంలో 21యూనిట్ల రక్తసేకరణ, సరోజినీ హాస్పిటల్ పెబ్బేరు 65యూనిట్ల రక్తసేకరణ మొత్తంగా 278యూనిట్ల రక్తసేకరణ చేయడం జరిగింది. రక్తదాతలను అభినందించిన మాజీ మంత్రి. అపాయ,అత్యవసర పరిస్థితులలో ఉన్న అభాగ్యులను ఆదుకోడానికి అనూహ్యంగా స్పందించి రక్తాన్ని అందించిన ప్రతి ఒక్కరికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించి సన్మానించారు. హంగు,ఆర్భాటాలు లేకుండా పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విజయవంతం అయిన కంటి వైద్య పరీక్షలు. గోపాల్ పేట సర్పంచ్ కర్రోళ.స్వప్న భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతం అయ్యింది మొత్తం 200మంది పరీక్షలు నిర్వహించగా 30మందికి ఆపరేషన్,72మందికి కళ్ళజోడులు అందించాలని నిర్ణయించారు. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఒక మెమెంటో అందజేశారు.నిరంజన్ రెడ్డి గారి వెంట నందిమల్ల.అశోక్,రాజేష్ గౌడ్,వడ్డమాన్.రవి,సర్పంచ్ శేఖర్,మన్నే నాయక్ తదితరులు ఉన్నారు.

డప్పులు వేల గొంతులు కార్యక్రమంలో భాగంగా
గుర్తురు గ్రామానికి డప్పులు బహుకరణ

తాటికాయల సురేందర్ పద్మ హెడ్మాస్టర్ దాతలు...

కీ.శే తాటికాయల లక్ష్మి కొమురయ్య జ్ఞాపకార్థం.



తొర్రూరు,అక్టోబర్ 04 (మీడియా టుడే)

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తురు గ్రామానికి చెందిన తాటికాయల లక్ష్మి కొమురయ్య జ్ఞాపకార్థం గుర్తురు గ్రామానికి పది డబ్బులు తాటికాయల సురేందర్ పద్మ వారి అమ్మానాన్నల జ్ఞాపకం డబ్బులు ప్రధానం చేయడం జరిగింది. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి ఉద్యోగస్తులు వారి యొక్క నివాసం ఉన్నటువంటి గ్రామానికి డ్రప్పులు ప్రధానం చేయడం జరుగుతుంది అందులో భాగంగా తాటికాయల సురేందర్ పద్మ నా పుట్టిన ఊరుకు నా యొక్క కులముకు డప్పులు స్పాన్సర్ చేయాలని ఆలోచన చేసి మంచి మనసుతో పది డప్పులను పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంఈఓ మంకాల బుచ్చయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు తాటికాయల సురేందర్ పద్మ వారు పుట్టిన ఊరుకు పది డబ్బులు ఇవ్వడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్తూరి పూర్ణచందర్ మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షులు,అందే శేఖర్, ఏర్పుల మహేందర్, చింత భాస్కర్, బొర్ర శంకర్, వెల్తురు యాకయ్య, ఈదునూరి ఎల్లయ్య,, వెల్తురు కార్తీక్, ఏర్పుల చంద్రయ్య, ఈదునూరి మధు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పందుల విజయ్,మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చలి వెంకన్న,రాయిశెట్టి ఉపేందర్,బందు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గద్వాల పట్టణంలో అంతర్జాతీయ
వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

విశిష్ట సేవకులకు కలెక్టర్ చేతుల మీదుగా ఘన సన్మానం

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 04)



జోగులాంబ గద్వాలఅంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా బాల భవన్ లోనేడు ఉదయం11:00 గంటలకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తునట్లుసీనియర్ సిటిజన్ ఫోరమ్ గద్వాల జిల్లా అధ్యక్షులు కె.మోహన్ రావు, విశ్రాంత తెలుగు పండితులు కార్యదర్శి రామన్ గౌడు లు ఒక ప్రకటన తెలిపారు స్త్రీ,శిశు సంక్షేమ వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సమాజంలోని వివిధ రంగాలలో విశేష సేవలందించిన వ్యక్తులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించనున్నారు.ఆజ డ్రైవర్లు,ఆదర్శ రైతులు,చేనేత కార్మికులు, గ్రామాభివృద్ధికి తోడ్పడిన సర్పంచులు,సమాజ సేవకులు,వివిధ మతాల పెద్దలు, వైద్యులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, కవులు, కళాకారులు, ఆర్టిస్టులు, జర్నలిస్టులు ఇతర కుల వృత్తులలో ఉన్న విశిష్ట వ్యక్తులకు ఈ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు ఈ విశేష కార్యక్రమానికి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పెద్దలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు

కష్టాల్లోఉన్నపేదప్రజలకుఅండగానిలుస్తున్నమంత్రిపొంగులేటి

నేలకొండపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ సీతారాములు



నేలకొండపల్లి అక్టోబర్ 4 మీడియా టుడే ప్రతినిధి

తెలంగాణ రెవిన్యూ, గృహనిర్మాణ. సమాచార శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గంలో పలు సంక్షేమ పధకాలతో అభివృద్ధి చేస్తూ,పేదలపాటి పెన్నిధిగా పేదవారి కష్ట సుఖలలో వారికీ పి ఎస్ ఆర్.ట్రస్ట్ ద్వారా ఆర్ధిక సహాయం చేస్తూ వారికి అండగా నిలబడుతున్నారని నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములుచెప్పారు. ఆదివారంనేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబలకు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా పది వేల రూపాయలు ఆర్ధిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో శాఖమూరి రమేష్, సొసైటీ మాజీ చైర్మన్ నల్లని మల్లిఖార్జునరావు, సర్పంచ్ల అశోకరాణి, తేజపత్ సైదులు, కుక్కల నరేష్, పాలపాటి సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సరేపల్లి రవి, సీత నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావేళ్ళ కిషన్,షేక్.మస్తాన్,లిక్కి వీరబాబు,రాధాకృష్ణ, పుల్లయ్య,వెంకయ్య, షేక్.మదర్ సాబ్ , కర్రినర్సయ్య,దుర్గారెడ్డి,భూక్యా రవి, గొప్రియ నాయక్, యడవల్లి శ్రీను,చంద్రారెడ్డి, రాముడు, బోయిన రాంబాబు, ఎటుకూరి కోటి,బోయిన నారాయణ, దుంపల వెంకటేశ్వర్లు,దుంపలసుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

అఖిల్ కుటుంబానికి యువత ఆపన్నహస్తం

రూ.1.20 లక్షల ఆర్థిక సహాయం



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం

మీర్జాపూర్ గ్రామానికి చెందిన అఖిల్ కుటుంబానికి అంబేద్కర్ నగర్ యువత, బంధువులు,శ్రేయోభిలాషులు, ఆర్థిక చేయూత.మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా అంబేద్కర్ నగర్ యువత, మిత్రులు,శ్రేయోభిలాషులు, బంధువులు కలిసి "హార్ట్ టుగెదర్ ఫర్ ఫ్యామిలీ కేర్ అండ్ సపోర్ట్" పేరుతో ముందుకు వచ్చి అఖిల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.మీర్జాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల అఖిల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ముఖ్యంగా కుటుంబానికి ఆధారంగా ఉన్న అఖిల్ మృతి చెందడంతో, ఆయన చిన్నారుల భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది.ఈ నేపథ్యంలో అఖిల్ కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో అంబేద్కర్ నగర్ యూత్, స్నేహితులు, బంధువులు,శ్రేయోభిలాషులు తమ వంతు సహకారాన్ని అందించారు. అందరూ కలిసి విరాళాలను సేకరించి రూ.1,20,000/- (ఒక లక్ష ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "అఖిల్ మన మధ్య లేకపోయినా, ఆయన కుటుంబం ఒంటరిగా లేదనే భరోసా కల్పించడమే మా ఉద్దేశం. చిన్నారుల భవిష్యత్తుకు సాధ్యమైనంత అండగా నిలుస్తాం. ఆపదలో ఉన్న కుటుంబానికి మనమంతా ఒక కుటుంబంలా నిలబడాలి" అని తెలిపారు.అఖిల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం పట్ల గ్రామస్తులు, స్థానికులు అంబేద్కర్ నగర్ యువత, మిత్రులు, బంధువులను అభినందించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం నిజమైన మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు."మనిషి మనిషికి అండగా నిలిచినప్పుడే సమాజంలో మానవత్వం బలపడుతుంది" అనే సందేశంతో ఈ సేవా కార్యక్రమం కొనసాగింది.

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారులు,

-డిప్యూటీ విద్యాశాఖ అధికారులుగా పదోన్నతులు కల్పించాలి.

మహబూబ్‌నగర్, అక్టోబర్ 04.(మీడియా టుడే. ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్రంలోని మండల విద్యాశాఖ అధికారి పోస్ట్ లను అప్గ్రేడ్ చేస్తూ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారులు. డిప్యూటీ విద్యాశాఖ అధికారులుగా పదోన్నతులు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. గిరిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహబూబ్‌నగర్ పట్టణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం మహబూబ్‌నగర్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్. గిరిధర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని వివిధ ఉపాధ్యాయ కేడర్లకు పదోన్నతుల అవకాశాలు ఉన్నప్పటికీ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు మాత్రం ఉన్నత పదోన్నతులు లేకపోవడం విచారకరమన్నారు. అనేక మంది ప్రధానోపాధ్యాయులు సుమారు 18 సంవత్సరాలుగా ఒకే కేడర్‌లో పనిచేస్తున్నారని, వారి సీనియారిటీ, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని వెంటనే ఉన్నత పదవులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారులు, డిప్యూటీ విద్యాశాఖ అధికారులుగా పదోన్నతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఇటీవల తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు రెండు డీఏలు ప్రకటించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి. ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులకు త్వరలో 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని ప్రకటించాలని ఆయన కోరారు.ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి స్వయంగా మహబూబ్‌నగర్ జిల్లాకు చెందినవారు కావడం, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షించడం వల్ల విద్యాశాఖలో అనేక వినూత్న మార్పులు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ, ఇంకా పరిష్కరించాల్సిన అంశాలపై కూడా సానుకూల వైఖరితో చర్యలు తీసుకోవాలని కోరారు.



జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

సమావేశంలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు జగదీష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి: అనంతప్ప అధ్యక్షులు: డా. బాలు యాదవ్ బైకాని ట్రెజరర్: అబ్దుల్ హక్‌లి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు: మోహన్ రెడ్డి, సురేష్‌ఈ ఎన్నికల కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి. రాష్ట్ర నాయకులు శంకర్ పాల్గొని ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. గిరిధర్ అభినందనలు తెలిపారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

కార్మికుల కొనుగోలు శక్తి పెంపునకు ప్రభుత్వాల చర్యలు శూన్యం సిఐటియు



గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 04)

కార్మికుల కొనుగోలు శక్తి పెంపునకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు శూన్యమని జఒఖ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అన్నారు. జిల్లా కేంద్రంలోని సిఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ గవర్నమెంట్,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మిక వర్గం తన హక్కులను, ఆదాయాలను కోల్పోయి దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాలకు చేరువయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశంలో శ్రామిక శక్తి వల్ల ఉత్పాదకత పెరుగుతుంది, లాభాలు పెరుగుతున్నాయని కానీ కార్మికుల వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు ఫలితంగా కార్మికుల కొనుగోలు శక్తి తగ్గి ఉత్పత్తి అయిన వస్తువులు అమ్ముడు పోక వస్తు సేవలకు డిమాండ్ తగ్గుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.వస్తు సేవలకు గిరాకీ పెరగాలంటే ఉద్యోగతను పెంచి, ఉద్యోగ భద్రత కల్పించి కార్మిక వర్గానికి కనీస వేతనాలు అందజేయాలని అన్నారు ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.కేంద్రంలో, రాష్ట్రంలో కనీస వేతనాల సలహా మండలిలో కార్మికుల హక్కులు,ఆర్థిక భద్రత గురించి ప్రశ్నించే గొంతుకైన సిఐటియు కు స్థానం కల్పించకుండా ప్రభుత్వాలకు అనుకూలంగా ఉండే సంఘాలను తీసుకొని కార్మిక వర్గ ప్రజాతంత్ర హక్కులను కాలరాసి కార్మికులను విభజించి పాలిస్తున్నారని విమర్శించారు.కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారానే ప్రభుత్వాల మెడలు వంచి హక్కులు సాధించు కోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో హమాలీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న,తిరుపతన్న, కోశాధికారి కే.నరసింహ ఉపాధ్యక్షులు నరసింహ సహాయ కార్యదర్శి విష్ణు కమిటీ సభ్యులు విష్ణు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక ఓటరు జాబితా కోసం పకడ్బందీగా ఎస్.ఐ.ఆర్ అమలు

ఎన్నికల జాబితా పరిశీలకులు టీ.కే.శ్రీదేవి-శిలింగ్ కేంద్రాల సందర్శన

ఈ.ఆర్.ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష


నిజామాబాదు అక్టోబర్ 04 (మీడియా టుడే ప్రతినిధి): అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు హక్కు కలిగి ఉండేలా తుది ఓటరు జాబితా రూపొందేలా సమిష్టిగా కృషి చేయాలని ఎన్నికల జాబితా పరిశీలకులు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా, పట్టణ ప్రణాళికా విభాగం సంచాలకులు టీ.కే.శ్రీదేవి సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఎంతో కీలకమైనందున అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా తప్పిపోకుండా, అదే సమయంలో అనర్హులకు జాబితాలో చోటు లేకుండా ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. శనివారం ఆమె ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ జి.లహరి, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియాలతో కలిసి ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని మామిడిపల్లిలో గల 39వ పోలింగ్ స్టేషన్ ను, ఆర్మూర్ లోని 88వ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎస్.ఐ.ఆర్ అమలు తీరు గురించి, వాటి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేసిన విధానాన్ని నిశితంగా పరిశీలన జరిపారు. ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎన్ని హియరింగ్ లు పూర్తయ్యాయి, ఎలా విచారణ జరుపుతున్నారు, ఏయే ధృవీకరణ పత్రాలను స్వీకరించారు, ఎంత మంది అన్ మ్యాపింగ్ ఓటర్లు ఉన్నారు, అనామలిస్ జాబితాలో ఉన్న ఓటర్లు ఎంతమంది తదితర వివరాలను బీ.ఎల్.ఓలు రాంశంకర్, ప్రవళికలను అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ సక్రమంగా నమోదు చేయడం పట్ల ఎన్నికల జాబితా పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నిజామాబాద్ జిల్లా పరిధిలోని ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, బాల్కొండ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల నమోదు అధికారులతో (ఈ.ఆర్.ఓ), గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల జాబితా పరిశీలకులు టీ.కే.శ్రీదేవి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఒక్కో నియోజకవర్గం వారీగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలు తీరుతెన్నుల గురించి ఈ.ఆర్.ఓలను అడిగి తెలుసుకున్నారు. నిజామాబాద్ అర్బన్ సహా మరికొన్ని సెగ్మెంట్లలో అన్ మ్యాపింగ్, అనామలిస్ ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండడాన్ని గమనించిన పరిశీలకులు, అందుకు గల కారణాలను కేటగిరీ వారీగా వివరిస్తూ సమగ్ర జాబితాను సమర్పించాలని ఆదేశించారు. హియరింగ్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో బీ.ఎల్.ఓల పనితీరును పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఈ.ఆర్.ఓలకు సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బీ.ఎల్.ఓలు సమయ పాలన పాటిస్తూ, ఓటర్లకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులను ఉద్దేశించి పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నియమ, నిబంధనలు తు.చ తప్పకుండా పాటిస్తూ, పక్కాగా ఓటరు జాబితా రూపకల్పన జరిగేలా తోడ్పాటును అందించాలన్నారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా క్రియాశీలక పాత్ర పోషిస్తూ, పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎక్కడైనా పొరపాట్లు, తప్పిదాలను గుర్తిస్తే సంబంధిత అధికారుల దృష్టికి



తేవాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పన బాధ్యత కేవలం అధికార యంత్రాంగం, ఎన్నికల సంఘంది మాత్రమే అని భావించకుండా, అందరూ భాగస్వాములైనప్పుడే నిజమైన పారదర్శక జాబితా రూపొందుతుందని అన్నారు. రాజకీయ పార్టీల తరపున బీ.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో బీ.ఎల్.ఓలతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అదే సమయంలో అనర్హుల పేర్లు తొలగించబడేలా అంకిత భావంతో కృషి చేయాలని, ఈ బాధ్యతను బృహత్తర కార్యంగా భావిస్తూ సమర్థవంతంగా నిర్వర్తించాలని హితవు పలికారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్, బాన్సువాడ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రవీందర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏఈఆర్ఓ లు, సంబంధిత శాఖల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

హుస్నాబాద్ మండల అధ్యక్షుడిగా ఐలయ్య



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ మండల కుమ్మర సంఘం నూతన అధ్యక్షుడిగా నమిలికొండ ఐలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హుస్నాబాద్‌లో సిద్దిపేట జిల్లా కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు తరిగొప్పుల రామచంద్రం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నాగపురి రమేష్, ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంతోష్, యాదగిరి సంపత్, గణేష్, సంపత్, రాములు, శేఖర్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా సముద్రాల సతీష్, కోశాధికారిగా ఇజ్జగిరి అనిల్, ఉపాధ్యక్షుడిగా ఇటీకాల మొండయ్య, గౌరవ అధ్యక్షుడిగా కనుగుల మోహన్, ఉద్యోగ విభాగం అధ్యక్షుడిగా నాంపల్లి సిద్ది రాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీ, కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మర వృత్తి ఐక్యత, కులస్తుల సంక్షేమం, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

సైదాపూర్ మాజీ మండల అధ్యక్షుడిపై ఆరోపణలు

సమగ్ర విచారణకు విజ్ఞప్తి -"బండారి భరత్ కుమార్ వార్డు నెంబర్"

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 4



సైదాపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మండల అధ్యక్షుడికి మండల యూత్ అధ్యక్షులు సంబంధించి అక్రమ వ్యవహారాలు, పైరవీలు, ఆస్తులకు సంబంధించిన అంశాలపై కొన్ని ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఆరోపణలకు సంబంధించి కొన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొంటున్న సంబంధిత వ్యక్తులు, మంత్రి అనుచరులు,ఈ అంశాలపై సమగ్రంగా పరిశీలన జరిపించాలని కోరుతున్నారు. అయితే ప్రస్తుతం వినిపిస్తున్న ఆరోపణలు ఎంతవరకు వాస్తవమన్నది సంబంధిత అధికారుల నిష్పక్షపాత విచారణలోనే తేలాల్సి ఉంది.అలాగే, ఈ వ్యవహారాలకు సంబంధించి ఎవరి ప్రమేయం లేదా అండదండలు ఉన్నాయనే అంశంపై కూడా ఆధారాలతో కూడిన విచారణ జరగాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు ఈ నేపథ్యంలో ఆరోపణలపై సంబంధిత పార్టీ హైకమాండ్‌కు ఫిర్యాదు చేసి, నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.ఇదే అంశంపై అందుబాటులో ఉన్న ఆధారాలు త్వరలో మీడియా ద్వారా మరిన్ని వివరాలను వెల్లడించనున్నట్లు వారు పేర్కొన్నారు.ఇదిలా ఉండగా,ఇంతకాలం ఈ వ్యవహారాలు కొనసాగుతున్నాయంటే సంబంధిత మంత్రి కి సమాచారం ఉందా? ఆయనకు తెలిసే ఈ వ్యవహారాలు కొనసాగుతున్నాయా?" అనే ప్రశ్నలు, అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇందిరమ్మ ఇల్లు, జాబ్ ఇప్పిస్తామని విషయంలో పైరోగులు మండలంలోని మాజీ అధ్యక్షులు ప్రజల్లో వ్యతిరేకత ఉన్నది. అయితేమంత్రికిఈవ్యవహారాలతో సంబంధం ఉందని నిర్ధారించే ఆధారాలు ప్రస్తుతం లేవు. కాబట్టి ఈ అంశంపై కూడా ఊహాగానాలకు తావులేకుండా సంబంధిత అధికారులు వాస్తవాలను స్పష్టంగా వెల్లడించాల్సిన అవసరం ఉంది.ఆరోపణలు నిర్ధారిత వాస్తవాలు కావు. విచారణ పూర్తయి అధికారికంగా వాస్తవాలు వెల్లడయ్యే వరకు వీటిని ఆరోపణలు, అనుమానాలుగానే పరిగణించాలి.వాస్తవాలు వెలుగులోకి రావాలి.. ప్రజల అనుమానాలకు సమాధానాలు రావాలి.

టీయుడబ్ల్యూ జె హెచ్ నారాయణఖేడ్ అధ్యక్షుడిగా అమృతం

ప్రధాన కార్యదర్శిగా పరమేశ్వర్ ఎంపిక

- జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని నాయకుల పిలుపు



నారాయణఖేడ్, అక్టోబర్ 4:

నారాయణఖేడ్ నియోజకవర్గ టి యు డబ్ల్యూ జె హెచ్ (ఖఐజేఎ-143) నూతన అధ్యక్షుడిగా అమృతం, ప్రధాన కార్యదర్శిగా పరమేశ్వర్ ఎన్నికయ్యారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని స్వర్ణకారుల భవనంలో నిర్వహించిన సంస్థ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల సాధనతో పాటు ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన

జర్నలిస్టుల ఆరోగ్య భద్రతపై ఉద్యమం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 4 (మీడియా టుడే):

జర్నలిస్టుల ఆరోగ్య భద్రత, సంక్షేమం విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ దశలవారీగా ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు టీయూడబ్ల్యూజే (హెచ్-143) అధ్యక్షులు సురమోని సత్యనారాయణ , తెంజు అధ్యక్షులు వరికుప్పల అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఆరోగ్య భద్రత, సంక్షేమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా సంఘటితంగా పోరాటం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు.ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 5న సోమవారం ఉదయం 9 గంటలకు ఇబ్రహీంపట్నం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోస్టుకార్డు ఉద్యమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులందరూ ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై తమ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత, సంక్షేమం కోసం చేపడుతున్న ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

23 ఏళ్ల తర్వాత ఒక్కచోటికి పూర్వ విద్యార్థులు

మునిగడపలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం.. గురువులకు ఘన సన్మానం



జగదేవ్ పూర్ :అక్టోబర్ 4,(మీడియా టుడే)

జగదేవ్‌పూర్: మునిగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002--03 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 23 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకోవడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. చిన్ననాటి స్నేహితులను కలుసుకున్న ఆనందంతో పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 2002--03 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులిగిల్ల

బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు 4/మీడియా టుడే:

టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులిగిల్ల బాలయ్య తండ్రి పులిగిల్ల యాదగిరి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లి పులిగిల్ల బాలయ్య కుటుంబాన్ని పరామర్శించారు.యాదగిరి మృతికి సంతాపం వ్యక్తం చేసిన ఎంపీ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఎంపీ వెంట భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ పడిగల ప్రదీప్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అతహర్ ముత్తిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ రాంపల్లి కృష్ణ మరియు ఉప సర్పంచ్ అందే మల్లేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు స్వామి మరియు గంగసానిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని నాగేష్ మరియు ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ అబ్బయ్య రాగుల రవీందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో 36 గంటల వాటర్ కట్ అంతరాయం

పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 04:

హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు (ఖణజెప్రా) ఫేజ్--2లో భాగంగా నాసర్లపల్లి నుంచి గోడకొండ్ల వరకు ఉన్న 2375 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్‌పై దెబ్బతిన్న ఎంఎస్ ఎయిర్ టీస్, వాల్వుల మార్పిడి, అలాగే స్మవర్ పైప్‌లైన్‌లో ఏర్పడిన లీకేజీ నివారణ పనులు చేపట్టనున్నారు.ఈ పనులు తేది: 05.10.2026, సోమవారం ఉదయం 6 గంటల నుంచి తేదీ 06.10.2026 మంగళ వారం సాయంత్రం 6 గంటలకు చేపడతారు. కావున ఈ 36 గంటలు కింద పేర్కొన్న ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పూర్తిగా లేదా పాక్షికంగానూ.. మరికొన్ని ప్రాంతాల్లో లో - ప్రెషర్ తో నీటిసరఫరా జరిగే అవకాశం ఉంది.

అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:

ఆదిబట్ల, కమ్మగూడ, గుర్రంగూడ, బీఎన్ రెడ్డి నగర్, వనస్థలిపురం, ఆటోనగర్, అల్కాపురి, బీరప్పగడ్డ, హబ్సిగూడ, రామంతాపూర్, వెంకట్‌రెడ్డి నగర్, ఉప్పల్, నాచారం, హెచ్ఎంటీ నగర్, తార్నాక, బౌద్ధనగర్, లాలాపేట్ (పాక్షికం), హస్మత్‌పేట్, ప్రకాశ్‌నగర్, మేకలమండి, భోలక్‌పూర్ (పాక్షికం), పద్మారావునగర్, బేగంపేట్, సౌత్ సెంట్రల్ రైల్వే, ఎంఈఎస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, లాలాగూడ, అడ్డగుట్ట, పట్టిగడ్డ, నల్లగుట్ట, గౌతమ్‌నగర్, ఫిరోజ్‌గూడ, బన్సీలాల్‌పేట్, రాంగోపాల్‌పేట్, సీతాఫల్‌మండి, మెట్టుగూడ, వైశాలీనగర్, మీర్‌పేట్, బడంగ్‌పేట్, ఏఆర్‌సీఐ, బాలాపూర్, మైసారం, బార్కాస్, ఎన్‌పీఏ, శంషాబాద్, మధుబన్, ప్రశాసన్‌నగర్ (పాక్షికం).కావున అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

కార్మిక సంఘాల ఎన్నికలు.. రాజకీయ పార్టీలకు కాదు!

నిచ్చెన గుర్తుపై ఓటేసి ఈయూ--టీఎంయూ--ఎన్ఎంయూ జేఏసీ కూటమిని గెలిపించాలి

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్: ఈ నెల 9న జరగనున్న ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఎంప్లాయీస్ యూనియన్--తెలంగాణ మజ్దూర్ యూనియన్--నేషనల్ మజ్దూర్ యూనియన్ జేఏసీ కూటమి అభ్యర్థులను నిచ్చెన గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఈదురు వెంకన్న పిలుపునిచ్చారు. హుస్నాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం తమ కూటమి నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

కార్మిక సంఘాల ఎన్నికలు.. రాజకీయ ఎన్నికలు కావు

ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో రాజకీయ పార్టీల నాయకులు జోక్యం చేసుకోవడం సరికాదని వెంకన్న అన్నారు. కార్మికుల సమస్యలతో సంబంధం లేని రాజకీయ జోక్యంతో యూనియన్ ఎన్నికలు రాజకీయ ఎన్నికలను తలపిస్తున్నాయని విమర్శించారు. కార్మికులు డబ్బు, మద్యం ప్రభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ ఎన్నికలు ప్రభుత్వంపై పోరాటం కాదని, రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎన్నికలు కూడా కావని, కేవలం కార్మిక సంఘాల బలోపేతం కోసం జరుగుతున్న ఎన్నికలని స్పష్టం చేశారు.

కార్మికుల హక్కులు కాలరాస్తున్నారు

గతంలో కార్మికులు సాధించుకున్న హక్కులు, డిమాండ్లు క్రమంగా కనుమరుగవుతున్నాయని వెంకన్న ఆరోపించారు. ఎనిమిది గంటల పని దినాల స్థానంలో కొన్ని సందర్భాల్లో 14 గంటల వరకు విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. యూనియన్ బలహీనపడితే అధికారుల ఇష్టారాజ్యం పెరిగే ప్రమాదం ఉందని, దీనివల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.

విశ్రాంతి లేక అనారోగ్య సమస్యలు

కార్మికులకు సరైన విశ్రాంతి లేకపోవడంతో అనేక మంది అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. విధుల ఒత్తిడి, వేధింపులు తట్టుకోలేక కొంతమంది కార్మికులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, గుండెపోటుతో మృతి చెందిన ఘటనలు కూడా ఉన్నాయని తెలిపారు. కుటుంబ సభ్యులు మరణించిన సమయంలో కూడా సెల్ఫీ ఫోటోలు, ఇతర ఆధారాలు అడుగుతున్నారంటూ అధికారుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

విలీనం కోసం పోరాటం కొనసాగిస్తాం

ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్‌పై



తమ పోరాటం కొనసాగుతుందని వెంకన్న తెలిపారు. నిచ్చెన గుర్తుపై ఓటేసి ఈయూ--టీఎంయూ--ఎన్ఎంయూ జేఏసీ కూటమి అభ్యర్థులను గెలిపిస్తే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మరింత బలంగా పోరాడుతామని అన్నారు. కరీంనగర్ రీజియన్‌లోని ఏడు బస్సు డిపోలలో జరగనున్న ఎన్నికల్లో ప్రతి కార్మికుడు ఐక్యంగా నిలిచి కూటమికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో గెలుపు, ఓటములు ఎవరికి వచ్చినా కార్మికుల ప్రయోజనాల కోసం తమ సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిపో సెక్రెటరీ సుధాకర్ రెడ్డి, టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి ఎంపీ రెడ్డి, ఏవీఆర్ రెడ్డి, ఎన్ఎంయూ సెక్రెటరీ ఎండి మౌలానా, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, గడిపే మల్లేష్ ,డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర ఆర్టీసీ సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నార

బాణం గుర్తుపై ఓటేసి టిడబ్ల్యూయూ అభ్యర్థిని గెలిపించాలి



ఇబ్రహీంపట్నం ,అక్టోబర్ 4(మీడియా టుడే)

టీజీఎస్ఆర్టీసీ యూనియన్ గుర్తింపు ఎన్నికల నేపథ్యంలో హయత్‌నగర్-1, 2 డిపోల్లో టిడబ్ల్యూయూ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న టీఎంయూ ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామరెడ్డి ఆర్టీసీ కార్మికులను ఆప్యాయంగా పలకరిస్తూ, బాణం గుర్తుపై ఓటేసి టిడబ్ల్యూయూ అభ్యర్థి మొగుళ్ల రాజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా అశ్వద్ధామరెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం టిడబ్ల్యూయూకు అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ, డీఏ అమలు చేయడంతో పాటు వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.టిడబ్ల్యూయూ అభ్యర్థి మొగుళ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతానని హామీ ఇచ్చారు. అక్టోబర్ 9న జరిగే ఎన్నికల్లో బాణం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నరసింహారెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డిపో 1, 2 గౌరవ అధ్యక్షుడు చిలుక మధుసూదన్‌రెడ్డి, హయత్‌నగర్-1, 2 డిపోల యూనియన్ నాయకులు, ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం లో పనిచేస్తున్న వంట కార్మికులను రోడ్డున పడేశారు

సెంట్రలైజ్డ్ కిచ్చెన్ విధానం అమలు విషయంలో ముఖ్య మంత్రి మనసు మార్చుకోవాలి.

తొమ్మిది నెలల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 4):

నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా వంట పథకం లో స్వంత డబ్బులు పెట్టుకొని నాన్యమైన వంటలు చేస్తూ విద్యార్థులను స్వంత పిల్లలుగా చూస్తూ భోజనాలు అందిస్తూ వంట బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉన్నా వంటలు చేస్తున్న వంట కార్మికులకు ఇంత వరకు పరిపాలించిన ఒక్క ప్రభుత్వం కూడా వేతనాలు పెంచకపోయినా అన్యాయం చేయలేదు అన్నారు. కానీ ఎన్నికల ముందు వంట కార్మికులకు అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్న మాటలుఅమలుచేయకుండా రాష్ట్రంలో ఉన్న 54200 మంది వంట కార్మికలను రోడ్డున పడేసే విధంగా, అలాగే విద్యార్థులకు కూడా నాణ్యమైన భోజనం అందచేయలేని బ్రాహ్మణ సంస్థ లైన హరేరామ- హరేకృష్ణ వారికి కట్టబెట్టడానికి అల్పాహారం పేరుతోని (సెంట్రలైజ్డ్ కిచ్చెన్), విధానానికి ముఖ్యమంత్రి గారు ఆత్రుతంగా పనిచేయడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అందుకు మంత్రి సీతక్క కూడా సహకారం అందించాలని కోరారు, గత ప్రభుత్వం లో వంట కార్మికుల ధ్వారానే నిర్వహించిన అల్పాహారం పథకానికి సంబందించిన 9 నెలల అల్పాహారం బిల్లులు నేటికీ విడుదల చేయకపోవడం వల్ల కార్మికులు అప్పుల ఊబిలోకి కూరుకుపోయారని అన్నారు, కనుక పాత పెండింగ్ బిల్లులు అన్నీ వెంటనే విడుదల చేయాలని, బిల్లులు వేతనాలు ఏనెలవి ఆనెలలోనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హమీలైన రూ,, 10,000/- వేతనాలు, వంట కార్మికులను తొలగించకుండా జీఓ విడుదల,వంట సరుకులు, గ్యాస్, కోడిగుడ్లు, మొత్తం ప్రభుత్వమే సరఫరా



చేయడం, 12 నలలకు వేతనాలు విడుదల చేయడం, అతిముఖ్యమైన సెంట్రలైజ్డ్ కిచ్చెన్ విధానం విరమించుకొని అల్పాహారం కూడా వంట కార్మికులతోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈసమస్యల పరిష్కారానికి గాను రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

దారి వివాదంపై రైతు ఆవేదన

ఒప్పందం ఉల్లంఘించి బైండవర్ చేసిన కడీలను తొలగించారని ఆరోపణ





ఆలేరు ఆర్సీ,అక్టోబరు 4/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం మధిర సిద్ధాపురానికి చెందిన రైతు ఏనుగు గౌతంరెడ్డి దారి వివాదంపై ఆవేదన వ్యక్తం చేశారు. తన తల్లి ఏనుగు వనజాత పేరున ఉన్న సర్వే నంబర్ 485లోని భూమికి, పక్కనే ఉన్న సర్వే నంబర్ 466 భూమికి మధ్య దారి కోసం ఒప్పందం చేసుకుని రిజిస్ట్రేషన్ ద్వారా మార్గం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. అయితే కొద్దిరోజులకే కడీలను తొలగించారని ఆరోపించారు. సమస్యపై ఉన్నతాధికారులను ఆశ్రయించి న్యాయం చేయాలని భూ యజమాని గౌతమ్ రెడ్డి సెప్టెంబర్ 30వ తేదీన రాత్రి సమయంలో గౌతమ్ రెడ్డి లేని సమయంలో బైండవర్లో వున్న కడిలను రాత్రికి రాత్రి తొలిగించారు. ఈ విషయంపై స్థానిక తహసీల్దార్ కి, ఎస్సైకి ఫిర్యాదు చేయడం జరిగింది. బైండవర్లో వున్న నా కడిలను తొలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఇట్టి భూమి విషయంపై నాదే తప్పు అని ఆరోపణలు చేస్తున్నారు. నిజంగా నాదే తప్పు ఉంటే రాత్రికి రాత్రి కడిలను ఎందుకు తొలిగించారని అన్నారు.

ఎస్సై లక్ష్మీనారాయణ వివరణ:

గౌతమ్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదును తీసుకోని విచారణ చేస్తున్నామనీ ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు. న్యాయం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

తహసీల్దార్ వి.లావణ్య వివరణ:

సిద్ధాపురంలో సర్వే నంబర్లు 465, 466లో బాట వివాదం నడుస్తోందని తెలిపారు. ఇరువర్గాల రైతులు గొడవలు పడవద్దని



వారిని బైండోవర్ చేశామని, అలానే బైండోవర్ స్థలములో కడీలను తొలిగించడం జరిగింది అని గౌతమ్ రెడ్డి ఫిర్యాదు చేశారు. త్వరలోనే ఘటనా స్థలాన్ని పరిశీలించి కడీలను తొలిగించిన వారిపై చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు.



పరామర్శ

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 4:

రాయికల్ పట్టణంలో సీనియర్ గ్రామీణ వైద్యులు తీగుళ్ల మల్లారెడ్డిని ఆదివారం ఆర్ఎంపి పియంపి సంఘం మాజీ మండల అధ్యక్షుడు ఈదుల లక్ష్మణ్‌కుమార్, మాజీ మండల ప్రధానకార్యదర్శి బోగ రాము పరామర్శించారు. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురి కావడంతో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో డాక్టర్ మల్లారెడ్డి చేసిన సేవలు, ఉద్యమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న తీరును... గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఆర్ఎంపి పియంపి సంఘం ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటుందని అన్నారు.

జీవితంపై విరక్తితో యువకుడి బలవన్మరణం

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 4:



జీవితంపై విరక్తితో యువకుడు బలవన్మరణం చెందిన సంఘటన రాయికల్ మండలంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని ధర్మాజీపేట గ్రామానికి చెందిన డాకురి భరత్ (21) పని చేయకుండా ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నాడు. అతని తల్లి లత పని చేయకుంటే ఇల్లు గడవటం కష్టం అవుతుందని మందలించింది. ఇట్టి విషయం మనసులో పెట్టుకొని జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఇంటి లోపల గల వాసంకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొన్నాడు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలు



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 4:

రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపెల్లి రవీందర్ రావు, వాసం రాజేందర్ మాట్లాడుతూ ఆయన చూపిన సేవా మార్గం, విలువలు, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు కోల శ్రీనివాస్, సూదవేణి మురళి, బొద్దుల శివ, మోర హన్మాండ్లు, కొత్తపెల్లి గోపాల్ , బాపురపు నర్సయ్య, కటకం రాజేశం, ఆడెపు లక్ష్మీనారాయణ, మరిపెల్లి శ్రీనివాస్, గుజ్జుల మోహన్ రెడ్డి, లింగన్న, మహేందర్ బాబు, గట్టుపెల్లి నరేష్, కటకం రాజేశం, కొట్టూరి రవీందర్, పడిగేల నరసింహ, కాసవేని రాజేష్, మ్యాకల కాంతారావు, జలపతి తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా అధ్యక్షుడికి సన్మానం



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 4:

రాయికల్ పట్టణంలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాయికల్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డిని ప్రైస్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షుడు చింతకుంట సాయికుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి, విద్యాభివృద్ధికి ట్రస్మా ప్రతినిధులు కృషి చేయాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షుడు సింగని శ్యాంసుందర్, సహ కార్యదర్శి తిరుమల శంకర్, కార్యవర్గ సభ్యులు తీగుళ్ల గోపి, ఓరుగంటి భీమరాజు, కళ్లెం శ్రీనివాస్, సభ్యులు అనుపురం లింబాద్రి, వాసం లింబాద్రి, ఎనుగంటి రాజు, వట్టిమల్ల గంగాధర్, మహమ్మద్ షాకీర్, గట్టుపెల్లి నరేష్, మొగిలిపాక మహేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసి చైర్మెన్ గా రవీందర్ రావు

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 4:




రాయికల్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గా కొండపెల్లి రవీందర్ రావును నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. 18 మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో వైస్ చైర్మన్ గా గుజ్జుల మోహన్ రెడ్డి, సభ్యులుగా మారంపల్లి స్నేహ, మాలోత్ గంగాధర్, గొల్లపల్లి నరేష్, కొత్తకొండ పెద్ద లింగం, సురకంటి రాజరెడ్డి, గడ్డం దీవక్ రెడ్డి, ముద్దసాని రాజమౌళి, అంతడుపుల లక్ష్మణ్, సామల్ల వేణు, అరె శ్రీనివాస్, కూరగాయల రవికుమార్, యండి.ఇక్బాల్ లను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ అందరి సహకారంతో మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కంపసాగర్: అక్టోబర్ 4

మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)



గ్రామ పంచాయతీ కార్మికుడు మైనం పెంటయ్య పార్థివదేహానికి గ్రామ సర్పంచ్ కొండ రమాదేవి భాస్కర్ నివాళులర్పించారు. అనంతరం పెంటయ్య కుటుంబానికి గ్రామ పంచాయతీ తరపున రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, నల్గొండ జిల్లా కార్మికుల మాజీ అధ్యక్షుడు పొలే సాంబయ్య, కార్మికులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పద్మశాలి భవన్‌లో వైభవంగా 'పద్మశాలి ఇంజనీర్స్ డే'

అన్ని రంగాల్లో పద్మశాలీలు రాణించాలి: ఎమ్మెల్సీ ఎల్. రమణ పిలుపు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 4

హైదరాబాద్,నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో అఖిల భారత పద్మశాలి ఇంజనీర్స్ విభాగ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పుట్ట పాండురంగయ్య అధ్యక్షతన 'పద్మశాలి ఇంజనీర్స్ డే' వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) ఎల్. రమణ మాట్లాడుతూ... పద్మశాలీలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా మరియు విద్య, ఉద్యోగ రంగాల్లో రాణించి సమాజంలో అగ్రగామిగా నిలవాలని పిలుపునిచ్చారు. భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను ఇంజనీర్లు మార్గదర్శకంగా తీసుకుని దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. సమాజంలో మహిళల పాత్ర కీలకమని, చట్టసభలతో పాటు అన్ని రంగాల్లో వారికి 33 శాతం రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు, యువత కోసం ఉచిత కెరీర్ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, విదేశీ విద్యపై కౌన్సెలింగ్, మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన యువతకు పురస్కారాలు అందజేయడమే కాకుండా, పలు ఉద్యోగ ఖాళీల కోసం రెజ్యూమ్‌లను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, నాయకులు మసున మోహన్ నారాయణ, చిలుకూరి చంద్రమౌళి, చింతకింది విజయ ప్రసాద్, కస్తూరి శ్రీనివాసులు, వనం దుష్యంతల, వడ్నాల శ్రీహరి, కొక్కుల దేవేందర్, గుంటక రూపా, పోరండ్ల శారద సునీత, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్లో చిత్ర వర్ణం ఫిల్మ్ స్టూడియో ప్రారంభం

రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల ఆత్మీయ సమ్మేళనం



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 04 :

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఖాదర్గూడ పరిసరాల్లో చిత్రవర్ణం ఫిలిం స్టూడియో ఆదివారం రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘ స్టేట్ ఫౌండర్ వెంకట్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మానకొండూరు సిఐ శ్రీలత మాట్లాడుతూ కరీంనగర్లో చిత్ర వర్ణం ఫిలిం స్టూడియో ప్రారంభించడం సంతోషకరమైన విషయమని కరీంనగర్ చుట్టుపక్కల కళాకారులకు ఈ స్టూడియో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు . స్టూడియో చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పటిష్ట మైన భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు. ఫోటో వీడియో గ్రాఫర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సందర్భానికి తగినట్టుగా చిత్రీకరించిన దృశ్యం ఎన్నో రకాల భావాలను తెలియజేస్తుందని, ఇది ఒక ఫోటో వీడియో గ్రాఫర్ కే సాధ్యమని కొనియాడారు. సందర్భాన్ని బట్టి ఫోటోగ్రాఫర్లకు తగిన సెట్టింగ్స్ ఏర్పాటు చేసి దృశ్య చిత్రీకరణకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని స్టూడియో ప్రోప్రైటర్లు గంగ నరసయ్య, లింబాద్రి, దయానంద లకు సూచించారు. మరొక అతిథి విలేజ్ షార్ట్ ఫిలిం నటుడు రాదండి సదయ్య పాల్గొని కార్యక్రమానికి మరింత జోష్ తెప్పించారు. కార్యక్రమ నిర్వాహకులు సంఘ సభ్యులకు శాలువా కప్పి మెమెంటో తో సత్కరించారు. ఆత్మీయ సమ్మేళనం అధ్యక్షుడు లింగమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి, రాష్ట్ర ముఖ్య సలహాదారు కేదార్ రెడ్డి, సౌత్ ఇండియా అసోసియేషన్ ప్రతినిధి పూజా ల్యాబ్ రాజేష్ రెడ్డి, మాన కొండూరు సర్పంచ్ అక్షయ శ్రీనివాస్ , అధిక సంఖ్యలో ఫోటో వీడియో గ్రాఫర్లు కుటుంబ సభ్యులతో పాల్గొని బతుకమ్మ మరియు వివిధ రకాల గేమ్స్ లో పాల్గొని సంతోషంగా గడిపారు. ఆటల్లో పాల్గొన్న వారికి నిర్వాహకులు బహుమతులు ప్రధానం చేశారు.

రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ సర్కార్ ఇండియా కూటమి నేతల ధ్వజం

సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను అరెస్టు చేయాలి ఇండియా కూటమి డిమాండ్

ఓట్ల తొలగింపుపై గజ్వేల్ లో ఇండియా కూటమి నేతల ఫైర్

గజ్వేల్ అక్టోబర్ 04మీడియా టూ డే

ఎస్.ఐ.ఆర్ పేరుతో ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే అరెస్టు చేయాలని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్ లో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్షా రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల వెంకట్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా ఎన్నికల సంఘం పని చేస్తోందని ఆరోపించారు. నిష్పక్షపాతంగా పని చేయాల్సిన ఈసీ ఆర్ఎస్ఎస్ బీజేపీకి కీలుబొమ్మగా మారిందని విమర్శించారు. ప్రధాని మోడీ, అమిత్ షా కనుసన్నల్లో సీఈసీ జ్ఞానేష్ కుమార్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ వ్యతిరేక దళిత, మైనార్టీ క్రిస్టియన్ యువత ఓట్లను తొలగించి అనుకూల ఓట్లను చేరుస్తున్నారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్పందించని పక్షంలో ఆందోళన బాట పడతామని ఈ నెల 6న చలో కలెక్టరేట్ 8న లోక్ భవన్ ముట్టడి నవంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు.



మాదాపూర్‌లోని 'లక్కీ రెస్టారెంట్'కు సంబంధించిన వ్యవహారంకు సంబంధించి ఎస్‌హెచ్‌ఓ SHO - మాదాపూర్ వివరణ

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 04:

మాదాపూర్‌లోని పిల్లర్ నంబర్ 1723 సమీపంలో 'లక్కీ మల్టీ-క్యూసిన్ రెస్టారెంట్'ను నిర్వహిస్తున్న మహమ్మద్ మన్సూర్ ఆ స్థలాన్ని రవి, హరి మరియు ఇతరుల నుండి లీజుకు తీసుకున్నారు.గత కొన్ని నెలలుగా మన్సూర్ అద్దె చెల్లించడం లేదని తెలిసింది. అద్దె చెల్లింపు మరియు ఆ ప్రాంగణ వినియోగానికి సంబంధించి యజమాని-అద్దెదారు మధ్య ఉన్న వివాదమే దీనికి ప్రధాన కారణం.అద్దె వివాదం కారణంగా, రవి, హరి మరియు ఇతరులు రెస్టారెంట్‌కు వెళ్లే దారిని (అప్రోచ్ రోడ్) ధ్వంసం చేశారని మరియు అక్కడికి వెళ్లే మార్గానికి అడ్డుపడ్డారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది మరియు విచారణ జరుగుతోంది. 03.10.2026న అర్ధరాత్రి దాటిన తర్వాత (సుమారు 00:10 గంటలకు), మాదాపూర్ పెట్రోలింగ్ వాహనం ఇండియన్ పెట్రోల్ పంప్ సమీపంలో రాత్రిపూట గస్తీ నిర్వహిస్తుండగా, మహమ్మద్ మన్సూర్ తన భార్య మరియు మరికొందరితో కలిసి రోడ్డుపైకి వచ్చి పోలీసు వాహనానికి అడ్డుపడ్డారు. వారు రోడ్డుపైనే కూర్చోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడమే కాకుండా ప్రజలకు అసౌకర్యం కలిగింది. అంతేకాకుండా, విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందికి కూడా వారు అడ్డుతగిలారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి మహమ్మద్ మన్సూర్ మరియు ఇతరులపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ వ్యవహారంపై విచారణ జరుగుతోంది మరియు చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయి.తనిఖీ సమయంలో ఆహార భద్రత మరియు పరిశుభ్రతకు సంబంధించిన లోపాలు గుర్తించబడినందున, 26.09.2026న 'లక్కీ రెస్టారెంట్' యొక్క ఖీూూూ× లైసెన్స్‌ను
నిలిపివేసినట్లు కూడా తెలిసింది.

కేసీఆర్ తిరిగి సీఎం కావాలని మంథని నుంచి ఎర్రవెల్లి వరకు పాదయాత్ర

కేసీఆర్ కోసం 5 రోజుల పాదయాత్ర ఎర్రవల్లిలో కేసీఆర్ తో భేటీ

గజ్వేల్ అక్టోబర్ 04మీడియా టూ డే



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ముగ్గురు యువకులు మంథని నుంచి ఎర్రవెల్లి వరకు ఐదు రోజుల పాటు పాదయాత్ర చేశారు.బూర్ల వెంకటేష్ కొండ వెంకటేష్ మంథని బెన్నిపాల్ ఆదివారం ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి చేరుకుని ఆయనను కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి గాడిలో పడిందని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పని చేస్తోందని ప్రజలు గ్రహించారని, పాదయాత్ర సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన స్పందనను కేసీఆర్ కు వివరించారు.కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయామని ప్రజలు గ్రహించారని రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ నే తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం ఖాయమని పేర్కొన్నారు.మంథని నుంచి పాదయాత్ర చేసి వచ్చిన యువ కార్యకర్తలను కేసీఆర్ సాదరంగా ఆహ్వానించి వారితో కాసేపు ముచ్చటించి తనపై చూపిన అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు.

పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్న కోహెన్స్ సేవలు అభినందనీయం

డీఎస్పీ ప్రసన్న కుమార్

సూర్యాపేట, అక్టోబర్ 04. మీడియా టుడే :

కోహెన్స్ లైఫ్ సెన్సెస్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్ లో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లలేని ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు కోహెన్స్ లైఫ్ సెన్సెస్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.శిబిరంలో బీపీ, షుగర్, గుండె సంబంధిత పరీక్షలు, మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు, ఇతర ఆరోగ్య సమస్యలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ 5వ వార్డ్ కౌన్సిలర్ విజయ నాయక్,6వ వార్డు ఇ కౌన్సిలర్ లింగ నాయ, శ్రీహాన్ హాస్పిటల్ డాక్టర్ గిరిధర్ రెడ్డి, విజిత రెడ్డి, అర్థో వెంకటేష్, కోహెన్స్ లైఫ్ సెన్సెస్ యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఖగోమాతకు నివాళిగా అన్నదానం

సర్పంచ్ మాడ్రాజు వెంకన్న సేవాభావంపై పలువురి ప్రశంసలు

ఖానాపూర్ మండలం అక్టోబర్ 04,మీడియా టుడే.

గోమాత పట్ల తనకున్న భక్తి, ప్రేమను చాటుతూ ధర్మరావుపేట గ్రామ సర్పంచ్ మాడ్రాజు వెంకన్న చేపట్టిన కార్యక్రమం గ్రామస్తుల ప్రశంసలు అందుకుంది. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం ధర్మరావుపేట గ్రామంలోని శివరామ క్షేత్రంలో గోమాత ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. శివరామ క్షేత్రంలో భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలతో ముడిపడి ఉన్న గోమాత మృతి చెందడంతో గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో గోమాతకు నివాళిగా ఆదివారం మూడో రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడ్రాజు వెంకన్న ప్రత్యేక చొరవ తీసుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుండారు. ఉప సర్పంచ్ కొనుకటి రాజు, ధరం సోత్ బాలు, బోడ బాలు తదితరుల సహకారంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మూడో రోజు కార్యక్రమంలో భాగంగా గోమాతకు నివాళులు అర్పించి, ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, భక్తులు, కార్యక్రమానికి హాజరైన వారికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు గోమాతకు నివాళులు అర్పిస్తూ, ఆమెతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.-గోమాతపై ప్రత్యేక అభిమానం-సర్పంచ్ మాడ్రాజు వెంకన్న గోమాత మృతి విషయం తెలిసిన వెంటనే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు, మూడో రోజు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు రావడం గ్రామస్తుల దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా గ్రామంలో ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించే సర్పంచ్.. ఈ సందర్భంలో మూగజీవి మృతిపట్ల కూడా స్పందించి కార్యక్రమాన్ని నిర్వహించడం ఆయన సేవాభావాన్ని చాటుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు .గోమాతను హిందూ సంప్రదాయంలో పూజ్యభావంతో చూస్తారని, అలాంటి గోమాత మృతి చెందిన సమయంలో సంప్రదాయబద్ధంగా మూడో రోజు కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదానం చేయడం అభినందనీయమని పలువురు అన్నారు. గోమాతపై సర్పంచ్ వెంకన్న చూపించిన ప్రేమ, భక్తి, ఆప్యాయత తనలోని మానవత్వాన్ని ప్రతిబింబిస్తోందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. -గ్రామస్తుల ప్రశంసలుసర్పంచ్ మాడ్రాజు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సర్పంచ్ వెంకన్నను అభినందించారు. ప్రజా సేవలో భాగంగా గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూనే, మూగజీవుల పట్ల కూడా ప్రేమ, ఆప్యాయత చూపించడం మంచి విషయమని అన్నారు.గోమాత మృతి అనంతరం మూడో రోజు కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదానం చేయడం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మికతతో పాటు మానవత్వాన్ని చాటారని పలువురు పేర్కొన్నారు. గోమాతకు నివాళులు అర్పించి, అనంతరం అన్నదానం చేయడం ద్వారా కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ సత్కరించినట్లయిందని అన్నారు. -సేవాభావానికి నిదర్శనం-సర్పంచ్ మాడ్రాజు వెంకన్న చొరవతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గోమాత పట్ల ఆయనకున్న భక్తి, ప్రేమను గ్రామస్తులు ప్రత్యేకంగా ప్రశంసించారు. పదవిలో ఉన్న వ్యక్తి ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు గ్రామంలోని ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనడం అభినందనీయమని పలువురు అన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గోమాత మృతి తమను కలచివేసిందని, అలాంటి సమయంలో సర్పంచ్ వెంకన్న ముందుకు వచ్చి మూడో రోజు కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. గోమాత పట్ల ఆయన చూపించిన గౌరవం, ప్రేమను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని తెలిపారు.-ఘనంగా అన్నదాన కార్యక్రమం-ధర్మరావుపేట శివరామ క్షేత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోమాతకు నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పలువురు పాల్గొని భోజనం స్వీకరించారు.మొత్తంగా గోమాత మృతికి సంతాపంగా నిర్వహించిన మూడో రోజు కార్యక్రమం ద్వారా సర్పంచ్ మాడ్రాజు వెంకన్న తన సేవాభావాన్ని చాటుకున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజా సేవతో పాటు మూగజీవుల పట్ల ప్రేమ, కరుణ చూపడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ మాడ్రాజు వెంకన్నపై గ్రామస్తులు, భక్తులు ప్రశంసలు కురిపించారు.

మేడిపండు చందంగా

చిత్రపరిశ్రమ !

హైదరాబాద్ :



చిత్ర పరిశ్రమ..అది దేశంలో ఏభాషలో అయినా కావచ్చు..ఆడవాళ్లను లొంగదీసుకోకుండా నడిచిన దాఖలాలు లేవు. చిత్రపరిశ్రమలోకి ఉత్సాహంగా వచ్చిన మగువలను మృగాళ్లు ...వదలడం లేదు. అక్కడ విలువలు మృగ్యం. మగ పెత్తనమే ఎక్కువ. ఆడవాళ్లంటే నీచాతినీచంగా వ్యవహరిస్తున్న ఘటనలు ఎన్నో చూశాం. ఓ రకంగా సమాజంలో మగసామ్రాజ్యం ఎక్కడైనా ఉందంటే అది చిత్ర పరిశ్రమ అని చెప్పక తప్పదు. ఇలీవల మాలీవుడ్ అంటే..మళయాలంలో కాస్ట్‌కౌచింగ్ దుమారం రేపింది. కేరళలో జస్టిస్ హేమ కమిటీ నివేదిక తర్వాత ఒక్కసారిగా అగ్నిపర్వతం బద్దలయ్యింది. అక్కడ జరుగుతున్న దారుణాలు బయటపడ్డాయి. నీతి వాక్యాలు వల్లచించే వారి బండారం బయటపడింది. అమ్మ కమిటీకి మోహన్ లాల్ రాజీనామా చేశారు. వాడుకోవడం ...వదిలేయడం చిత్రపరిశ్రమలో షరామూమూలు అన్న ప్రచారం ఉండనే ఉంది. ఈ క్రమంలో వివిధ సినీ కమిటీల బాధ్యులు లైంగిక వేధింపుల, దాడుల ఆరోపణలని ఎదుర్కొని రాజీనామా చేశారు. కొంతమందిపై కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఆ చిత్ర పరిశ్రమలోని స్త్రీల పని పరిస్థితులు బాగుచెయ్యటానికి అనేక కొత్త సూచనలు చేస్తున్నారు. ప్రభుత్వం విధిలేని పరిస్థితిలో కార్యాచరణకు పూనుకుంది. ఇదే క్రమంలో నటీమణులు ఒక్కొక్కరుగా తమకు జరిగిన అనుభవాలను, బాధలను బయటపెడుతున్నారు. నిజానికి ఆడవాళ్లు ధైర్యం చేసి చిత్రపరిశ్రమలోకి రాకుంటే...విర్రవీగుతున్న మగాళ్లు ఏమవుతారు. ఆడవేశాలు కూడా వారే వేసుకుంటారా అన్నది ఆలోచన చేయాలి. స్త్రీలు భీష్మించుకుని చిత్రరంగంలోకి రాకుంటే ..డ్రామా కంపెనీల్లాగా చిత్రపరిశరమ దుర్గతిని ఎదుర్కోక తప్పదు. నీతి వాక్యాలు వల్లిచే హీరోలు, నిర్మాతలు, దర్శకులు దీనిపై ఆలోచన చేయాలి. చిత్రపరిశ్రమను ఆదర్శం గా నిలపడానికి కృషి చేయాలి. పని స్థలాల్లో స్త్రీల లైంగిక వేధింపుల గురించి తెలుగు సమాజాల్లో జరుగుతున్న చర్చ దేశంలో ఇతర చోట్ల జరుగుతున్న చర్చలకి పూర్తి వ్యతిరేకంగా ఉంది. బెంగాల్‌లో ఆర్‌జి కార్ ఆస్పత్రిలో జరిగిన ఘటన తర్వాత ఆ రాష్ట్రంలో హింసా సంస్కృతి గురించే కాకుండా, పని స్థలాల్లో లైంగిక వేధింపులు, దాడుల్ని సమర్థించే సంస్కృతి గురించి అందరూ మాట్లాడుతున్నారు. వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని ఎంతోమంది వాదిస్తున్నారు. అయితే ఎన్ని ఘటనలు జరుగుతున్న..కుక్కతోక వంకర అన్న చందంగా మన దగ్గర మాత్రం ఇలాంటి చర్చలు జరగటం లేదు. పరిశ్రమలో ఆడవాళ్ళ పని పరిస్థితుల గురించి అస్సలు ఎవ్వరూ మాట్లాడటంట్లేదు. వారిని తోటివారుగా గౌరవించడం లేదు. ఇలా తమిళనాడు, బాలీవుడ్, ఒక్కటేమిటి అన్ని భాషల్లోనూ చిత్రపరిశ్రమలోకి రావాలనుకున్న...వచ్చిన మహిళలు వివక్షను, వేధింపులను ఎదుర్కొంటున్నారు. నిజానికి పనిప్రదేశాల్లో అన్ని చోట్లా ఇదే దుస్థితి ఉంది. కాకపోతే చిత్రపరిశ్రమలో కాస్తా ఎక్కువగా ఉంటుందని చర్చించుకోవాల్సి వస్తోంది. తెలుగు సినిమా పరిశ్రమలో పేరున్న డాన్స్ మాస్టర్ జానీ మీద అతని అసిస్టెంట్ దాఖలు చేసిన లైంగిక వేధింపులు, దాడికి సంబంధించిన ఫిర్యాదు గురించిన చర్చ ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో వందలాది మందిని కదిలించింది. అయ్యో జానీ మాస్టార్ అంటూ నీతులు వల్లిస్తున్నారు. ఆ అమ్మాయి సొంతంగా బతుకీడుద్దామనుకుంటున్న తరుణంలో కూడా వేధింపులకు పాల్పడ్డ జానీ తీరును ఖచ్చితంగా ఎండగట్టాల్సిందే. ఆమె ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడే ..ఎందుకు ఫిర్యాదు చేసింది..ఇన్నాళ్లూ ఇష్టంతోనే అతడితో ఉంది కదా? ఆమెను ఎవరు వాడుకుంటున్నారు. అతని పట్ల అసూయతోనే ఈ ఫిర్యాదు చేయించారు అంటూ నస పెడుతున్న వారు నిజాలు ఆలోచన చేయాలి. ఇటువంటి వాదనలతో నిజాలను పక్కదారి పట్టించలేరు. సోషల్ మీడియా ఇదే వాస్తవమన్న అభిప్రాయాన్ని కలుగచేస్తోంది. తెలుగు సినిమా పెద్దలు కూడా నేరం రుజువయితేనే అతని మీద చర్యలు తీసుకోవాలి అంటూ ఆయనకి పరోక్షంగా మద్దతు కూడగడుతున్నారు. జానీ మాస్టర్ అలా చేయడని కొందరు వంతపాడుతున్నారు. ఎవరు ఎలాంటి వారన్నది ఇలా ఆరోపణలు యటకు వచ్చినప్పుడే కదా తెలిసేది. 2018లో శ్రీరెడ్డి, ఇతర కళాకారులు తెలుగు సినీ పరిశ్రమలోని పురుషాధిపత్య సంస్కృతినీ, లైంగిక దాడినీ తమ నిరసనల ద్వారా అందరి ముందుకీ తెచ్చారు. అప్పుడు ఆమెను వెక్కిరించినవారు, ఈసడించుకున్న వారే ఎక్కువ. డ్రగ్స్‌తో పట్టుబడ్డప్పుడు కూడా ఇలాగే వాదిస్తున్నారు. కానీ నిజాలను ఒపపుకోరు. తమకంటూ ఓ ప్రపంచాన్ని సృష్టించుకుని బతుకుతున్నారు. దాని జోలకి ఎవరూ రావద్దని వారు కోరుకుంటున్నారు. ప్రస్తుతం సినీ పరిశ్రమలో ఉన్న పరిస్థితి ప్రకారం కొత్తవాళ్ళకి పని చేసే అవకాశం రావాలన్నా, లేక అసోసియేషన్ కార్డు పొందాలన్నా కోఆర్డినేటర్లపైనా, పైనున్న మగ మాస్టార్లపైనా ఆధార పడాలి. వారికి లొంగి ఉంటేనే అసలు పనిచేసే అవకాశాలు వస్తాయి. పరిశ్రమ వారి మాటే వింటుంది. అందుకే జానీమాస్టర్ లాంటి వారు దీనిని అలుసుగా తీసుకుని లొంగగదీసుకుంటున్నారని అర్థం అవుతోంది.తనకంటే 20ఏళ్ళు చిన్నదైన అమ్మాయి, అదీ మైనారిటీ తీరని వయసులో ఉన్న అమ్మాయి పట్ల ఓ మాస్టర్ వ్యవహరించిన తీరుపైన చర్చించాలి. పరిశ్రమలో నిలబడడానికి వచ్చిన జూనియర్‌ను ప్రోత్సహించాల్సింది పోయి..బ్లాక్‌మెయిల్ చేసి కామవాంఛ తీర్చుకునే దగుల్బాజీలను ఎండగట్టాల్సిందే. సినిమా పరిశ్రమలో అత్యధిక శాతం తనకి మద్దతు ఇవ్వదని, వ్యతిరేకంగా మాట్లాడతారని తెలిసి కూడా ఆమె ఫిర్యాదుకు వచ్చిందంటే జానీ మాస్టర్ ఆమెను ఎంత తీవ్రంగా నియంత్రిస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఆమెతో పాటు పని చేసే డాన్సర్లు, ఇతర సంఘాల్లో ఉండే అనేక మంది స్త్రీలు, ఇంకా చెప్పాలంటే పరిశ్రమలో దాదాపు అందరు స్త్రీలు కూడా ఇటువంటి పరిస్థితిలోనే ఉన్నారని మనం అనుకోవచ్చు. వాళ్ళు చెయ్యలేని ధైర్యం ఆమె చేసినందుకు అభినందించాలి. మాలీవుడ్ లాగా టాలీవుడ్‌లోనూ జస్టిస్ హేమ కమిటీ లాంటిది రావాలేమో. అలాంటి పరిస్థితి తెచ్చుకునే దాకా తెలుగు పరిశ్రమ రాకుండా ఉంటే మంచిది. పరిశ్రమలో ఉన్న సినీ దిగ్గజాలు ఈ దుస్థితిపై చర్చించాలి. పరిశ్రమ గౌరవాన్ని కాపాడాలి. తమకు చెడ్డపేరు రాకుండా చూసుకోవాలి. నిజానికి చెప్పాలంటే ఇలాంటి దుస్థితి అన్ని పరిశ్రమల్లో ఉంది. ఎక్కడ ఉన్నా దానిని ఎదరించాల్సిందే. నిలదీయాల్సిందే. సమర్థించే వారిని నిగ్గదీయాల్సిందే. అప్పుడే భయం అన్నది పుట్టుకుని వస్తుంది.

డీలిమిటేషన్ అన్యాయాలపై
చర్చ మొదలవ్వాలి !

హైదరాబాద్ :



దేశ జనాభాకు అనుగుణంగా పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు ఎప్పుడో పెరగాల్సి ఉంది. కానీ ఈ సీట్లు పెరగడం లేదు. సరికదా కేంద్రంలో పాలన చేసిన పార్టీలన్నీ కాలయాపన చేస్తూ వచ్చాయి. సీట్లు పెరిగితే తమకు ఎక్కడ ముప్పు వస్తుందో అన్న ఆలోచనలో పాలక పార్టీలు ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజన కత్తి మీద సాములాంటిది. ఇది ఎన్నో కీలక రాజకీయ పరిణామాలకు దారి తీసే అవకాశం ఉంది. దీనికితోడు జనాభా కూడా పాపం పెరిగినట్లు పెరుగుతోంది. జనాభా కంట్రోల్ చేయడంలో కొన్ని రాష్ట్రాలు బాగా కృషి చేస్తుంటే..బీహార్, బెంగాల్ వంటి రాష్ట్రాలు అస్సలు పట్టించుకోవడం లేదు. అంతెందుకు గణాంకాల ప్రకారం ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ పట్టించుకోలేదు. దక్షిణాదిలో జనాభా నియంత్రణ కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. ఈ క్రమంలో అక్కడ డీలిమిటేషన్ జరిగితే అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని ఇతర రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జనాభా నియంత్రణలో కృషి చేస్తున్న తమకు అన్యాయం జరిగేలా ఉందని ఇటీవల తెలంగాణ మంత్రి కెటిఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాకుండా దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల పంపిణీలో అన్యాయం జరుగుతుందని కూడా అన్నారు. నిజంగానే ఇది ఆలోచించాల్సిన విషయం. కేరళ లాంటి రాష్ట్రాలు అక్షరాస్యత,జనాభా నియంత్రణలో ముందున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే దేశ జనాభా 140 కోట్లకు చేరినందున వారికి పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహించే వారి సంఖ్య కూడా పెరగాలని కోరుకుంటున్నారు. అందుకే జనాభా ప్రాతిపదికన విభజించి 846 నియోజకవర్గాలు చేయాలన్న ఆలోచన ఉంది. అలా చేస్తే.. ఒక్క యూపీకే 143 లోక్ సభ సీట్లు వస్తాయి. మొత్తం దక్షిణాదికి 160 వరకూలోక్ సభ సీట్లు ఉంటాయి. అంటే... మొత్తం దక్షిణాది అంతాకూడా యూపీతో పోటీపడదన్న మాట. దీంతో పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాబల్యం తగ్గిపోవడం ఖాయం అన్న ఆందోళన మరోవైపు వెన్నాడుతోంది. అందుకే దక్షిణాది రాష్ట్రాలు నియోజకవర్గాల పునర్వి భజనకు జనాభాను ప్రాతిపదికగా తీసుకోకూడదని డిమాండ్ చేస్తున్నాయి. దేశంలో జనాభాను నియంత్రిం చడంలోనే కాకుండా మానవ అభివృద్ధి సూచికల్లో కూడా దక్షిణాది రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. జనాభా లెక్కల ఆధారంగా చేసే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కత్తి దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతోంది. మహిళా రిజర్వేషన్‌బిల్లు ఆమోదించిన తరువాత జరిగే తొలి జనగణన తరువాత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి.. మహిళా రిజర్వేషన్‌లను అమలు జరుపుతామని లోక్‌సభలో కేంద్రం ప్రకటించింది. దీంతో.. మళ్లీ నియోజక వర్గాల పునర్విభజన అంశం తెరమీదకు వచ్చింది. జనాభానే ప్రాతిపదికగా తీసుకుంటే దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్య తగ్గే ప్రమాదం ఉందని ఇప్పటికే అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రస్తుత ఎంపీ స్థానాలకు 1971 నాటి జనగణన ప్రాతిపదిక. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలకు ప్రస్తుతం 129 లోక్‌సభ స్థానాలున్నాయి. జనాభా లెక్కలు తీసిన తర్వాత పునర్విభజనలో వీటి సంఖ్య 103కు పడిపోతుంది. ఉత్తరాదిలోని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్ రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాల సంఖ్య పెరుగుతుంది. ప్రస్తుతం ఈ నాలుగు రాష్ట్రాల్లోని లోక్‌సభ స్థానాల సంఖ్య 174 కాగా పునర్విభజనతో వీటి సంఖ్య ఏకంగా 204 స్థానాలకు చేరుకుంటుంది. పశ్చిమబెంగాల్, ఒడిషా కూడా భారీగా నష్టపోతాయి. ప్రసుతం ఈ రెండు రాష్ట్రాలకు కలిపి 42 లోక్‌సభ స్థానాలుంటే.. కొత్తగా జరిగే పునర్విభజన తరువాత వాటి సంఖ్య 34కు పడిపోయే అవకాశం ఉంది. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు జరిపినందుకు దక్షిణాది రాష్ట్రాలు దారుణంగా నష్టపోతుండగా.. జనాభా నియంత్రణలో పూర్తిగా విఫల మై.. జనభా విస్ఫోటంతో నానా అవస్థలు పడుతున్న ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం లబ్ధి పొందడం దారుణం కాకా మరోటి కాదు. ఇదే విషయాన్ని కెటిఆర్ లెక్కలతో సహా విరించి..జరుగబోతున్న నష్టాన్ని ప్రజల ముందుంచారు. దక్షిణాది రాష్ట్రాల నేతలు కూడా ఇదే విషయంపై మండిపడుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజనకు కేవలం జనాభాను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకూడదని ఈ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ కూడా ఇదే తరహా అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకే నియోజకవర్గాల పునర్విభజ నలో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లదని హామీ ఇవ్వాలంటూ తమిళనాడు సిఎం స్టాలిన్ ప్రధాని మోడీని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల బిల్లును తీసుకు వచ్చిన సందర్భంగా నియోజకవర్గాల పునర్విభజన తరవాత అమలు చేయడం అని అందులో షరతు పెట్టింది. దీంతో ఈ నియోజకవర్గాల పునర్విభజన తెరపైకి వచ్చింది. ఇదే జరిగితే దక్షిణాది పరిస్థితి ఏమిటన్నదానిపై చర్చలు ప్రారంభమయ్యాయి. దేశంలో జనాభా పెరిగిపోతోందని జనాభా నియంత్రణను మన ప్రభుత్వాలు చేపట్టాయి. జనాభాను నియంత్రించిన వారికి ప్రోత్సాహకాలు ప్రకటించారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు మెరుగ్గా ఉన్నాయి. ప్రజలు చిన్న కుటుంబాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఫలితంగా దక్షిణాదిలో జనాభా పెరుగుదల నిష్పత్తి తగ్గింది. అభివృద్ధిలో ముందుకు వెళ్లింది. కానీ ఉత్తరాదిలో జనాభా పెరుగుదల నిష్పత్తి తగ్గలేదు... అక్కడి ప్రజలు జనాభా నియంత్రణ పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు జనాభా ప్రకారం డీలిమిటేషన్ జరిగితే.. నష్టపోయేది దక్షిణాది. లాభపడేది ఉత్తరాది. ఈ అన్యాయన్ని ఎలా సరిచేస్తారన్నదే ఇప్పుడు దేశం ముందున్న ప్రశ్న.

పరస్పర విమర్శలకే నేతల ప్రాధాన్యం

హైదరాబాద్ :

ఎన్నికల్లో అన్ని అంశాలు పక్కకు పోతున్నాయి. దూషణల పర్వం విపరీతంగా ముందుకు పోతోంది. ఎంత ఎక్కువగా దూషిస్తే అంతగా పాపులారిటీ అన్న పంథాలో పార్టీలు, వాటి నేతలుముందుకు సాగుతున్నారు. రాజకీయాల్లో ఇలాంటి అవాంఛనీయ వ్యవహారాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రధాని మోడీ సైతం ఇదే పంథాలు సాగుతున్నారు. ఎపిలో జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పరస్పర దూషణలు చేసుకోవడంతోనే ప్రచారాన్ని హైటెల్ చేస్తున్నారు. తెలంగాణలో కూడా ఇదే తరహా పరిస్థితి ఉంది. అధికార కాంగ్రెస్, విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పదేపదే విమర్శలతో కాలం గడుపుతున్నారు. సవాళ్లు విసరుతున్నారు. నిజానికి ప్రజలకు ఇవన్నీ అవసరం లేదు. ఏం చేస్తారో చెప్పాలి. ఏం చేశామో చెప్పాలి. ఎపినే తీసుకుంటే..రాష్ట్ర విభజన తరువాత 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం మిగిలిన అంశాలను విస్మరించి కేవలం రాజధాని భూముల సమీకరణ, సింగపూర్ నమూనా తదితర అంశాలకే పరిమితమైంది. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఆలోచనలు చేయలేదు. 2019-2024 మధ్య పాలించిన వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేవలం 'బటన్ నొక్కుడు' పరిమితమై మిగిలిన అన్ని అంశాలను నిర్లక్ష్యం చేసింది. మౌలిక వసతులలో భాగంగా కనీసం రోడ్ల నిర్మాణం కూడ చేయలేదు. టిడిపి-జనసేన కూటమి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో అభివృద్ధికి అవసరమైన అంశాలను తాము విస్మరించిన తీరును ప్రజలు గుర్తించకుండా ఉండటానికే ఎన్నికల ప్రచారంలో పరస్పర దూషణలు, వ్యక్తిగత దూషణలు చేసుకుంటున్నాయి. అభివృద్ధి అంశాలను ప్రస్తావించకుండా కేవలం సంక్షేమ అంశాలకే పరిమితమైనారు. అభివృద్ధి- సంక్షేమాన్ని సమతుల్యం చేయాలనే ఉద్దేశం మూడు ప్రాంతీయ పార్టీలకు లేకపోగా, మూడు పార్టీలు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వానికి అంటకాగటంపైనే దృష్టి సారించారు. మోడీ ముందు మోకరిల్లే రాజీకాయలకు పరిమితం అయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి స్పష్టమైన విధానాలు ప్రకటించలేక పోతున్నారు. మూడు ప్రాంతీయ పార్టీలు విస్మరించిన అంశాలపై వాటిని నిలదీయాల్సిన అవసరముంది.సాధారణంగా ప్రాంతీయ పార్టీలు ఆ ప్రాంత ప్రజల ఆకాంక్షల నుంచి ఉద్భవించి, తమ రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం పోటీ పడతాయి. తెలుగుదేశం పార్టీ 1982లో 'ఆంధ్రుల ఆత్మగౌరవం' నినాదంతో ఏర్పడింది. ఉమ్మడి ఎపిలో పార్టీ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ జీవితాంతం అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పాలన అందించారు. కానీ పదవీచ్యుడుతు కావడంతో ఆయన ప్రతిభ పోయింది. చంద్రబాబు హయాంలో కొంత అభివృద్ధి సాగింది. కానీ జగన్ పాలనలో విడివడ్డ ఎపి అప్పులకుప్పగా మారింది. తెలంగాణలో కెసిఆర్ అభివృద్ధి ముసుగేసి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసింది. 1980వ దశకంలో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వానగల కేందప్రభుత్వ ఆధిపత్య ధోరణులకు వ్యతిరేకంగా ఎన్.టి.రామారావు, జ్యోతిబసు, రామకృష్ణ హెగ్డే, మొదలగు నాయకులు సమావేశాలు జరిపి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో మార్పు తెచ్చి, రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు ఇచ్చేలా సర్కారియా కమిషన్‌ను నియమించిన సంగతి తెలిసిందే. మోడీ అధికారంలోకి వచ్చాక నీతి ఆయోగ్ ఏర్పాటు చేశారు. ప్రణాళికా సంఘాన్ని తొలగించారు. కానీ రాష్ట్రాలకు చేయూతనిచ్చి అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇకపోతే తాజా ఎన్నికల్లో కూడా అభివృద్ధి నినాదం వెనక్కి పోయింది. మూడు ప్రాంతీయ పార్టీల అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను విస్మరించాయి. గత పదేళ్లుగా ప్రత్యేక హోదా, విభజన చట్ట హామీల అమలు, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ, పోలవరం నిర్మాణం మొదలగు అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి, పోరాడి హక్కులను సాధించుకోవడానికి బదులు కేంద్రానికి సాగిలబడ్డాయి. భావితరాలకు అన్యాయం చేసేవిధంగా మూడు ప్రాంతీయ పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలలో ఈ అంశాలు కనిపించలేదు. ప్రత్యేక హోదా గురించి మూడు ప్రాంతీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలలో చేర్చలేదు.ప్రత్యేక హోదా వలన రాష్ట్రంలో పారిశ్రామిక రాయితీలు, పన్ను రాయితీలు లభించి పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది. ప్రత్యేక హోదా కోసం గత దశాబ్ద కాలంలో అనేక ఉద్యమాలు జరిగినప్పటికీ వాటిని అణచివేయడానికే ప్రయత్నించారు. ఒక్కసారి కూడా ప్రత్యేక హోదాపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించటానికి ప్రయత్నించలేదు. ఎన్నికల మ్యానిఫెస్టోలలో ప్రత్యేక హోదాను విస్మరించటం శోచనీయం.త దశాబ్ద కాలంలో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరగలేదు. మూడు ప్రాంతీయ పార్టీలకు పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పనపై స్పష్టమైన దృక్పథం లేదు. రాష్ట్రంలో ఐ.టి రంగం, ఫార్మా రంగం, టెక్స్‌టైల్స్, వ్యవసాయాధారిత పరిశ్రమల అభివృద్ధికి చర్యలు తీసుకోలేదు. విశాఖపట్నంతో పాటు తిరుపతి, అనంతపురం, ప్రకాశం జిల్లాలో దొనకొండ, గన్నవరం తదితర ప్రాంతాలను పారిశ్రామిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. నిరుద్యోగులకు ప్రభుత్వ శాఖలలో ఖాళీగా వున్న ఉద్యోగాలతో పాటు, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయటం ద్వారా ఉపాధి కల్పించాలి. పెద్ద సంఖ్యలో ఉన్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులరైజేషన్‌తో ఉద్యోగ భద్రత కల్పించాలి. అనేక రాష్ట్రాలలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో సిపిఎస్ రద్దు గురించి 2014-19 మధ్య తెలుగుదేశం, 2019-2024 మధ్య వైఎస్ఆర్ ప్రభుత్వం మాట తప్పాయి. ఇప్పుడు ఎన్నికల మ్యానిఫెస్టోలలో సిపిఎస్ గురించి చర్చిస్తామని చెప్పారు తప్పితే రద్దు చేస్తామని మూడు పార్టీలూ పేర్కొనలేదు. ఇక తెలంగాణలో ఇదే పరిస్తితి నెలకొంది. పరస్పర విమర్శలు చేసుకోవడంతోనే కాలం గడిపేస్తున్నారు. ఈ క్రమంలోప్రజలే దీనిని గుర్తించి ఓటేయాలి. చైతన్యం ప్రదర్శించాలి.



రెండు వారాల గ్యాప్‌లో సాయిపల్లవి
రెండు పాన్ ఇండియా సినిమాలు..

హీరోయిన్‌కు ప్లస్సా? నిర్మాతలకు రిస్కా?

ఒక సినిమా కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్న సమయంలోనే అదే హీరో లేదా హీరోయిన్ నటించిన మరో సినిమా థియేటర్లలోకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుంది? సాధారణంగా ఒకే నటుడి సినిమాలు తక్కువ గ్యాప్‌లో విడుదలైతే బాక్సాఫీస్ పరంగా పోటీ నెలకొనే అవకాశం ఉంటుంది. అయితే స్టార్ హీరోయిన్ సాయిపల్లవి విషయంలో ఇప్పుడు ఇదే పరిస్థితి కాస్త ఆసక్తికరంగా మారింది. ఆమె నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు కేవలం రెండు వారాల వ్యవధిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. సాయిపల్లవికి ఇది నటిగా మంచి అవకాశంగా కనిపిస్తున్నప్పటికీ, రెండు సినిమాల నిర్మాతలకు మాత్రం థియేటర్ల కేటాయింపు, ప్రచార కార్యక్రమాలు, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం వంటి అంశాల్లో సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. రణబీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతాదేవిగా, యష్ రావణుడిగా నటిస్తున్న భారీ చిత్రం 'రామాయణ: పార్ట్ 1'. నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. భారతీయ ఇతిహాసం రామాయణం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. నవంబర్ 6న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో సాయిపల్లవి సీత పాత్రలో కనిపించనుండటంతో ఆమె పాత్రపై కూడా భారీ ఆసక్తి నెలకొంది. 'రామాయణ: పార్ట్ 1' విడుదలైన సరిగ్గా రెండు వారాల తర్వాత సాయిపల్లవి నటించిన మరో భారీ చిత్రం 'ఓం: చాప్టర్ 1 -- ఉదిరం' థియేటర్లలోకి రానుంది. ధనుష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో మమ్ముట్టి, శ్రీలీల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



అల్లు అర్జున్ 'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి లేదా .. క్లారిటీ ఇచ్చిన హీరోయిన్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. దీంతో సినిమా కథ, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన పలువురు ప్రముఖ కథానాయికలు కనిపించనున్నారనే వార్తలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీపికా పదుకొణె, రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ వంటి పేర్లు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌తో ముడిపడి ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలో మరో హీరోయిన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ సినిమాల్లోనూ గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య లక్ష్మి 'రాకా'లో నటించబోతున్నారంటూ ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్త అభిమానుల్లోనూ ఆసక్తిని పెంచింది.అయితే తాజాగా ఈ ప్రచారంపై ఐశ్వర్య లక్ష్మి స్వయంగా స్పందించింది. తాను 'రాకా' సినిమాలో భాగం కాదని ఆమె స్పష్టం చేసింది. అంతేకాదు, తనను ఎవరైనా ఈ సినిమాలో చేర్చాలని సరదాగా స్పందించడం ఆసక్తికరంగా మారింది. దీంతో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐశ్వర్య లక్ష్మి 'రాకా' తారాగణంలో లేరని భావించవచ్చు. అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో భవిష్యత్తులో తారాగణానికి సంబంధించి మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది.అల్లు అర్జున్, అట్లీ కలయికలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అట్లీ గతంలో భారీ కమర్షియల్ అంశాలతో సినిమాలను తెరకెక్కించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు అల్లు అర్జున్‌తో కలిసి చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం. సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు భాగం కానున్నారనే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా కథకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ కీలక మహిళా పాత్రలు ఉండనున్నాయని, వాటి కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే పూర్తి తారాగణంపై చిత్రబృందం అధికారికంగా ప్రకటించే వరకు ప్రచారంలో ఉన్న పేర్లను నిర్ధారించలేం.'రాకా' సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. కథ, నటీనటులు, సాంకేతిక విభాగం ఇలా ప్రతి విషయంలోనూ భారీగా ప్లాన్ చేస్తున్న ఈ సినిమా అల్లు అర్జున్ అభిమానుల్లోనే కాకుండా ఇతర భాషల ప్రేక్షకుల్లోనూ ఆసక్తిని పెంచుతోంది.

'చుట్టమల్లే' పాటపై
ఏఐ మార్ఫింగ్ వీడియో..

తీవ్రంగా ఖండించిన ఎన్టీఆర్, చర్యలు తప్పవని హెచ్చరిక!



దేవర సినిమాలోని సూపర్‌హిట్ పాట 'చుట్టమల్లే'కు సంబంధించి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఏఐ మార్ఫింగ్ వీడియోపై టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పాటలో జాన్వీ కపూర్ కనిపించిన దృశ్యాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ఉపయోగించి అత్యంత అసభ్యకరంగా మార్ఫింగ్ చేయడం పట్ల ఆయన తీవ్ర విచారం, అగ్రహం వెలిగించారు. మహిళలను తల్లులుగా, దేవతలుగా పూజించే మన సంస్కృతిలో, 'మాతృదేవోభవ' అనే పదాన్ని గౌరవించే నేలపై కొందరు వ్యక్తులు ఏఐని ఉపయోగించి ఒక మహిళను కించపరిచే స్థాయికి దిగజారడం అత్యంత సిగ్గుచేటని ఎన్టీఆర్ మండిపడ్డారు. ఈ మార్ఫింగ్ వీడియోను సృష్టించిన వారికి, దాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. ఈ తరహా డీప్‌ఫేక్ వీడియోలను ఎవరూ చూడొద్దని, షేర్ చేయొద్దని లేదా ప్రోత్సహించొద్దని ఎన్టీఆర్ విజ్ఞప్తి చేశారు. నేడు మరొకరితో మొదలైన ఈ దుశ్చర్య రేపు మీ ఇంట్లోని తల్లులు, చెల్లెళ్లు, భార్యలు లేదా కూతుళ్లకు కూడా జరగవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సాంకేతికత దుర్వినియోగాన్ని అరికట్టడానికి ప్రభుత్వాలు, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం కఠినమైన నిబంధనలను తీసుకురావాలని ఆయన గట్టిగా కోరారు. మరోవైపు, నటి జాన్వీ కపూర్ కూడా స్పందిస్తూ.. ఏఐతో సృష్టించిన నకిలీ వీడియోలు సర్క్యులేట్ కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. ఇది ఏఐ దుర్వినియోగానికి స్పష్టమైన నిదర్శనమని, దీని వెనుక ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' ఫలితంపై
సోషల్ మీడియాలో ట్రోలింగ్.. మేకర్స్‌పై విమర్శలు!



ప్రపంచవ్యాప్తంగా టాలీవుడ్ ఖ్యాతిని నూతన శిఖరాలకు చేర్చిన ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కుటుంబంపై తాలిసారిగా సోషల్ మీడియాలో వ్యతిరేకత వచ్చింది. ఎస్ఎస్ రాజమౌళి కుమారుడు ఎస్ఎస్ కార్తికేయ నిర్మాతగా అరంగేట్రం చేస్తూ మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో తెరకెక్కించిన తాజా చిత్రం 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమాకు ఊహించని విధంగా నెగెటివ్ టాక్ రావడంతో, నెటిజన్లు నిర్మాత కార్తికేయతో పాటు దర్శకుడు రాజమౌళిని సైతం లక్ష్యంగా చేసుకుని ట్రోల్స్ వర్షం కురిపిస్తున్నారు. టాలీవుడ్ వర్గాల్లో మరియు సాధారణ ప్రేక్షకులలో కార్తికేయ తన తొలి ప్రయత్నంగా ఎలాంటి సరికొత్త కథాంశాన్ని తీసుకువస్తున్నారనే దానిపై ఎంతో ఆసక్తి నెలకొంది. సినిమాపై ఉన్న నమ్మకంతో చిత్ర యూనిట్ సాధారణ విడుదలకు ముందే గురువారం రోజున పెయిడ్ ప్రీమియర్ షోలను కూడా నిర్వహించింది. అయితే షోలు పడిన క్షణం నుంచే సినిమాకు డిజాస్టర్ టాక్ రావడంతో సోషల్ మీడియా వేదికగా కార్తికేయపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఏమాత్రం ఆకట్టుకోని కథనం, పేలవమైన దర్శకత్వ ప్రతిభపై ప్రేక్షకులు తమ అసంతృప్తిని సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103